



# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com





సంపుటి : 19 | సంచిక : 245 వెల : 4 శనివారం 23 ఆగష్టు 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



తెలంగాణలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ముందంజ

యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగ పత్రాలు

ప్రజాభవన్ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి

## సీఎస్ఆర్ నిధులతో మండలానికో
# అంబులెన్స్

**హైదరాబాద్, ఆగస్టు 22:** సీఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబు లెన్స్ ఏర్పాటు చేస్తాం అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో వెళ్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎనర్జీ పాలసీ తీసుకొచ్చాం. రెప్పపాటు- కూడా విద్యుత్ పోకుండా చర్యలు చేపడుతున్నాం అని అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు ప్రజాభవన్ లో 320 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి.. దాదాపు 500 మంది నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. ఆనాడు భూములిచ్చింది ఇందిరమ్మే.. ఈనాడు ఉద్యోగాలు ఇస్తోంది మిగతా2లో...

# అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా

బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి




## ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల
# తీరుపై విస్మయం

బూత్ స్థాయిలో ఓటర్లకు సాయం చేయాలని సుప్రీం సూచన

ఓటు సవరణకు గడువు పెంచాలని ఇసికి ఆదేశం



**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ వివాదంపై సుప్రీం కోర్టు విచారణ కొనసాగింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి బెంచ్ విచారణ చేపట్టింది. డిలీట్ చేసిన ఓటర్ పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు అచేతనంగా ఉండటంపై న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. వీరు వెళ్లి సవరణలో పాల్గొనాలని సూచించింది. రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలని కోరింది. అదే సమయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలని పునరుద్ఘాటించింది. డిలీట్ చేసిన పేర్ల విషయంలో ఆధార్ కార్డు లేదా.. ఏదైనా ఆమోదయోగ్య పత్రంతో పాటు చేసే ఆన్‌లైన్ సబ్మిషన్లను అనుమతిస్తాం అని న్యాయస్థానం పేర్కొంది. పేర్ల తొలగింపులపై భారీ సంఖ్యలో ప్రజల నుంచి స్పందన వస్తే దరఖాస్తు సమర్పణల తుది గడువును ఎందుకు పొడిగించకూడదని జస్టిస్ కాంత్ మిగతా2లో...




# సీపీఐ అగ్రనేత సురవరం కన్నుమూత

అనారోగ్య కారణాలతో హైదరాబాద్‌లో తుదిశ్వాస

విద్యార్థి నేత నుంచి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు కొనసాగిన ప్రస్థానం

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మద్దతు ఇచ్చిన నేత

నల్లగొండ నుంచి రెండుసార్లు ఎంపీగా ప్రాతినిధ్యం

సురవరం మృతిపై పలువురు ప్రముఖుల సంతాపం

తెలంగాణ మట్టిబిడ్డ సుధాకర్‌రెడ్డి: కేసీఆర్

## హైకోర్టులో కెసిఆర్, హరీష్‌లకు
# చుక్కెదురు

● పిసి ఘోష్ కమిషన్‌పై స్టేకు నిరాకరణ ● అసెంబ్లీలో చర్చించాకే ముందుకు వెళతాం ● విచారణ నాలుగు వారాలకు వాయిదా



**హైదరాబాద్, ఆగస్టు 22:** మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పూర్తిస్థాయి కౌంటర్‌ను దాఖలు చేయాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తరువాతే తదుపరి చర్యలు ఉంటాయని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం కేసీఆర్, హరీష్‌రావు ఎమ్మెల్యేలు కాబట్టి.. అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ప్రభుత్వంపై కూడా హైకోర్టు సీరియస్ అయింది. మిగతా2లో...



# నక్సల్స్‌కు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మద్దతు

అందుకే అవినీతి కేసుల్లో సమస్య రాకుండా చట్టం

విపక్షాల అభ్యర్థి సుదర్శన్ రెడ్డి వామపక్షవాది

కేరళల పర్యటనలో హోంమంత్రి అమిత్ షా

**తిరువనంతపురం, ఆగస్టు 22:** విపక్షాల తరఫున ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీచేస్తున్న జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి కారణంగా దేశంలో నక్సలిజం బలపడిందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఆరోపించారు. సల్వాజు డుం కేసులో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తీర్పు ఇవ్వక పోయి ఉంటే 2020 కన్నా ముందుగానే దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని అంతమొందించి ఉండేవారమని పేర్కొన్నారు. మలయాళం పత్రిక మనోరమ న్యూస్ కాన్‌క్లేవ్‌ను ప్రారంభించిన సందర్భంగా అమిత్‌షా మాట్లాడారు. ఉప రాష్ట్రపతి పదవికి తమ అభ్యర్థిగా సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేసుకోవడంతోనే కేరళలో కాంగ్రెస్ పార్టీ విజయావకాశాలు మరింత దిగజారాయని అన్నారు. 'సుదర్శన్‌రెడ్డి అనే వ్యక్తి నక్సలిజానికి సాయం చేశారు.ఆయన సల్వా జుడుం తీర్పుని చ్చారు. సల్వా జుడుం తీర్పు ఇవ్వకపోయి ఉంటే నక్సల్స్ ఉగ్రవాదం 2020నాటికే అంతమై ఉండేది. నక్సల్స్ సిద్ధాంతాలతో స్ఫూర్తి పొందినం దునే ఆయన సల్వాజుడుం తీర్పునిచ్చారు' అని అమిత్‌షా వ్యాఖ్యానించారు. మావోయిస్టులపై పోరాటంలో భాగంగా గిరిజన

## కెసిఆర్ పాలనలో
# యూరియా కొరత లేదు



ముందస్తు ప్రణాళికతో గ్రామాల్లోకి సరఫరా

అసమర్థ పాలనతో ఇప్పుడు అనేక సమస్యలు

ప్రజలకు కూడా కెసిఆర్ పాలనంటే తెలిసింది

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 22:** రైతులను అరిగోస పెడుతున్న ప్రస్తుత కాంగ్రెస్ పాలకుల పతనం ప్రారంభమైందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. రైతులకు యూరి యా సరఫరాలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అసమర్థ విధానాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పరిపాలన అంటే ఏమి టో తెలియని అసమర్థులు రాజ్యమేలడం వల్లే రైతులకు ఈ కష్టాలు, కన్నీళ్లు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ నాయకత్వం, ముందుచూపు, పకడ్బందీ పాలన అంటే ఏమిటో ఇప్పుడు తెలంగాణ సమాజానికి అర్థమైందని కెటిఆర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యూరియా సంక్షోభం పైన ఆయన స్పందిస్తూ, చిల్లర రాజకీయాలు తప్ప పరిపాలన తెలియని అసమర్థులు రాజ్యమేలడం వల్లే రైతులకు ఈ కష్టాలు, కన్నీళ్లు వచ్చాయని ధ్వజమెత్తారు. ఒకవైపు బూతులు మాట్లాడడం మిగతా2లో...



# 25న తెలంగాణ కేబినేట్ భేటీ

బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై చర్చ

కాళేశ్వరం నివేదికపైనా చర్చించే అవకాశం

**హైదరాబాద్, ఆగస్టు 22:** తెలంగాణ మంత్రివర్గ సమావేశం సచివాలయంలో ఈనెల 25న సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముందని సమాచారం. మరో వైపు పంచాయతీ ఎన్నికల కోసం హైకోర్టు విధించిన గడువు సెప్టెంబరు 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముంది. శనివారం జరగనున్న మిగతా2లో...

## సిపిఐ కార్యదర్శిగా
# కూనంనేని

\- వరుసగా రెండోసారి ఎన్నిక




# బిజెపి అధ్యక్షుడు రామ్ అరెస్ట్ దుర్మార్గం



న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల తీరుపై విస్మయం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ ప్రక్రియలో బిహార్ రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములై తమ బూత్ స్థాయి ఏజెంట్లతో ఓటర్లకు సాయం చేయాలని కోర్టు పేర్కొంది. సూచించిన 11 పత్రాలు లేదా ఆధార్ ఏదైన ఒక దానిని సమర్పించి.. పేరు తొలగింపుపై అభ్యంతరాలు తెలియజేస్తూ.. పేరు తిరిగి చేర్చాలనే దరఖాస్తు ఇవ్వాలని వెల్లడించింది. అదే సమయంలో రాజకీయ పార్టీల మధ్య వివాదాలకు ఓటర్లకు లంకె పెట్టకూడదని జస్టిస్ కాంత్ సూచించారు. ?బిహార్(ఇఠశస)లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)లో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయాంటూ దుమారం రేగింది. దీనిని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ వెల్ల డించింది. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాజకీయ పార్టీలో వెళ్లి ఓటు నమోదును పూర్తి చేయించాలని సూచించింది.

# సిపిఐ కార్యదర్శిగా కూనంనేని

**హైదరాబాద్, ఆగస్టు 22:** సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ప్రజాగొంతుక, పీడిత ప్రజల ఆశాజ్యోతి, శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. మేడ్చల్ జిల్లా గాజుల రామారంలోని కామ్రేడ్ పొట్లూరి నాగేశ్వర రావు నగర్‌లో గత మూడు రోజులుగా జరుగుతున్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల్లో శుక్రవారం సాంబశివ రావును ఎన్నుకున్నారు. ఈ మేరకు సిపిఐ పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. కొత్తగూడెం శాసనస భ్యుడిగా ఉన్న సాంబశివరావు ప్రస్తుతం సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు. పార్టీ మహా సభల సందర్భంగా ఆయనను రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సాంబశివ రావు పార్టీ జాతీయ నేతలు, రాష్ట్ర నేతలు, నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# నక్సల్స్‌కు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

యువతను కోయ కమాండోలు, సల్వా జుడుం పేరిట ప్రత్యేక పోలీసు అధికారులుగా నియమించడాన్ని సుప్రీంకోర్టు 2011లో రద్దు చేసింది. ఇది చట్టవ్యతిరేకం, రాజ్యాంగ విరుద్ధం అని నాడు సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్న సుదర్శన్‌రెడ్డి తీర్పు చెప్పారు.

# సీపీఐ అగ్రనేత సురవరం కన్నుమూత

**హైదరాబాద్, ఆగస్టు 22:** సీపీఐ అగ్రనేత, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి (83) కన్నుమూశారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిశారు. సీపీఐ రాష్ట్ర మహాసభలు మూడు రోజులుగా హైదరాబాద్ శివారులోని జరుగుతుండగా, శుక్రవారం నూతన కమిటీ ఎన్నికతో సభలు ముగిశాయి. ఇంతలోనే సురవరం మరణ వార్త తెలియడంతో సీపీఐ నాయకులు, కార్యకర్తలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. సురవరం మరణం విషయం తెలియగానే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మహబూబ్ నగర్ జిల్లాలోని కొండ్రావుపల్లి గ్రామంలో 1942 మార్చి 25లో జన్మించిన సురవరం.. 1998, 2004లో రెండుసార్లు నల్లగొండ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. సీపీఐ విద్యార్థి విభాగం ఏఐఎస్ఎఫ్ నుంచి మొదలైన ఆయన ప్రస్థానం సీపీఐ ప్రధాన కార్యదర్శి వరకు సాగింది.

# బిజెపి అధ్యక్షుడు రామ్ అరెస్ట్ దుర్మార్గం

**● బిజెపి అంటే ఎందుకంత భయం: ప్రభుత్వంపై బండి విమర్శ**

**హైదరాబాద్, ఆగస్టు 22:** భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అరెస్టును కేంద్ర మంత్రి బండి సంజయ్ ఖండించారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుంటే ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా భారత రాష్ట్ర సమితి బాటలోనే నడుస్తోందని మండిపడ్డారు. అరెస్టులతో వైఫల్యాలు కప్పిపుచ్చుకోవాలని ప్రభుత్వం యత్నిస్తోందని విమర్శించారు. తక్షణమే రామచందర్‌రావు, కార్యకర్తలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భాజపా నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. అరెస్టు చేసిన నాయకులు, కార్యకర్తలను విడుదల చేయాలన్నారు. చేయాల్సింది అరెస్టులు కాదు.. సమస్యల పరిష్కారమని చెప్పారు. నిరంకుశ విధానాలు మానకపోతే ప్రజాక్షేత్రంలో మట్టి కరిపించడం ఖాయమన్నారు. జీహెచ్ఎంసీలో సమస్యల పరిష్కారం కోరుతూ భాజపా శుక్రవారం సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చింది. దీంతో పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. మొయినాబాద్ వద్ద ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును హైదరాబాద్‌కు వస్తుండగా అరెస్టు చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు- కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ఆయన్ని ఎందుకు అరెస్ట్ చేశారని ఈ సందర్భంగా పోలీసులను ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం గత బీఆర్ఎస్ బాటలోనే పయనిస్తుందని మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తల అరెస్టులతో తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవాలనుకుంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. అయినా బీజేపీ అంటే అంత భయమెందుకు అని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన చేస్తున్న బీజేపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడం సిగ్గుచేటు- అని అభివర్ణించారు. తక్షణమే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే అరెస్టయిన బీజేపీ కార్యకర్తలందరినీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి సూచించారు. లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

# కెసిఆర్ పాలనలో యూరియా కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి)


తప్పు చేతలు రాని ఢిల్లీ పార్టీల నాయకులకు, మరోవైపు వందేళ్ల విజన్‌కు నిలువెత్తు రూపమైన కెసిఆర్‌కు ఉన్న స్పష్టమైన తేడా నాలుగు కోట్ల తెలంగాణ సమాజానికి ఇప్పుడు అర్థమైపోయిందని వ్యాఖ్యానించారు. గతంలో ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో యూరియాను సకాలంలో తెప్పించడానికి ఎన్నెన్ని ప్రణాళికలు, కసరత్తులు జరిగాయో ఆయన వివరించారు. వ్యవసాయ అధికారులతో కెసిఆర్ వరుస సమీక్షలు నిర్వహించేవారని, కేంద్రానికి ప్రతి సీజన్‌కు ముందే లెక్కలతో సహా వినతులు సమర్పించేవారని గుర్తు చేశారు. అంతేకాకుండా, ఎసిలోని నౌకాశ్రయాలకు మన అధికారులను పంపి, సరఫరాను పర్యవేక్షించేలా ఆదేశాలు జారీ చేసేవారని తెలిపారు. యూరియా సరఫరా కోసం దక్షిణ మధ్య రైల్వే అధికారులకు స్వయంగా కెసిఆర్ ఫోన్ చేసి, 25 స్పెషల్ గూడ్స్ ట్రెయిన్‌లను ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా విజ్ఞప్తులు చేసేవారని పేర్కొన్నారు.

# అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

**దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా**

**బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి**

**పాట్నా, ఆగస్టు 22:** అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని



పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు.

# హైకోర్టులో కెసిఆర్, హరీష్‌లకు చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

ముందస్తుగా మీడియా సమావేశం నిర్వహించి.. 60 పేజీల రిపోర్ట్ బయట పెట్టడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అన్ని పబ్లిక్ డొమైన్ నుంచి వెంటనే రిపోర్ట్ తొలగించాలని ఆదేశించింది. కమిషన్ 8ఇ, 8ఈ నోటీసులు ఇవ్వకుండా.. పిటీషనర్లపై ఆరోపణలు చేయడం చట్టవిరుద్ధమని అభిప్రాయ పడింది. మూడు వారాల్లో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఇక రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే రేవంత్ ప్రభుత్వం కమిషన్ వేసిందని కేసీఆర్, హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగింది. అందులో భాగంగా శుక్రవారం కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్లపై వాదనలు ముగిశాయి. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదన్న హైకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక.. పబ్లిక్ డొమైన్‌లో పెట్టి ఉంటే.. దానిని వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. అయితే పిటిషనర్లు కోరిన విధంగా స్టే మాత్రం ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో నిరాశ ఎదురైనట్లు అయింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టుకు అడ్వకేట్ జనరల్ శుక్రవారం తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై అందిన నివేదకను అసెంబ్లీలో ప్రవేశ పెడతామని కోర్టుకు స్పష్టం చేశారు. అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అంటే.. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కోర్టుకు ఏజీ వివరించారు. అంతలో హరీష్ రావు తరఫు న్యాయవాది సుందరం తన వాదనలు వినిపిస్తూ.. మొత్తం కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ నివేదికను అడ్డం పెట్టుకుని తమ పిటిషనర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో తమ వారిపై ఎలాంటి చర్యలు తీసుకో వద్దని కోరుతున్నామని కోర్టు దృష్టికి న్యాయవాది సుందరం తీసుకు వెళ్లారు. అంతేకాకుండా.. జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అసెంబ్లీలో కంటే.. ముందే మీడియాకు ఇచ్చి.. తమ పిటిషనర్ల పరువుకు భంగం కలిగించారని కోర్టుకు న్యాయవాది సుందరం తెలిపారు. ఆ క్రమంలో ఈ నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆరు నెలలు సమయం ఉంటు-ందని కోర్టుకు ఏజీ వివరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు పగుళ్లు ఏర్పడ్డాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 13 నెలల పాటు వందలాది మందిని విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌లను సైతం విచారించి.. కమిషన్ నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి కర్మ, కర్త, క్రియా అంతా కేసీఆర్ అంటూ ఈ విచారణలో తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో ఈ కమిషన్ నివేదికను రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, హరీష్ రావులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.

# సీఎస్ఆర్ నిధులతో మండలానికో అంబులెన్స్

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ సర్కారేనని తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని తప్పుడు ప్రచారంచేశారు..కాంగ్రెస్ అంటేనే కరెంట్ అని నిరూపించామన్నారు భట్టి విక్రమార్క. ఉద్యోగ అవకాశాల ద్వారా పేదరికాన్ని జయించవచ్చని భట్టి విక్రమార్క అన్నారు. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక వెనుకబాటును జయించవచ్చన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, సీఎస్ఆర్ నిధులతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు- చేస్తున్నట్లు- చెప్పారు. దీనిలో 2,600 మంది విద్యార్థులు చదువుకునేలా వసతులు కల్పిస్తున్నామన్నారు. కన్వెన్షన్, నాన్‌కన్వెన్షన్ ఎనర్జీ అందించే దిశగా చర్యలు చేపడుతున్నాం. దేశంలో అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా నిలుస్తున్నాం. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాం. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పవర్ ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అధికారంలోకి రాగానే న్యూ ఎనర్జీ పాలసీ తీసుకొచ్చామన్నారు. 51 లక్ష కుటుంబాలకు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. ఏటా రూ.17 వేల కోట్లు- ప్రభుత్వం విద్యుత్ శాఖకు కడుతోందన్నారు భట్టి. విద్యుతో పేదరికాన్ని జయించవచ్చని చెప్పారు భట్టి. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు- చేస్తామన్నారు. 5 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు- చేసి 2600 మంది విద్యార్థులు చదువుకునే వసతులు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 25న తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ- సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహం ఖరారు కానుంది. రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సోమవారం జరగనున్న కేబినెట్ సమావేశంలో పాత రిజర్వేషన్ల ప్రకారం.. ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమాచాం పంపించే వీలుంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక అంశంలో హైకోర్టు విచారణపై కూడా చర్చించి.. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూడా నిర్ణయం తీసునే అవకాశం ఉంది. దీనికోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం నివేదికపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ఇటీవల హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించగా అసెంబ్లీలో నివేదిక ప్రవేశపెట్టిన అనంతరం చర్యలు తీసుకుంటామని న్యాయస్థానానికి ప్రభుత్వం సమాధానం ఇచ్చింది.కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టేందుకు ఈ భేటీలో తేదీలను ఖరారు చేయనున్నట్టు-గా తెలుస్తోంది.

# ఎసిబికి చిక్కిన జాయింట్ సబ్ రిజిస్ట్రార్

**కరీంనగర్,ఆగస్ట్22:** జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ రెడ్డి ఎసిబి వలకు చిక్కారు.వివరాలలోకి వెళితే.. డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం ఒక బాధితుడి నుంచి రూ.5 వేలు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ డిమాండ్ చేశాడు. అయితే, లంచం డబ్బులు ఇవ్వడం ఇష్టం లేక బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు.

# గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ: మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**/హైదరాబాద్, ఆగస్టు 22:** గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రాజెక్టులను పూర్తి చేయడం,రైతులకు న్యాయం చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారంలో ఆయన పర్యటించారు. అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వీర్లగడ్డ తండాలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లాలో భూసేకరణకు రూ.25 కోట్లు- కేటాయించి నట్లు చెప్పారు. ఎన్‌జీటీ కేసుకు సంబంధించి ప్రభుత్వం రూ.10 కోట్లు- చెల్లించిందని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తిచేసి ఈ ప్రాంత రైతులకు నీరందిస్తామని పేర్కొన్నారు.

# వైద్యశాఖలో ఖాళీల భర్తీకి నిర్ణయం

**● 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్**

**హైదరాబాద్, ఆగస్టు 22:** తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి రేవంత్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్‌లో 1616, ఆర్టీసీ హాస్పిటల్‌లో 7 పోస్టులు భర్తీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆయా దరఖాస్తులకు సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ గడువు విధించింది తెలంగాణ ప్రభుత్వం. ఈ పోస్టుల భర్తీతో తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లోని హాస్పిటళ్లలో స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య పెరుగనున్నాయి. జిల్లా, ఏరియా హాస్పిటళ్లు, కమ్యూనిటీ- హెల్త్ సెంటర్లలో వైద్య సేవలు మరింత మెరుగవనున్నాయి. పల్లెలకు స్పెషాలిటీ- వైద్య సేవలు చేరువ అవనున్నాయి. ఆరోగ్యశాఖలో ఇప్పటికే సుమారు 8 వేల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది.

# బాలిక హత్య వెలుగులోకి సంచలన విషయాలు



**హైదరాబాద్, ఆగస్టు 22:** కూకట్‌పల్లిలో బాలిక(11 ఏళ్లు) హత్య కేసును పోలీసులు ఛేదించారు. బాలిక హత్య చేసిన వ్యక్తిని పోలీసులు గుర్తించారు. కేసుకు సంబంధించిన వివరాలను గురువారం నాడు పోలీసులు మీడియాకు వెల్లడించారు. అమ్మాయిని 10వ తరగతి చదువుతున్న అబ్బాయి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని పూర్తి వివరాలు రాబట్టారు. నిందితుడు తాను బాలికను ఎందుకు చంపాననే వివరాలను పోలీసులకు పూసగుచ్చినట్లు వివరించాడు. బాధితుల ఇంటి పక్కన బిల్డింగ్‌లో ఉంటున్న ఈ అబ్బాయి.. దొంగతనం కోసం బాలిక ఇంటికి వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అయితే చోరీ సమయంలో తనను బాలిక చూడటంతో.. ఆమె నిందితుడు దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన అమ్మాయి ప్రాణాలు కోల్పోయింది.రేణుక, కృష్ణ దంపతులు కూకట్‌పల్లిలో కొన్నాళ్లుగా నివసిస్తున్నారు. కృష్ణ మెకానిక్‌గా.. రేణుక ల్యాబ్ టెక్నీషియన్‌గా పని చేస్తున్నారు. ఎప్పట్లాగానే వీరిద్దరూ తమ తమ విధులకు వెళ్లారు. ఇంట్లో కూతురు మాత్రమే ఉంది. అయితే, కృష్ణ మధ్యాహ్నం భోజనం కోసం ఇంటికి వచ్చాడు. తలుపు ఓపెన్ చేసి చూడగా షాక్ అయ్యాడు. రక్తపు మడులో తన బిడ్డ పడి ఉండటం చూసి గట్టిగా అరిచాడు. స్థానికులు వచ్చి చూశారు. పోలీసులకు సమాచారం అందించగా.. ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాలిక మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని.. దర్యాప్తు చేపట్టారు. బాలిక శరీరంపై 20 కత్తిపోట్లు గుర్తించిన పోలీసులు.. నిందితులు ఎవరనేది తేల్చడానికి ప్రత్యేక బృందాలతో తీవ్రంగా గాలించారు. అయితే, ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో కేసు మిస్టరీగా మారింది. ఈ క్రమంలో లభించిన ఒక ఎవిడెన్స్‌తో నిందితుడిని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. చిన్నారి హత్యపై గత ఐదు రోజులుగా అనేక ప్రచారాలు జరిగాయి. చివరకు అమ్మాయిని చంపేసింది.. ఒక మైనర్ బాలుడు అని తెలడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.

# హుజురాబాద్‌లో బీఆర్ఎస్ జోష్ కాంగ్రెస్‌కు భారీ షాక్



**హైదరాబాద్ :** హుజురాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. బీఆర్ఎస్‌లో జోష్ పెరిగింది. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరారు. మాజీ సర్పంచులు, కీలక నేతలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి గులాబీ కండువా కప్పుకున్నారు.హుజూరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు సర్పంచులు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నేతృత్వంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు.బీఆర్ఎస్‌లో చేరిన వారిలో తనుగుల మాజీ సర్పంచ్ రామస్వామి, శంభునిపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, పాపక్కపల్లి మాజీ సర్పంచ్ మహేందర్, శాయంపేట మాజీ సర్పంచ్ భద్రయ్య, నాగంపేట మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి, రాచపల్లి సదానందం, జైద శ్రీనివాస్ ఉన్నారు.

# రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి వైఖరి మార్చుకోవాలి



**హైదరాబాద్:** వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ముగిశాయి. 21 రోజుల వాడివేడిగా సాగిన పార్లమెంట్ సమావేశాలు ఆగస్టు 22)తో ముగిసినట్లు బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. పార్లమెంట్‌లో కాంగ్రెస్ అలజడి, అల్లర్లు చేస్తూ.. ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చేలా వ్యవహరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ ద్వంద నీతి అవలంబించిందని విమర్శించారు. మణిపూర్, ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరగాలని మొదట డిమాండ్ చేసిందని పేర్కొన్నారు. రాజ్యసభలో ఆపరేషన్ సింధూర్ చర్చలో పాల్గొనకుండా తోకముడిచిందని ఆయన ఎద్దేవా చేశారు.ఎంపీ లక్ష్మణ్ ఇవాళ మీడియాతో మాట్లాడారు.. పదిహేను బిల్లులు ఉభయ సభల్లో ఆమోదం తెలిపితే ఒక్క చర్చలో కూడా కాంగ్రెస్ పాల్గొనలేదని తెలిపారు. చర్చలో పాల్గొనకుండా కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్‌కి ఎజెండా లేకుండా పోయిందని విమర్శించారు. పార్లమెంట్‌లో లేని చర్చకు ఆరోపణలతో రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. చరిత్మకమైన బిల్లులో కాంగ్రెస్ ఎక్కడ చర్చకు రాలేదని స్పష్టం చేశారు. జైల్లో అవినీతి నేతలు ఉండాలని బిల్లు పెడితే కాంగ్రెస్ నేతలు దాన్ని అడ్డుకొని బిల్లులు చించేశారని చెప్పుకొచ్చారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రవేశపెడతామని చెప్పారు కానీ ఇప్పుడు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ నేతలు ప్రజలను భ్రమలకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సదుర్శన్ రెడ్డి తెలుగు ప్రైడ్ అని రేవంత్ రెడ్డి అంటున్నారని లక్ష్మణ్ పేర్కొన్నారు. గతంలో పీవీ నరసింహారావును కాంగ్రెస్ ఎలా ఇబ్బంది పెట్టిందో చూశామని తెలిపారు. టి.అంజయ్యను ఏ విధంగా అవమానించారో ప్రజలకు తెలుసని చెప్పుకొచ్చారు. తెలుగు వారైనా వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పోటీ చేస్తే అప్పుడు కాంగ్రెస్ ఎందుకు మద్దతు ఇవ్వలేదని ప్రశ్నించారు. తెలుగు వాడి ఆత్మగౌరవం కోసం ఆరోజు %టీ=% పార్టీ పెట్టారని గుర్తు చేశారు. ఆయనను రాజకీయాల్లో నైతిక విలువలు లేకుండా చేశారని కాంగ్రెస్ విమర్శించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎమర్జెన్సీ రోజుల్లో అధికారాన్ని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని ధ్వజమెత్తారు. పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ నైజం బయటపడిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి వారి వైఖరి మార్చుకోవాలని లక్ష్మణ్ హితవు పలికారు.

## యూరియా సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**కోదాడ, ఆగస్టు 22 :** రైతులకు యూరియాను అందజేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ అనంతగిరి మండలాధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం అనంతగిరి మండల కేంద్రంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. యూరియా కొరత లేదని ప్రభుత్వం చెప్పడం సిగ్గు చేటన్నారు. యూరియా కోసం రైతులు పొద్దస్తమానం ఎరువుల దుకాణాల వద్ద, రైతు ఆగ్రో ఏజెన్సీస్ వద్ద పడుకోవడం అంతా చూస్తున్నదేనన్నారు. రైతులు యూరియా కోసం రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితిని ఈ కాంగ్రెస్ సర్కార్ తీసుకొచ్చిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ రైతులకు ఇలాంటి పరిస్థితి తలెత్తలేదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రైతులు, అన్ని వర్గాల ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యక్షుడు ఎండీ అఫ్జల్, పార్టీ సీనియర్ నాయకులు పి.వీరయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య బోస్, పార్టీ నాయకులు కల్వకుంట్ల బిక్షం, కాకాని వెంకటేశ్వర్లు, దొంగరి నాగేశ్వరరావు, మాజీ ఉప సర్పంచ్ ఎస్‌డీ కమల్, కంటూ శ్రీకాంత్, భూక్య జయరాం, మట్టపల్లి శ్రీను, బెల్లంకొండ ఏడుకొండలు పాల్గొన్నారు.

# మార్వాడీ గో బ్యాక్ : తెలంగాణ పట్టణాల్లో వ్యాపారుల బంద్.. చాలా చోట్ల పోలీసుల మోహరింపు..!!




**సికింద్రాబాద్ :** తెలంగాణలో మార్వాడీ గో బ్యాక్ ఉద్యమం తీవ్ర రూపం దాల్చుతోంది. నిన్నటి వరకు సోషల్ మీడియాలో మొదలైన ఈ నినాదం ఇపుడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోకి వెళ్లింది.మార్వాడీలు ముఠాగా ఏర్పడి స్థానిక వ్యాపారస్థుల పొట్ట కొడుతున్నారని.. ఎదగనీయటం లేదని.. మార్వాడీలు తెలంగాణ నుంచి వెళ్లిపోవాలని ఒక రాజకీయ యుద్ధమే మొదలైంది. ఎక్కడి నుంచో వచ్చిన మార్వాడీలు దాడులు చేస్తున్నారంటూ మండిపడుతున్నారు. ఓయూ జేఏసీ పిలుపు మేరకు మార్వాడీలకు వ్యతిరేకంగా బంద్ పాటిస్తున్నారు వ్యాపారులు. పట్టణాల్లో షాపులను బంద్ చేస్తున్నారు. బంద్ పిలుపుతో చాలా చోట్ల భారీగా పోలీసులు మోహరించారు.

మార్వాడీ గో బ్యాక్ పేరుతో ఓయూ జేఏసీ ఆగస్టు 22న తెలంగాణ బంద్ కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఓయూ జేఏసీ పిలుపు మేరకు పలు జిల్లాల్లో బంద్ కొనసాగుతోంది. కరీంనగర్ జిల్లాలో మార్వాడి గో బ్యాక్ బంద్ పిలుపు నేపథ్యంలో జమ్మికుంటలో భారీగా మోహరించాయి పోలీసు బలగాలు.

జమ్మికుంట పట్టణంలో బందు పాటిస్తున్నారు వ్యాపారులు. బంధు సందర్భంగా పలువురు స్థానిక వ్యాపారులను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణంలో పలుచోట్ల పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు పోలీసులు.సిద్దిపేట జిల్లాలో మార్వాడీ గో బ్యాక్ నినాదంతో దుబ్బాక జేఏసీ నాయకుల పిలుపు మేరకు విద్యా సంస్థలు, దుబ్బాక బంద్ కొనసాగుతోంది.రంగారెడ్డి జిల్లా అమనగల్ లో మార్వాడీ వ్యాపారస్తులకు వ్యతిరేకంగా ఓయూ జేఏసీ పిలుపు కు మద్దతుగా కిరాణా, వర్తక, వస్త్ర,స్వర్ణకార్ల షాప్ ల బందు పాటిస్తున్నారు వ్యాపారులు.ఆగస్టు 21న అర్ధరాత్రి ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతిని పోలీసులు అరెస్ట్ చేశారు. గో బ్యాక్ మార్వాడి గో బ్యాక్ గుజరాతి రాజస్థాన్ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన కొత్తపల్లి తిరుపతిని ఓయూ ఎన్ ఆర్ ఎస్ హెచ్ , పిహెచ్ డి(%లాష్ట్రణ%) హాస్టల్ దగ్గర టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణ బంద్ కు మద్దతు పెరగడంతో కొత్తపల్లి తిరుపతిని అదుపులోకి తీసుకుని నల్లకుంట పోలీస్ స్టేషన్ కు తరలించారు.

సికింద్రాబాద్ మోండా మార్కెట్ లో ఓ దళితుడిపై మార్వాడీలు చేసిన దాడిని ఖండిస్తూ ఆగస్టు 22న తెలంగాణ బంద్కు పిలుపునిస్తున్నట్లు ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ప్రకటించారు. అయితే సికింద్రాబాద్ మోండా మార్కెట్ లో తనపై జరిగిన దాడికి మార్వాడీలకు ఎలాంటి సంబంధం లేదని దాడిలో గాయపడిన బాధితుడు సాయి చెప్పారు. కేవలం తనకు, జువెల్లర్స్ కు మధ్య మాత్రమే వివాదం జరిగిందని తెలిపాడు.

# అందుకే యూరియా ఆలస్యమైంది



**సిద్దిపేట, ఆగస్టు 22:** ఆపరేషన్ సిందూర్ వల్ల యూరియా రావడం ఆలస్యమైందని బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు వెల్లడించారు. శుక్రవారం సిద్దిపేటలోని విఏఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది కావాలని యూరియా కొరత పేరిట చెప్పులను లైన్‌లో పెట్టించి మరి రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను వారం రోజుల్లో తెలంగాణకు తీసుకు వస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులకు యూరియా ఇచ్చేది బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కాదని కేంద్ర ప్రభుత్వం మాత్రమే అని ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు గుర్తు చేశారు.రైతులందరికి సరిపడే యూరియాను వారం రోజుల్లో అందిస్తామన్నారు. కొంత మంది యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన ఆదేశించారు. రాజకీయ నాయకుల తప్పుడు ఆరోపణలను నమ్మవద్దని.. సమన్యాయం చేస్తుందని తెలిపారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20 లక్షలు, అంగన్వాడీ కేంద్రానికి రూ. 10 లక్షలు నిధులను కేంద్రం విడుదల చేస్తుందని చెప్పారు. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట నియోజక వర్గాల్లో 26 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 8 కోట్లు కేటాయించారని వివరించారు.కాంగ్రెస్ నాయకులు పనుల జాతర పేరిట కొబ్బరి కాయలు కొడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రం ఇచ్చే నిధులను వారు ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. మెదక్ జిల్లాలోని 27 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 10 కోటలు నిధులు మంజూరు చేశామని వివరించారు. మెదక్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో 56 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 4. 6 కోట్ల నిధులు కేంద్రం విడుదల చేసిందని గుర్తు చేశారు. పనుల జాతర పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించే పనుల్లో 75 శాతం నిధులు కేంద్రం ఇచ్చిందని.. మిగిలిన 25 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా పనుల జాతర - 25, కార్యక్రమం







**కొత్తగూడ,గంగారం మండలాలుమహబూబాబాద్ జిల్లా**

అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు మంజూరు,దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ప్రభుత్వం,పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వంరాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కపనుల జాతర-2025, కార్యక్రమంలో భాగంగా పనుల ప్రారంభోత్సవాలు, కొత్తగా చేపట్టే పనుల భూమి పూజా కార్యక్రమాలు, శుక్రవారం కొత్తగూడ, గంగారం మండల కేంద్రలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, చేసి హరితహారం కార్యక్రమంలో మొక్క నాటారు, అనంతరం గంగారం రైతు వేదికలో రేషన్ కార్డుల పంపిణీ చేశారు, కొత్తగూడ మండల కేంద్రంలో 12, లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ చేశారు,తిరుమలగండి - పూట్టల భూపతి గ్రామాల మధ్య 1,కొట్టి 60 లక్షలతో నిధులతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు, గంగారం హాస్టల్ గుంపు, ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో మొక్క నాటి నీరు పోసారు,1, కోటి 50 లక్షల నిధులతో నిర్మించనున్న గంగారం మండలం ప్రజా పరిషత్ కార్యాలయ నూతన భవన్ నిర్మాణం కోసం భూమి పూజ చేసారు,గంగారం కేంద్రంలోనీ రైతు వేదికలో మండలానికి చెందిన (825) లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసారు, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పనుల జాతర - 25, కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తుందని, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ, రైతు భరోసా, బీమా, పెట్టుబడి సహాయం, రుణమాఫీ వడ్డీలేని రుణాలు, 200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్, మహ లక్ష్మీ పథకం అమలు, గృహ జ్యోతి పథకం కింద 500 లకే సబ్సిడీ గ్యాస్ పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు,గతంలో రేషన్ కార్డులు పంపిణీ లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని, ప్రస్తుతం ఇందిరమ్మ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు, మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు బస్ లు, పెట్రోల్ పంపులు నిర్వహణ, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, చేస్తుందన్నారు, గంగారం మండలంలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం సోలార్ ఉత్పత్తి, కోళ్ళ ఫామ్ హార్టికల్చర్ వ్యవసాయ, సహకార, గ్రామీణ ప్రాంతాల్లో దొరికే ఉత్పత్తుల వినియోగం పై తదితర రంగాల్లో ఉపాధి అవకాశలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మంత్రి అన్నారు,రాష్ట్ర వ్యాప్తంగా యూరియా పంపిణీ కోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి కొరత నివారణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు,ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, రెవెన్యూ డివిజనల్ అధికారినీ కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డిఎసఓ ప్రేమ్ కుమార్, ఏడిఏ శ్రీనివాస్, సిడిపిఓ నిలోఫర్ అజ్మీ, తహసిల్దార్ బాల కృష్ణ, ఏంపిడిఓ మున్నార్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్, పంచా యతీ రాజ్, వీరభద్రం, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# హిందూ ధర్మంపై విషం చిమ్ముతున్నారు జగన్ అండ్ కోపై మంత్రి ఆనం ధ్వజం



**అమరావతి, ఆగస్టు22:** భగవంతుడుని, హిందూ ధర్మ ఆచారాలను వైసీపీ నేతలు రాజకీయ వైకుంఠపాళిలోకి లాగుతున్నారని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో ఇప్పుడు వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా లేదని విమర్శించారు. అలాంటి పార్టీ హిందువుల మీద రాజకీయ క్రీడ నడపాలనుకోవటం దుర్మార్గమని ధ్వజమెత్తారు. దేవాలయాలు, పాలకమండళ్లు, దేవాదాయ శాఖపై విషం చిమ్మటమే పనిగా పెట్టుకున్నారని ఆక్షేపించారు. (శుక్రవారం) ఏపీ సచివాలయంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో ఆ పార్టీ నేతలంతా హిందూ ధర్మాన్ని విమర్శలపాలు చేయటమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. అసత్యాలతో వైసీపీ చేస్తున్న వికృత క్రీడను దేవుడు కూడా క్షమించరని హితవు పలికారు. సాక్ష్యాత్తూ వైకుంఠ వాసి మీద జరిగే దుష్ప్రచారంపై వివరణ ఇవ్వాల్సి రావటం తనకూ బాధగానే ఉందని చెప్పుకొచ్చారు. రాజకీయ ప్రయోజనాలు, స్వార్థ రాజకీయం, పార్టీ మనుగడ కోసం సైకోలా మారి దేవుణ్ణి కూడా జగన్ దూషిస్తున్నారని ఫైర్ అయ్యారు. నేరుగా ఆరోపణ వస్తే ఎప్పుడూ జగన్ ఎందుకు ఎదుర్కోలేదని ప్రశ్నించారు. జగన్‌పై ఆరోపణ వస్తే, ఆ అంశాన్ని మళ్లించటానికి దైవ దూషణలకు దిగటం ఆయన పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి.ఐదేళ్లు దేవుళ్లని కూడా దోచుకున్నందుకే జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా ప్రజలు పక్కన పెట్టారని దుయ్యబట్టారు. జగన్ ప్రభుత్వ హయాంలో నిరాదరణకు గురైన హిందూ దేవాలయాలు, ఆచారాలను కూటమి ప్రభుత్వం పరిరక్షించి ప్రాధాన్యం కల్పిస్తోందనే కడుపుమంటతో జగన్ విషప్రచారానికి దిగారని విమర్శించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు దేవాదాయ శాఖలో ఉన్న దాదాపు 500 ఖాళీ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టామని ప్రకటించారు. సీజీఎఫ్ ద్వారా నిధులు మంజూరు చేసి దేవాలయాల అభివృద్ధికి శ్రీకారం చుట్టామని ఉద్ఘాటించారు. తిరుమల శ్రీవారి ప్రాధాన్యం తగ్గించేందుకే నాస్తికుడైన కరుణాకర్ రెడ్డిని ఉద్దేశపూర్వకంగానే నాడు జగన్ టీటీడీ చైర్మన్‌గా నియమించారని ధ్వజమెత్తారు. ప్రతీ కార్యక్రమంలో గత జగన్ ప్రభుత్వ పాలన అవినీతి బయటపడుతోందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ఆ మూడు మండలాలను తిరుపతి జిల్లాలో కలపండి

**- సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే భానుప్రకాష్ వినతి**



**పుత్తూరు(తిరుపతి):** నగరి నియోజకవర్గంలోని నగరి, విజయపురం, నింద్రమండలాలను తిరుపతి జిల్లాలో కలపాలని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. గురువారం అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రిని ఆయన కలిశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మరమగ్గ కార్మికులకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేయడంపై నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియ జేశారు. అనంతరం నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను చంద్రబాబుకు వివరించారు.కోసలనగరం పారిశ్రామిక కేంద్రం అభివృద్ధికి చర్యలు తీసుకుని యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విన్నవించారు. గాలేరు-నగరి ప్రాజెక్టుకు సంబంధించి పుత్తూరులో ఉన్న వేణుగోపాల సాగర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తికి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరుకు సంబంధించిన వినతులు అందజేశారు. స్పందించిన సీఎం నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు.

# విద్యలో విప్లవాత్మక మార్పులు 14 నెలల్లో సంస్కరణలు



**అమరావతి, ఆగస్టు22:** ఇకపై టీచర్ పోస్టుల భర్తీకి ప్రతి ఏడాది డీఎస్సీ నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారాలోకేష్ స్పష్టం చేశారు. ప్రభుత్వ విద్యలో విద్యాప్రమాణాలను మెరుగుపర్చేందుకు గత 14నెలలుగా సమర్థవంతంగా సంస్కరణలు అమలు చేశామని ఉద్ఘాటించారు. ఫలితాలు రాబట్టే బాధ్యత అధికారులు, ఉపాధ్యాయులదేనని దిశానిర్దేశం చేశారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో కీలక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని నొక్కిచెప్పారు. అమరావతిలో ఏడాదిలోగా సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ (శుక్రవారం) ఏపీ సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఏపీ చరిత్రలో తొలిసారిగా 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించి, విజయవంతంగా నిర్వహించామని వ్యాఖ్యానించారు మంత్రి నారాలోకేష్.అనవసరమైన శిక్షణా కార్యక్రమాలతో ఉపాధ్యాయుల విలువైన సమయాన్ని వృథా చేయొద్దని సూచించారు. సంస్కరణల అంతిమ లక్ష్యం అభ్యసన ఫలితాలేనని తెలిపారు. అసర్ నివేదిక ప్రకారం ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) ప్రోగ్రామ్ అమల్లో జాతీయస్థాయిలో ఏపీ 14వ స్థానంలో ఉందని ఉద్ఘాటించారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలని... మెరుగైన ర్యాంక్ సాధించేందుకు నిర్మాణాత్మకమైన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు మంత్రి నారా లోకేష్.దేశంలోనే తొలిసారిగా ప్రతి బిడ్డకు గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ ఒక హక్కుగా ఇవ్వబోతున్నామని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల సహకారంతో మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రతి బిడ్డకి గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ అందించడమే లక్ష్యంగా పనిచేద్దామని సూచించారు. తల్లికి వందనం చివరి దశ నిధులను విడుదల చేశామని ప్రకటించారు. తల్లికి వందనం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేశామని గుర్తుచేశారు. చివరి విడతగా పెండింగ్ దరఖాస్తులను ఆమోదిస్తూ రూ. 325కోట్లు విడుదల చేశామని వెల్లడించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 2024-2025 ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏపీలో కొత్తగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయాలు, కేంద్రీయ విద్యాలయాలకు దాతల సహకారంతో భూసేకరణకు చర్యలుతీసుకోవాలని మంత్రి నారా లోకేష్ మార్గనిర్దేశం చేశారు

# గుట్టును పట్టారిలా



**శ్రీ సత్యసాయి :** శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో గంజాయి ముఠాను పోలీసులు పట్టుకున్నారు. కదిరి డీఎస్పీ జే. శివ నారాయణస్వామి, రూరల్ అప్‌గ్రేడ్ సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై సుమతి శుక్రవారం ఈ విషయాన్ని మీడియాకు తెలిపారు. ఆరుగురు ముఠా సభ్యులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 10 కిలోల గంజాయి, మూడు ద్విచక్ర వాహనాలు, ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు వారు తెలిపారు.కదిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ కేసు వివరాలను అధికారులు వెల్లడించారు. పక్కా సమాచారం ఆధారంగా కదిరి రూరల్ పరిధిలోని కొండమ నాయుడు పాలెం గ్రామం సమీపంలో, సచివాలయం వెనుక గుట్టలో గంజాయి నిల్వలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు.గురువారం రాత్రి పోలీసులు ఆ ఘటనాస్థలంపై దాడి చేసి ముఠా సభ్యులను పట్టుకున్నారు. అరెస్టైన వ్యక్తులలో ఆజాద్ (కదిరి టౌన్), నల్లమాడ సోయాబ్, నాగరాజు వీధి (కదిరి టౌన్), షేక్ ఆర్ఫన్ (గాంధీ నగర్, కదిరి టౌన్), షేక్ మహమ్మద్ హుస్సేన్ (జామియా మసీదు, కదిరి టౌన్), షేక్ అస్లాం (అమీర్ నగర్, కదిరి టౌన్), ఎస్ గౌస్ బాషా (ఖాజా నగర్, కదిరి టౌన్) ఉన్నారుఈ సందర్భంగా పోలీసులు ఆ ముఠా వద్ద నుంచి మొత్తం 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి రెండు కిలోలు, ఒకటిన్నర కిలోలు చొప్పున బ్యాగులలో గంజాయి ఉన్నట్లు తాము గుర్తించామని తెలిపారు. అదేవిధంగా, ఐదు సెల్ ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలు కూడా స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు ఈ కేసుపై మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తోందన్నారు.

# రేషన్ కార్డులపై ఏపీ ప్రభుత్వం కీలక ప్రకటన



**విజయవాడ, ఆగస్టు22:** టెక్నాలజీ వినియోగంతో పారదర్శకతతో సంక్షేమం అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. సుపరిపాలనలో భాగంగా అనేక సంస్కరణలు తీసుకువచ్చామని ఉద్ఘాటించారు. ఈ నెల 25వ తేదీనుంచి స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ ప్రారంభిస్తామని వెల్లడించారు. శుక్రవారం విజయవాడలో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు.ఈనెల 25వ తేదీన 9 జిల్లాల్లో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపడతామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. వచ్చెనెల 15 తేదీ వరకు 4 విడతల్లో పండుగ వాతావరణంలో స్మార్ట్ కార్డుల పంపిణీ చేస్తామని స్పష్ట. చేశారు. ప్రజా ప్రతినిధులతో సమావేశాలు పెట్టి పండుగ వాతావరణంలో కార్డుల పంపిణీ చేస్తామని చెప్పుకొచ్చారు. 1.45కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రైస్ కార్డుదారులను ఉచితంగా ఇంటింటికీ వెళ్లి అందిస్తామని తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 6.70లక్షల కార్డుదారులకీ స్మార్ట్ కార్డులు ఇస్తామని వెల్లడించారు. క్యూఆర్ కోడ్ సహా ... పలు సాంకేతిక అంశాలతో స్మార్ట్ కార్డులు తయారు చేశామని పేర్కొన్నారు. మండలాల వారీగా స్మార్ట్ కార్డుల పంపిణీ పూర్తైందని చెప్పుకొచ్చారు. స్మార్ట్ రైస్ కార్డుతో స్వైప్ చేసి సరుకులు పొందవచ్చని సూచించారు. సరుకుల పంపిణీ సమాచారాన్ని ఎప్పటి కప్పుడు కేంద్ర సర్వర్‌కు చేరవేస్తుందని వివరించారు మంత్రి నాదెండ్ల మనోహర్.ప్రస్తుతం వృద్ధులు, వికలాంగులకు 16.70లక్షల మందికి సరుకులు డోర్ డెలివరీ చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. పర్యవేక్షణలో లోపం లేకుండా పకడ్బందీగా కార్డులు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ఏపీలో ఎక్కడి వారు... ఎక్కడినుంచైనా రేషన్ తీసుకోవచ్చని సూచించారు. స్మార్ట్ కార్డుల రాకతో డీలర్ల అక్రమాలకు చెక్ పడుతుందని చెప్పుకొచ్చారు. స్మార్ట్ కార్డులతో పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా సమర్థంగా పర్యవేక్షణ జరుగుతుందని వెల్లడించారు. మార్కెట్ ధరలు పెరిగినపుడు తప్పకుండా పౌర సరఫరాల ద్వారా అదనపు సరుకులు పంపిణీ చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# ఏపీ లిక్కర్ స్కాం మాజీ డిప్యూటీ సీఎం ను 6 గంటల పాటు విచారించిన సిట్



**అమరావతి:** ఏపీ లిక్కర్ కేసులో సిట్ దూకుడు పెంచింది. ఇప్పటికే కీలక వ్యక్తులను అరెస్టు చేయగా.. తాజాగా వైసీపీ నేత, మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామిని విచారించింది. పుత్తూరులోని ఆయన నివాసంలో సిట్ అధికారులు ఆరు గంటల పాటు విచారించారు.గత ప్రభుత్వంలో నారాయణ స్వామి ఎక్సైజ్ శాఖ మంత్రిగా కూడా పనిచేశారు. దీంతో వైసీపీ హయాంలో మద్యం పాలసీలో మార్పులు, మద్యం ఆర్డర్స్‌లో ఆన్‌లైన్ విధానం తీసేసి మాన్యువల్ తీసుకురావడంపైనా ప్రధానంగా విచారించినట్లు సమాచారం. డిజిటల్ చెల్లింపులు జరపకుండా మద్యం అమ్మకాల వెనుక ఎవరి ఒత్తిళ్లు ఉన్నాయనే దానిపై కూడా సిట్ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఎక్సైజ్ పాలసీలో నాడు తీసుకున్న నిర్ణయాల వెనుక ఎవరి పాత్ర ఏంటనే దానిపైనా విచారణ జరిపినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఆయన కీలక విషయాలు బయటపెట్టినట్లు తెలుస్తోంది.ఏపీ బేవరేజ్ సంబంధించిన అధికారుల నియామకంలో తన పాత్ర ఏమీ లేదని నారాయణ స్వామి తెలిపినట్లు సమాచారం. తనకు లిక్కర్ కేసుకు సంబంధం లేదని చెప్పారట. సిట్ అధికారులు అడిగిన ప్రశ్నకు.. అతన మాట అక్కడ ఏ అధికారి వినలేదని బదులిచ్చినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. దాదాపు ఆరు గంటల పాటు విచారణ జరిపిన సిట్ అధికారులు.. మరోసారి విచారించే అవకాశం ఉంది.సిట్ విచారణ అనంతరం కె.నారాయణ స్వామి మీడియాతో మాట్లాడుతూ.. " సిట్ అధికారులు నాలుగు ప్రశ్నలు అడిగారు. వారు అడిగిన ప్రశ్నలు అన్నింటికీ సమాధానం ఇచ్చానని తెలిపారు. సిట్ అధికారులు ఎప్పుడు పిలిచినా విచారణకు సహకరిస్తానని తెలిపానని అన్నారు. మరోసారి విచారణకు రావాలని అధికారులు నోటీసులిచ్చారని పేర్కొన్నారు..

# లిక్కర్ స్కామ్ కేసు సిట్ అదుపులో వైసీపీ మాజీ మంత్రి



**అమరావతి:** ఏపీ లిక్కర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కేసులో సిట్ దూకుడు ప్రదర్శిస్తూ.. నిందితులను ఒక్కొక్కరిగా బయటకు లాగుతుంది. తాజాగా మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామిని సిట్ అధికారులు అదుపులోకి తీసుకోనున్నట్లు సమాచారం. గతంలో కూడా నారాయణ స్వామిని విచారణకు రావాలని సిట్ అధికారులు కోరినట్లు తెలిపారు. అయితే.. గతంలో వివిధ కారణాలు చెబుతూ.. విచారణకు గైర్హాజరు అవుతూ వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆయనను అదుపులోకి తీసుకోనే అవకాశం. అదుపులోకి తీసుకుని విజయవాడ సిట్ ఆఫీస్‌కు తరలించనున్నట్లు సమాచారం. ఎక్సైజ్ పాలసీలో మార్పుల వెనుక ఉన్నవారి పాత్రపై సిట్ విచారణ చేయనున్న అధికారులు. లిక్కర్ పాలసీ ఆమోదానికి సంబంధించి ఆరా తీయనున్నట్లు సమాచారం. కాగా, లిక్కర్ కేసులో నారాయణ స్వామి పాత్ర కూడా కీలకమని సిట్ అధికారులు భావిస్తున్నారు.అయితే తాజాగా.. లిక్కర్ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డికి చెందిన మరిన్ని విలువైన ఆస్తులు, బ్యాంకు ఖాతాలను సీజ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో కెసిరెడ్డి సహా పలువురు నిందితులు, పలు సంస్థలకు చెందిన రూ.62 కోట్ల విలువైన ఆస్తులు జప్తు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండు జీవోల ద్వారా ఇప్పటికే అనుమతులు ఇచ్చింది.మరో రూ.13 కోట్లకు పైగా విలువ చేసే ఆస్తులు, బ్యాంకు ఖాతాలను జప్తు చేసేందుకు సీఐడీకి అనుమతులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో అక్రమ మద్యం అమ్మకాలతో వచ్చిన ముడుపుల ద్వారా పలు చోట్ల తన కుటుంబ సభ్యులు, బంధువుల పేరిట రూ.కోట్ల విలువ చేసే ఆస్తులు కొనుగోలు చేసినట్టు సీఐడీ విచారణలో తేలింది. వీటిని సీజ్ చేసేందుకు అనుమతించాలని సీఐడీ రాష్ట్రప్రభుత్వాన్ని కోరడంతో అనుమతి మంజూరు చేసింది. కేసిరెడ్డి ప్రస్తుతం విజయవాడ జిల్లా జైల్లో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే అరెస్ట్ చేసిన ఏడుగురు నిందితులను కూడా పలు దఫాలుగా కస్టడీలోకి తీసుకుని సిట్ విచారించింది. కెసిరెడ్డి రెడ్డితో పాటు జగన్ మోహన్ రెడ్డి అత్యంత సన్నిహితంగా వెలిగిన ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలు కూడా విజయవాడ జైల్లో ఉన్నారు. ఈ నలుగురు చుట్టూనే మద్యం వ్యవహారం మొత్తం నడిచినట్లు ఇప్పటికే సిట్ అధికారులు నిర్ధారణకు వచ్చారు. అయితే తాజాగా మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామిని కూడా సిట్ అదుపులోకి తీసుకోనుంది. అదుపులోకి తీసుకుంటే.. నారాయణ స్వామి విచారణలో ఏం చెబుతారు అనేది కేసులో కీలకంగా మారనుంది.

# అబద్ధాలతో అమరావతిని ముంచాలన్న వైసీపీ యత్నం విఫలం: మంత్రి నిమ్మల



**అమరావతి, ఆగస్టు22:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిపై వైసీపీ నేతల దుష్ప్రచారంపై మంత్రి నిమ్మల రామానాయుడుతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిని లేపడానికి, పొన్నూరును ముంచేశారంటూ మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన ఆరోపణలు నీటి మూటలు, నీటి మాటలని తేలిపోయాయని విమర్శించారు. మంత్రి నిమ్మల రామానాయుడు (శుక్రవారం) అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గుంటూరు ఛానల్ హెడ్ రెగ్యులేటర్ మూసి ఉందా, తెరిచి ఉందా అంటే అంబటి ఎందుకు సమాధానం చెప్పడం లేదని ప్రశ్నించారు మంత్రి నిమ్మల రామానాయుడు.చేబ్రోలు, తాడికొండ, మంగళగిరి, పెదకాకాని మండలాల్లో 200 నుంచి 300 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు విషయం తెలుసా అంటే అంబటి నుంచి ఎందుకు సమాధానం లేదని నిలదీశారు. పొన్నూరుపైనే కాదు, ప్రకాశం బ్యారేజ్ గేట్లు పనిచేయడం లేదని, బెజవాడ మునిగిపోతుందని, కాపర్ డ్యాం కొట్టుకుపోతుందని, తుంగభద్ర గేట్లు లేవడం లేదంటూ నిత్యం అబద్ధాలు, అసత్యాలే వైసీపీ ప్రచారమని ధ్వజమెత్తారు. వైసీపీ మీడియా, సోషల్ మీడియా ప్రజల్లో భయాందోళనలు, అనుమానాలు రేకెత్తించడం అశాంతిని సృష్టించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని దుయ్యబట్టారు. నేతి బీరకాయలో నెయ్యి ఉండదన్నట్లుగానే వైసీపీ నేతల మాటల్లో నిజాయితీ కూడా ఉండదని మంత్రి నిమ్మల రామానాయుడు ఎద్దేవా చేశారు.

# చంద్రబాబాబు, జగన్, పవన్ కల్యాణ్ ముగ్గురూ బీజేపీకి ఊడిగం చేసే బానిసలు



**అమరావతి:** వైసీపీ ముసుగు మళ్లీ తొలగించిందని.. లోనున్న కాషాయ కండువా మరసారి బయటపడిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. బీజేపీకి వైసీపీ బీ టీమ్ అని నిజ నిర్ధారణ అయ్యిందని అన్నారు. వైఎస్ జగన్ ప్రధాని మోదీకి దత్తపుత్రుడే అని రాష్ట్ర ప్రజలకు కుండబద్దలు కొట్టినట్లు అర్థమైం దని అన్నారు. ప్రతిపక్షంలో ముసుగులో ఉన్నది మోదీ పక్షమేనని తేటతెల్లమైందని వైఎస్ షర్మిల అన్నారు. బీజేపీ కోసమే పనిచేసే పక్షమేనని రుజువైందని తెలిపారు. అందుకే బీజేపీ అంటే బాబు, జగన్ , పవన్ కల్యాణ్.. ఈ ముగ్గురు మోదీ తొత్తులే అని విమ ర్శించారు. బీజేపీకి ఊడిగం చేసే బానిసలే అని మండిపడ్డారు. టీడీపీ, జనసేన పార్టీలది తెరమీద పొత్తు అని.. వైసీపీది తెర వెనుక అక్రమ పొత్తు అని విమర్శించారు. వైసీపీ తీరు రాష్ట్రంలో కూటమి పక్షాలతో కుస్తీ.. ఢిల్లీలో మత పిచ్చి బీజేపీతో దోస్తీ అని వ్యాఖ్యానించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలో కూటమి నిలబెట్టిన బీజేపీ అభ్యర్థికి మద్దతు ఇవ్వడానికి వైసీపీకి సిగ్గుండాలని షర్మిల మండిపడ్డారు. అవినీతి కేసులకు భయపడి బీజేపీకి మళ్లీ దాసోహం అన్నారని విమర్శించారు. ఐదేళ్లు దోచుకుతిన్నది దాచుకోవడానికి బీజేపీకి జై కొట్టారని అన్నారు. ఈ దేశంలో ఓట్ చోరీతో రాజ్యాంగం ఖూనీ అయ్యేది కి కనిపించదని అన్నారు. మోదీ ప్రజాస్వామ్యం అపహాస్యం చేస్తుంటే విమర్శించడానికి నోరు పెకలదని.. మణిపూర్, గోద్రా అల్లర్లలో చేస్తున్న రక్తపాతం మీద మౌనం వహిస్తారని అన్నారు. మోదీ అక్రమాలు బయటపెట్టే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గురించి మాత్రం ఉవ్వెత్తున లేస్తారని వ్యాఖ్యానించారు. మోదీకి ఆపద వచ్చిందని అండగా నిలబడతారని.. ఈ దేశ ప్రతిపక్షాలన్నీ కలిసి రాజకీయాలతో సంబంధం లేని ఒక తెలుగు బిడ్డ, న్యాయ నిపుణుడిని నిలబెడితే, బీజేపీ నిలబెట్టిన %=సా% వాదికి మద్దతు ఇస్తారా ? ఇది తెలుగు ప్రజలకు చేసిన ద్రోహం కాకపోతే మరేంటని ప్రశ్నించారు. దీనిపై రాష్ట్ర ప్రజలకు వైసీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# వీధి కుక్కల కేసులో సుప్రీం సంచలన తీర్పు



**ఢిల్లీ:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన వీధి కుక్కల కేసులో ఎట్టకేలకు తీర్పు వెలువడింది. త్రిసభ్య ధర్మాసనం వీధి కుక్కలపై దేశవ్యాప్త మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమలు చేయాలని సూచించింది. కుక్కలను టీకాలు, డీవార్మింగ్ చేసి తిరిగి అదే ప్రాంతంలో విడిచివేయాలని సుప్రీం పేర్కొంది. రేబిస్/ఆక్రోశ స్వభావం ఉన్న కుక్కలను విడిచిపెట్టరాదని ఉత్తర్వులు జారీ చేసింది.ఢిల్లీ నుంచి తరలించిన వీధి కుక్కలను మళ్లీ వాటి స్థానాల్లోనే వదిలి పెట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వీధి కుక్కలన్నింటినీ సురక్షిత ప్రాంతాలకు తరలించాలంటూ.. గతంలో జస్టిస్ పార్థీవాలా ఇచ్చిన తీర్పును త్రిసభ్య ధర్మాసనం నిలిపివేసింది. కుక్కలకు టీకాలు, డీవార్మింగ్ చేసి తిరిగి అదే ప్రాంతంలో విడిచిపెట్టాలని ఆదేశించింది. ప్రజా ప్రదేశాల్లో కుక్కలకు ఆహారం పెట్టడం నిషేధమని చెప్పుకొచ్చింది.కుక్కల కోసం ప్రత్యేకంగా కేటాయించిన ప్రదేశాల్లో ఆహారం పెట్టాలని సూచించింది. వాటి కోసం డాగ్ లవర్స్, ఎన్‌జీఓలు రూ.25,000%-%2 లక్షలు జమ చేయాలని తెలిపింది. వీధి కుక్కల విషయంలో అధికారుల పనికి ఎవరూ అడ్డుపడొద్దని పేర్కొంది. ఈ అంశంపై 8 వారాల తర్వాత మళ్లీ విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు వెల్లడించింది.

# బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పదేళ్లలో 20 తొక్కిసలాటలు. అసెంబ్లీ వేదికగా ప్రతిపక్షాలపై కర్ణాటక సీఎం ఫైర్

**బెంగళూరు:** చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ విజయోత్సవాలసందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర విమర్శలకు దారితీసింది. కర్ణాటక సర్కారు వైఫల్యంవల్లే తొక్కిసలాట జరిగిందని నాటి నుంచి ఈ ఘటనపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి.ఈ విమర్శలపై సీఎం సిద్ధరామయ్య శుక్రవారం అసెంబ్లీ వేదికగా స్పందించారు. గత పదేళ్లలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 20 తొక్కిసలాట ఘటనలు జరిగాయని, వాటిపై భాజపా నేతలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. 2008లో హిమాచల్ ప్రదేశ్‌లోని నైనాదేవి ఆలయంలో తొక్కిసలాట, అదే ఏడాది జోధ్‌పూర్ తొక్కిసలాట, 2021లో హరిద్వార్ తొక్కిసలాట, 2013లో రతన్‌గఢ్ తొక్కిసలాట, 2023లో మధ్యప్రదేశ్‌లో తొక్కిసలాట, 2024 హాత్రాస్‌లో తొక్కిసలాట ఘటనలు జరిగాయని, ఆ ఘటనల్లో వందలాది మంది ప్రాణాలు కోల్పోయినప్పుడు బీజేపీ నేతలు ఏం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఈ ఏడాది జనవరిలో ప్రయాగ్‌రాజ్‌లో



నిర్వహించిన కుంభమేళాలో తొక్కిసలాట జరిగి 39 మంది ప్రాణాలు కోల్పోతే ఆ రాష్ట్ర ప్రభుత్వం మృతుల వివరాలు కూడా వెల్లడించలేదని సిద్ధరామయ్య ఆరోపించారు. 'ఆర్సీబీ తొలిసారి ఐపీఎల్ టైటిల్ గెలువడంతో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో సంబురాలు నిర్వహించారు. ఈ సంబురాలకు అభిమానులు భారీ సంఖ్యలో హాజరుకావడంతో తొక్కిసలాట జరిగింది. ఒక్కోసారి ప్రజల అభీష్టానికి తలవంచాల్సి వస్తుంది. కాబట్టి మేం కూడా విజయోత్సవాల్లో పాల్గొన్నాం' అని చెప్పారు.కాగా ఈ ఏడాది జూన్‌లో చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా.. 50 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటన అప్పట్లో కలకలం రేపింది. ఘటనపై దర్యాప్తునకు కర్ణాటక ప్రభుత్వం జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటుచేసింది. ఈ కమిషన్ పలువురు ప్రత్యక్ష సాక్షులు, క్రికెట్ సంఘం అధికారులు, పోలీస్ అధికారుల వాంగ్మూలాలను రికార్డు చేసింది. ఆర్సీబీ విజయోత్సవ ఈవెంట్‌లో తీవ్ర భద్రతా వైఫల్యం ఉన్నట్లు గుర్తించింది. స్టేడియం లోపల కేవలం 79 మంది పోలీసులను మాత్రమే మోహరించారని, ఘటనా స్థలం వద్ద అంబులెన్స్‌లు లేవని తెలిపింది. పోలీసు యంత్రాంగం వైఫల్యం స్పష్టంగా ఉందని నివేదికలో కమిషన్ పేర్కొంది.ఇప్పటికే ఈ ఘటనకు సంబంధించి ఆర్సీబీ, కర్ణాటక క్రికెట్ బోర్డు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థపై పలు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. కర్ణాటక హైకోర్టు కూడా ఈ కేసును విచారిస్తున్నది.

# ఎన్డీయే అభ్యర్థికి మద్దతుపై బీజేపీకి పవార్, ఉద్ధవ్ ఠాక్రే ఏం చెప్పారంటే



**ముంబై:** ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాల్సిందిగా విపక్ష నేతలను బీజేపీ సంప్రదిస్తోంది. ఇందులో భాగంగా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్‌చంద్ర పవార్) చీఫ్ శరద్ పవార్, శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రేలను మద్దతు కోరుతూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర దీనిపై శుక్రవారంనాడు మీడియాతో ఫడ్నవిస్ మాట్లాడుతూ, మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతు ఇవ్వాల్సిందిగా పవార్‌ను కోరానని, అయితే విపక్ష కూటమి అభ్యర్థి వెంటే తాము వెళ్తామని ఆయన చెప్పారని తెలియజేశారు. ఉద్ధవ్ ఠాక్రే మాత్రం దీనిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారని వివరించారు.దీనికి ముందు శివసేన నేత సంజయ్ రౌత్ మాట్లాడుతూ, దేవేంద్ర ఫడ్నవిస్‌తో పాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైతం ఠాక్రేను సంప్రదించారని, ఎన్డీయే అభ్యర్థికి మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారని తెలిపారు. మహారాష్ట్రలోని విపక్ష మహాకూటమిలో కాంగ్రెస్‌తో ఎన్సీపీ (ఎస్‌పీ), శివసేన (యూబీటీ) భాగస్వాములుగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో 'ఇండియా' కూటమిలో మూడు పార్టీలు భాగస్వాములుగా ఉన్నాయి. శివసేన (యూబీటీ)కు లోక్‌సభలో 9 మంది, ఎన్సీపీ (ఎస్‌పీ)కి 10 మంది ఎంపీలు ఉండగా, రెండు పార్టీలకు రాజ్యసభలో చెరో ఇద్దరు ఎంపీలు ఉన్నారు.

# భారత్ తొలి మానవరహిత మిషన్ లక్ష్యంగా ఇస్రో కీలక ప్రయోగం.

**ఢిల్లీ :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరో కీలక ప్రయోగాన్ని రెడీ అవుతోంది. మరో మైలు రాయిని అధిగమించేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. మిషన్ గగన్‌యాన్‌కు సంబ ంధించి ఇస్రో పెద్ద అప్‌డేట్ ఇచ్చింది. ఈ ఏడాది డిసెంబర్‌లో తొలి మానవరహిత మిషన్ కోసం గగన్‌యాన్-జి1ని ప్రయో గించనున్నట్లు ఇస్రో చీఫ్ వి. నారాయణన్ తెలిపారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా, ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్‌లతో కలిసి జరిగిన సంయుక్త విలేకరుల సమావేశంలో నారాయణన్ ఈ విషయాన్ని వెల్లడించారు.గత నాలుగు నెలల్లో ఈ రంగంలో అనేక విజయాలు సాధించామని నారాయణన్ అన్నారు. అటువంటి పరిస్థితిలో, ఈ ఏడాది చివరిలో, బహుశా డిసెంబర్‌లో మొదటి మానవరహిత మిషన్ జి1ను ప్రయోగించనున్నారు. అర్ధ-మానవుడిలా కనిపించే వ్యోమిత్ర కూడా అందులో ఎగురుతారని ఆయన అన్నారు. భారత్ పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో గగన్‌యాన్ ప్రయోగానికి శ్రీకారం చుడుతున్నట్లు ఇస్రో ఛైర్మన్ ప్రకటించారు. విజయవంతమైన ఆక్సియం-4 మిషన్ నుండి ఇటీవలే తిరిగి వచ్చిన శుభఅన్షు శుక్లా, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం అనుభవం భారతదేశ సొంత గగన్‌యాన్ మిషన్‌కు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.ఇప్పటికే గగన్‌యాన్‌కు



సంబంధించిన అనేక ప్రయోగాత్మక ప్రయోగాలను చేపట్టి విజయం సాధించింది. అందులో భాగంగానే అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపే దిశలో ఇస్రో మరో అడుగు ముందుకు వేస్తోంది .ఈ నేపథ్యంలోనే గగన్‌యాన్1 ప్రయోగాత్మక రాకెట్ ప్రయోగాన్ని 2025 చివరి మాసంలో తిరుపతి జిల్లా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట నుండి 1 రాకెట్ ప్రయోగాన్ని చేపట్టేందుకు సన్నాహాలు సిద్ధం చేస్తోంది. అదేవిధంగా ఈ గగన్ యాన్ రాకెట్ ప్రయోగానికి సంబంధించి గగన్‌యాన్1, గగన్‌యాన్ 2, గగన్‌యాన్3 లాంటి రాకెట్ ప్రయోగాలను కూడా 2026లో చేపట్టేందుకు ఇస్రో ఒక ప్రణాళికలను సిద్ధం చేస్తోంది.అలాగే 2027 వ సంవత్సరంలో గగన్‌యాన్ భారత్ తొలి మ్యాన్ మిషన్ ప్రయోగానికి సిద్ధమవుతున్నారు.అదేవిధంగా అంతరిక్షంలోకి వెళ్ళాక అక్కడ వ్యోమగాములు ఎలాంటి వాతావరణ పరిస్థితులను తట్టుకునే వీలు ఉంటుందన్న అంశాలపై కూడా ఈ రోబో అధ్యయనం చేసి శాస్త్రవేత్తలకు తెలియజేస్తుంది. గగన్‌యాన్ ప్రధాన ప్రయోగానికి ముందుగా అంటే 2027 లో రాకెట్ ప్రయోగంలో రోబోను అమర్చి ప్రయోగాన్ని చేపట్టేందుకు ఇస్రో శ్రీకారం చుట్టింది. మ్యాన్ మిషన్ సక్సెస్ చేయడం అంటే భూమి నుంచి అంతరిక్షంలోకి వాహక నౌక వెళ్లడమే కాదు.. అంతరిక్షంలో పరిశోధనలు పూర్తి చేసుకున్న తర్వాత తిరిగి భూమి మీదకు క్షేమంగా రావడమే ప్రయోగం పూర్తి విజయంగా చూడాల్సి ఉంటుందిఇందుకోసమే ఇస్రో పూర్తి స్వదేశీ టెక్నాలజీతో గగన్‌యాన్ మిషన్ చేపడుతున్న సందర్భంలో ప్రతి దశను సొంతంగా ప్రయోగాత్మక ప్రయోగాలు చేపట్టి అన్ని రకాలుగా పరీక్షలు చేపడుతోంది. అంతరిక్ష నుంచి భూమికి తిరిగి వచ్చేటప్పుడు వ్యోమగామిలు ప్రయాణించే క్యాప్సిల్ క్షేమంగా భూమి మీదకు తీసుకురావడం కూడా అత్యంత కీలకం.. కాబట్టి ప్రయోగాన్ని చేపట్టి భూమి నుంచి అంతరిక్షంలోకి వెళ్లడం మొదలు పరిశోధన పూర్తయ్యాక తిరిగి భూమి మీదకు క్షేమంగా వచ్చేవరకు అన్ని దశలను ఎప్పటికప్పుడు విజయవంతంగా పరీక్షలు చేపడుతోంది ఇస్రో.

# ఆధార్ ఆధారంగా బీహార్ ఓటర్ల జాబితా సుప్రీంకోర్టు కీలక తీర్పు



**బీహార్ :** రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించడానికి ముందు, ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించిన విషయంపై సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లలో ముఖ్యంగా పేర్లు తొలగించడం పట్ల ఎలాంటి స్పష్టత లేదా సమర్ధన లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఈ అంశంపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.సుప్రీంకోర్టు అనుమతినిచ్చినట్లుగా, ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించిన వారు తమను తిరిగి జాబితాలో చేర్చుకునే అవకాశం కల్పించింది. ఈ నేపథ్యంలో ఆధార్ కార్డుతో లేదా ఇతర 11 గుర్తింపు పత్రాలతో తమ అభ్యర్థనలను సమర్పించవచ్చని తెలిపింది. ఈ నిర్ణయం కేవలం బీహార్ రాష్ట్రంలో మాత్రమే కాదు, ఇది వచ్చే ఎన్నికల్లో ఆధార్ కీలకంగా మారిందని చెప్పవచ్చు.వివాదం ఏంటంటే?ఈ స్పెషలైజ్డ్ రివిజన్ ప్రక్రియపై చాలా వివాదాలు ఉన్నాయి. పిటిషనర్ల అభ్యంతరాలు అనేక అంశాలతో ముడిపడి ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించడం అన్యాయం అని వారు అభిప్రాయపడ్డారు. ఓటర్ల గుర్తింపు కోసం ఏ పత్రాలు తీసుకోవాలన్నది స్పష్టంగా నిర్ణయించలేదు. ఈ క్రమంలోనే ఆధార్ కార్డు తప్పక గుర్తింపు పత్రంగా తీసుకోవాలనే ప్రతిపాదనపై కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.రాజకీయ పార్టీలపై అభ్యంతరాలుఈ క్రమంలో స్థానిక పార్టీలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బీహార్‌లో 65 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయి. దీనిపై పెద్ద సమస్యలు తలెత్తాయి. ముఖ్యంగా రాజకీయ పార్టీలు ఈ సవాలు గురించి ఎందుకు స్పందించలేదు? మీ బూత్ లెవల్ ఏజెంట్స్ ఏం చేస్తున్నారని ప్రశ్నించింది. మరోవైపు ఎన్నికల సంఘం కూడా తన ఆవేదనను వ్యక్తం చేసింది.

# దాడి తర్వాత తొలిసారి పబ్లిక్ ఈవెంట్‌లో పాల్గొన్న ఢిల్లీ సీఎం రేఖా గుప్తా.

**ఢిల్లీ :** ముఖ్యమంత్రి రేఖాగుప్తా పై రెండు రోజుల క్రితం దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడి తర్వాత సీఎం తొలిసారి ఓ పబ్లిక్ ఈవెంట్‌కు హాజరయ్యారు. గాంధీనగర్ లోని అశోక్ బజార్‌లో హెూల్‌సేల్ రెడీమేడ్ గార్మెంట్స్ డీలర్ల సంఘం నిర్వహించిన పబ్లిక్ ఈవెంట్‌లో సీఎం పాల్గొన్నారు. ఆగస్టు 20న జరిగిన దాడి తర్వాత సీఎం ఇలా ఓ బహిరంగ కార్యక్రమంలో పాల్గొనడం ఇదే తొలిసారి. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.ఢిల్లీ సీఎం రేఖాగుప్తా పై దాడి జరిగిన విషయం తెలిసిందే. బుధవారం ఉదయం అధికారిక నివాసంలో 'జన్ సున్‌వాయి'(ప్రజావాణి) కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతుండగా ఓ వ్యక్తి ఆమె దగ్గరికి వచ్చి.. కొన్ని పేపర్లు అందజేశాడు. హఠాత్తుగా ఆమె చేయి పట్టుకుని తనవైపు లాక్కునేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో పెనుగులాట



జరిగింది. ఈ క్రమంలో సీఎం తలకు స్వల్ప గాయమైంది. అక్కడ ఉన్నవారు అతడిని బంధించారు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని హత్యాయత్నం కేసు నమోదుచేశారు. నిందితుడు గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన రాజేశ్‌భాయ్ సకారియా(42)గా గుర్తించారు. ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది.సీఎం రేఖాగుప్తాకు భద్రత పెంపు దాడి ఘటన ఢిల్లీ సీఎం భద్రతపై ఆందోళనలను రేకెత్తించింది. ఈ నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. ఢిల్లీ సీఎం భద్రతను పెంచింది. సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ -కేటగిరీ భద్రతను కల్పించింది. దీంతో ఇవాళ ఉదయం సీఆర్‌పీఎఫ్ సిబ్బంది సీఎం నివాసానికి చేరుకుంది. సీఎంకు 24 గంటలూ రక్షణ కల్పించేందుకు ముఖ్యమంత్రి నివాసంతోపాటూ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున మోహరించారు. సీఆర్‌పీఎఫ్‌తోపాటూ ఢిల్లీ పోలీసులు, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ సీఎంకు నిరంతరం రక్షణ కల్పించనున్నారు.

# సీఎం బహిరంగ సభలో నినాదాలు



**న్యూఢిల్లీ:** రెండ్రోజుల క్రితం తన అధికారిక నివాసంలో 'జన్ సున్‌వాయి' నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి దాడికి పాల్పడిన ఘటన మరచిపోక ముందే ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా మరో చేదు అనుభవాన్ని ఎదుర్కొన్నారు. గాంధీనగర్‌లోని ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతుండగా ఇద్దరు వ్యక్తులు నినాదాలు చేస్తూ గందరగోళం సృష్టించారు. దీంతో సెక్యూరిటీ సిబ్బంది ఆ ఇద్దరినీ అదుపులోనికి తీసుకున్నారు. దాడి ఘటన అనంతరం సీఎం ప్రజల ముందుకు రావడం ఇదే మొదటిసారి.విశ్వసనీయ వర్గాల కథనం ప్రకారం, పట్టుబడిన ఇద్దరిలో ఒక వ్యక్తి గాంధీనగర్‌లోని ట్రేడర్లతో గొడవపడ్డాడు. అనంతరం సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో భద్రతా సిబ్బంది అతన్ని అదుపులోనికి తీసుకున్నారు. కాగా, అలజడి సృష్టించిన వ్యక్తిని ప్రవీణ్ శర్మ (60)గా గుర్తించామని, బీజేపీలో 40 ఏళ్లుగా పనిచేస్తున్నట్టు, గాంధీనగర్ ఎమ్మెల్యే అర్వీందర్ సింగ్ లవ్లీకి వ్యతిరేకంగా నినాదాలు చేసినట్టు అతను తెలిపాడని డీసీపీ షాహదర చెప్పారు. బారికేడ్ల వెనుక నుంచి అతను ఈ చర్యకు పాల్పడ్డాడని, వెంటనే అతన్ని అక్కడినుంచి తొలగించామని చెప్పారు. ఎలాంటి భద్రతా ఉల్లంఘన జరగలేదన్నారు.సీఎం భద్రత పెంపుదాడి ఘటన అనంతరం రేఖాగుప్తా భద్రతను పెంచారు. సీఆర్‌పీఎఫ్ బలగాలు ఆమెకు భద్రత కల్పిస్తున్నాయి. భద్రతా వలయం ఇన్నర్ పెరామీటర్‌లో సీఆర్‌పీఎఫ్ భద్రత కల్పిస్తుండగా, ఔటర్ పెరామీటర్‌లో ఢిల్లీ పోలీసులు రక్షణగా ఉంటారు.

# పార్లమెంట్‌లోకి ఆగంతకుడు అప్రమత్తమైన భద్రతా సిబ్బంది

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** పార్లమెంట్‌లోని భద్రతా సిబ్బంది వైఫల్యం మరోసారి బహిర్గతమైంది. ఆగంతకుడు గోడ దూకి పార్లమెంట్ భవన ంలోకి చొరబడ్డాడు. భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై.. అతడిని అదుపులోకి తీసుకుం ది.అంటే శు క్రవారం ఉదయం ఒక వ్యక్తి రైలు భవనం వైపునున్న చెట్టు ఎక్కి. కొత్త పార్లమె ంట్ భవనంలోని గరుడ గేట్ వద్ద కిందకి దూకి పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించాడు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది చూసి.. అతడిని వెంటనే అదుపులోకి తీసుక న్నారు. అనంతరం అతడిని పార్లమెంట్ భద్రతా సిబ్బంది కార్యాలయానికి తరలించి.. విచారిస్తున్నారు. పార్లమెంట్ వర్షా కాల సమావేశాలు ముగిసిన ఒక రోజు తర్వాత ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. ఈ సమావేశాలు ఆగస్టు 21వ తేదీన ముగిసిన సంగతి తెలిసిందే.గత ఏడాది



సైతం ఈ తరహా ఘటన చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. 20 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి పార్లమెంట్ గోడ దూకి అనెక్స్ భవనం ఆవరణలోకి ప్రవేశిం చాడు. షార్ట్స్, టీ షర్ట్ ధరించిన ఆ యువకుడిని సీఐఎస్ఎఫ్ సిబ్బంది పట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. అతడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీష్‌గా గుర్తించారు. అతడి వద్ద ఎటువంటి ఆయుధాలు లభ్యం కాలేదు. అయితే అతడి మానసిక పరిస్థితి సరిగ్గా లేదని పోలీసులు తెలిపారు.ఇక రెండేళ్ల క్రితం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న వేళ.. లోక్‌సభలో పబ్లిక్ గ్యాలరీలో కూర్చొన్న ఇద్దరు యువకులు ఆ తర్వాత సభలో దూకి సభ్యులను భయభ్రాంతులకు గురి చేశారు. ఈ ఘటన పార్లమెంట్‌లోని భద్రతా వైఫల్యాన్ని బయట పెట్టింది. అనంతరం భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. 2001, డిసెంబర్ 13వ తేదీ పార్లమెంట్‌పై ఉగ్రవాదులు దాడికి యత్నించారు. ఈ అంశంపై చర్చ జరుగుతున్న రోజే.. ఈ ఆగంతకులు సభలోకి ప్రవేశించి గందరగోళం సృష్టించడం గమనార్హం.

# అమెరికాలో 5.5 కోట్ల వీసాలను క్షుణ్ణంగా పరిశీలిత్తిన్న ట్రంప్ యంత్రాంగం



**అమెరికా:** వీసాల విషయంలో ట్రంప్ యంత్రాంగం మరింత కఠినంగా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగానే అమెరికాలో ఉన్న దాదాపు 55 మిలియన్ (5.5 కోట్ల మంది) విదేశీయుల వీసా పత్రాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తాజాగా వెల్లడిం చింది. ఈ మేరకు ట్రంప్ యంత్రాంగం ఓ ప్రకటన విడుదల చేసింది. వీసా ఉల్లంఘనలను గుర్తించే ప్రయత్నంలో భాగంగా ఈ చర్య తీసుకున్నట్లు తెలిపింది.అమెరికాలో నేరాలు, ఉగ్రవాద చర్యలకు పాల్పడినా, ఉగ్ర సంస్థలకు మద్దతిచ్చినా, వీసా కాల పరిమితిని మించి అమెరికాలో నివసిస్తున్నా, ప్రజాభద్రతకు భంగం కలిగిం చడం వంటి చర్యలకు పాల్పడిన వారిని స్వదేశాలకు తిప్పి పంపి ంచే చర్యల్లో భాగంగా ఈ కసరత్తు చేస్తున్నట్లు పేర్కొంది. అలాం టి వారి వీసాలను ఎప్పుడైనా రద్దు చేసే అవకాశం ఉందని స్టేట్ డిపార్ట్‌మెంట్ చెబుతోందని ఓ సీనియర్ పరిపాలన అధికారి తెలిపారు. అమెరికా చట్టాల ఉల్లం ఘనలను సైతం సమీక్షిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఎన్నికల నిబంధనల్లో పెరుగు తున్న నగర వలసలు, లింగ మార్పులు, పాత జాబితాలు అన్నీ ఓటర్ల జాబితాలో మార్పుకు అవకాశం ఉందని తెలిపింది.65 లక్షల ఓటర్ల పేర్లుఈ 65 లక్షల ఓటర్లు ఇప్పటివరకు తొలగించ బడ్డారు. దీనికి సంబంధించి ఏ కారణాలు లేకపోవడం, మరింత వివరణ అవసరం అని పిటిషనర్లు వాదిస్తున్నారు. పిటిషనర్ల ప్రకారం, ఈ కారణాలు తెలియజేయాల్సిన అవసరం ఉంది. వారు, ఎలక్ట్రోనిక్ పద్ధతిలో ఇన్ఫర్మేషన్ పొందాలని కోరుతున్నారు. సుప్రీంకోర్టు ఆధార్ కార్డును ఓటర్ల జాబితాలో చేర్చేందుకు అనుమతించింది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# గోదావరికి తగ్గిన వరద ఉధృతి

## భద్రాచలం వద్ద నెమ్మదించిన గోదావరి

## కృష్ణానదికి కొనసాగుతున్న ప్రవాహం



**హైదరాబాద్,ఆగస్ట్22:** ఎగువన కురిసిన భారీ వర్షాలు, వస్తున్న వరదతో ఉగ్రరూపం దాల్చిన గోదావరి క్రమంగా తగ్గుముఖం పడుతోంది. గురువారం రాత్రి 8 గంటలకు భద్రాచలం వద్ద నీటిమట్టం 51.9 అడుగులు ఉండగా వరద ప్రవాహం 13.66 లక్షల క్యూసెక్కులుగా నమోదైంది. రాత్రి 11 గంటలకు నీటిమట్టం తగ్గుముఖం పట్టి 51.4 అడుగులకు చేరింది. బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు 48.6 అడుగులు ఉండగా గురువారం తెల్లవారుజామున 3 గంటలకు 49.5 అడుగులకు పెరిగింది. ఉదయం 6 గంటలకు 50.3, 9 గంటలకు 50.9, మధ్యాహ్నం 12 గంటలకు 51.4, 3 గంటలకు 51.9 అడుగులకు చేరింది. 5 గంటల పాటు- అదేస్థాయిలో నిలకడగా కొనసాగింది. రాత్రి 9 గంటలకు 51.7, 10 గంటలకు 51.5, 11 గంటలకు 51.4 అడుగులకు తగ్గింది. శుక్రవారం తెల్లవారుజామునకల్లా ఈ ప్రవాహం మరింత తగ్గినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. గురువారం దుమ్ముగూడెం (సీతమ్మసాగర్)కు 13.23 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి చేరింది. సమ్మక్క సాగర్ (తుపాకులగూడెం) బ్యారేజీకి 8.26 లక్షలు, మేడిగడ్డకు 7.40 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఎ÷-లో రాగా.. వచ్చింది వచ్చినట్లే దిగువకు వదిలిపెట్టారు. గోదావరి ఉధృతితో తెలంగాణ-ఏపీ సరిహద్దులోని అల్లూరి జిల్లా యటపాక మండలం రాయనిపేట వద్ద జాతీయ రహదారిపై వరద నీరు వచ్చి చేరింది. ముందు జాగ్రత్తగా వాహనాల రాకపోకలను నిలిపివేశారు. భద్రాచలం-చర్ల మార్గంలో కూడా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గోదావరి ఉగ్రరూపంతో ఏపీలోని ఏలూరు జిల్లా వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో 29 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రెండు మండలాల్లో లోతట్టు- ప్రాంతాలు, రహదారులపైకి వరద చేరుకోవడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. శబరి నది ఉధృతి కారణంగా వేలేరుపాడు మండలంలోకి వరద అంతకంతకు పెరుగుతూనే ఉంది. భద్రాచలం నుంచి దిగువకు 13.60 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుండటంతో వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని గ్రామాలను వరద చుట్టుముట్టింది. కుక్కునూరు మండలంలో 1,222 కుటుంబాలు, వేలేరుపాడు మండలంలో 2,468 కుటుంబాలు ముంపు బారిన పడ్డాయి. కర్ణాటకలో కురుస్తున్న వర్షాలతో కృష్ణా, భీమా, తుంగభద్ర నదులకు వరద పెరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు 5.40 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు అధికారులు పది గేట్లు- ఎత్తి 4.20 లక్షల క్యూసెక్కులను నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 4.32 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. 26 క్రస్ట్ గేట్ల నుంచి 3.81 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జల విద్యుత్ కేంద్రాల్లో జోరుగా ఉత్పత్తి జరుగుతోంది. జూరాల, సుంకేసుల నుంచి పెరుగుతూనే ఉంది. జలాశయం ఇన్‌ఫ్లో 5,40,756 క్యూసెక్కులు కాగా.. ఔట్‌ఫ్లో 5,16,493 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 29,648 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 10 స్పిల్‌వే గేట్ల ద్వారా 4,21,530 క్యూసెక్కుల నీరు నాగార్జునసాగర్‌కు విడుదల అవుతోంది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు నీటిమట్టం 882.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టు నీటి నిల్వ 199.73 టీ-ఎంసీలుగా కొనసాగుతోంది. శ్రీశైలం నుంచి భారీగా నీరు విడుదలవుతుండటంతో దిగువన ఉన్న నాగార్జునసాగర్ జలాశయానికి వరదనీరు పోటెత్తుతోంది. సాగర్‌కు 4.45 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఎ÷-లో వస్తుండగా.. 26 గేట్లు- ఎత్తి..4.18 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 22 గేట్లను 10 అడుగల మేర, నాలుగు గేట్లను 13 అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. స్పిల్‌వే ద్వారా 3.67 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. కుడి కాల్వకు 9,019 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 6,401 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 583.20 అడుగుల నీటి మట్టం ఉంది.

# డికెకు సిఎం పదవి దక్కేనా

## నివురుగప్పిన నిప్పులా అసంతృప్తి

## అంతుచిక్కని కాంగ్రెస్ తీరు



బెంగళూరు,ఆగస్ట్22: కర్ణాటకలో 'సీఎం మార్పు' అంశంపై పార్టీలో అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. డికె శివకుమా÷- నివురుగప్పిన నిప్పులా తన కోరికణను అణచివేసుకుని పైకి సౌమ్యుడిలా కనిపిస్తున్నారు. తను పోరాటం చేసి అధికారంలోకి తీసుకుని వస్తే సిఎం పీఠం దక్కడం లేదన్న బాధలో కుమిలిపోతున్నారు. మరోవైపు ఐదేళ్లు తనే సిఎంనని సిద్దరామయ్య భీష్మించుకున్నారు. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని ఓవైపు సిద్దరామయ్య నొక్కి చెబుతున్నా.. అటు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్.. తన చేతుల్లో ఏమీ లేదంటూనే 'ఆశ పడటంలో తప్పులేదు కదా' అనే సంకేతాలిస్తున్నారు. అయితే సీఎం మార్పునకు పార్టీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో శివకుమార్ అసంతృప్తితో ఉన్నట్లు- తెలుస్తోంది. తాను కూడా ఎప్పటికైనా ముఖ్యమంత్రి పదవిని స్వీకరిస్తానని పలుమార్లు బహిరంగంగానే చెప్పిన డీకే.. తన వ్యాఖ్యల ద్వారా ఆ పీఠంపై తనకున్న ఆశను వెలిబుచ్చుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా డీకే వ్యవహరించిన తీరు చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ సమావేశంలో శివకుమార్ తన రాజకీయ జీవితం గురించి మాట్లాడుతూ.. ఆరెస్సెస్‌తో తనకున్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆరెస్సెస్ గీతమైన 'నమస్తే సదా వత్సలే'ను ఆయన పాడడంతో భాజపా నాయకులంతా చిరునవ్వులు చిందిస్తూ, బల్లలపై చప్పట్లు- చరుస్తూ.. నినాదాలు చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో అసెంబ్లీలో శివకుమార్ ప్రవర్తనపై నెట్టింట మరోమారు చర్చ మొదలైంది. తనకు సీఎం పీఠం ఇవ్వకపోతే భాజపాలో చేరే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీని, సిద్ధరామయ్యను బెదిరించేందుకే ఆయన ఈవిధంగా చేసి ఉంటారని పలువురు నెటిజన్లు చర్చించు కుంటున్నారు. ఇటీవల స్వాతంత్ర్య వేడుకల్లో ప్రధాని మోదీ ఆరెస్సెస్‌ను ప్రశంసించడాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే తప్పుపట్టిన నేపథ్యంలో శివకుమార్ పరోక్షంగా ఆయనకు పార్టీ మార్పు గురించి హెచ్చరికలు చేసి ఉంటారని మరికొందరు భావిస్తున్నారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు రెండున్నరేళ్ల పాటు- పదవిలో కొనసాగేలా ఓ అంగీకారానికి వచ్చారన్న వార్తలూ వచ్చాయి. పలు కేసుల్లో సిద్ధరామయ్య పేరు బయటకు రావడంతో సీఎంగా ఆయనను తొలగించాలన్న డిమాండ్లు తెరపైకి వస్తున్నాయి.

# ప్రజాస్వామ్యంలో నిరంకుశం పనికిరాదు !




ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భావించే భారతదేశంలో ఆరోగ్యకరమైన రాజకీయ వాతావరణం లేకుండా పోతోంది. అధికారం చేపట్టిన నేతలు నిరంకుశమనే విషసంస్కృతిని పెంచి పోషిస్తున్నారు. అన్ని వ్యవస్థలతో పాటు మీడియా పైనా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. తాము కోరుకున్నది మీడియాలో రావాలన్న అహంకారంతో ఉన్నారు. లేకుంటే మాకు వ్యతిరేకంగా మీడియా కథనాలు రాస్తోందని అక్కసు వెళ్లగక్కుతున్నారు. అలాగే మీడియా సంస్థలపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారు. మీడియా ప్రతినిధులను దరిదాపుల్లోకి రాకుండా చూస్తున్నారు. సొంత మీడియాలను ప్రోత్సహిస్తూ..డబ్బా కొట్టుకుంటున్నారు. అహంకారం పతన హేతవు... ఇది అందరికీ తెలుసు.. కానీ మోడీ, మమతా బెనర్జీ, కెసిఆర్,జగన్ వీరంతా అహంకార పాలకులుగా నిలిచిపోతారనడంలో సందేహం లేదు. మోడీ దేశానికి ఏమీచేయలేదని.. మోడీ అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని అధికారంలో ఉండగా కెసిఆర్ తరచూ మండిపడుతూ వచ్చారు. కానీ కెసిఆర్ అంతకు మించిన అహంకారి అని తెలంగాణలో ఎవరిని అడిగినా చెబుతారు. ఇప్పుడాయన కేవలం తను సృష్టించుకున్న ఏకాంతంలో గడుపుతున్నారు. ప్రజల్లో ఎక్కడా కానరావడం లేదు. ఆయన ఎవరినీ దరిచేరనీయరన్నది కూడా అంతే నిజం. అధికారంలో ఉండగా జనగ్ కూడా అదే తరహాలో ఐదేళ్లు అధికారం ఏలారు. జనాలను దూరంగా పెట్టారు. నిజానికి ప్రజాస్వామ్యంలో అహంకారం, నిరంకుశం పనికిరాదు. మోడీ గురించి విమర్శలు చేస్తున్న ఇండియా కూటమి నేతలు తమగతాన్ని కూడా గుర్తు చేసుకుంటే మంచింది. తమవైపు కూడా జనం చూస్తారని గుర్తించాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళు ..వారిచ్చే ఓటుతో నిరంకుశంగా కాకుండా.. ప్రజాస్వామ్య యుతంగా పాలన సాగించాలి. ఓట్లేసుకోవడం ఎలాగో తెలుసుకుని రాజ్యమేలుతున్న మన రాజకీయ నేతలు అధికారంలోకి రాగానే ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కేస్తున్నారు. ప్రజలను పురుగుల్లా చూస్తున్నారు. పోలీసులను తమ గుప్పిట్లో పెట్టుకుని పాలన చేస్తున్నారు. ప్రజల చెంతకు రావడం, వారి గురించి తెలుసుకోవడం అన్నది మరచి పోయారు. ఇలా జరుగుతుందని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మహాశయుడు ఆనాడు ఊహించి ఉండరు. లేకుంటే ఎక్కడో ఒక దగ్గర చెక్ పాయింట్ పెట్టేవారు. ప్రజలకు చేరువగా ఉండాల్సిన నేతలు ప్రస్తుతం గిరిగీసుకుని తమ బంగళాలు దాటి రావడం లేదు. ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. దేశంలో మిగతా నేతల సంగతెలా ఉన్నా... మోడీ, కెసిఆర్, జగన్‌లు అహంకారంలో తారాస్థాయికి చేరుకున్నారు. నిరంకుశంలో హిట్లర్, మోస్సోలీలను మించారు. మోడీని ప్రశ్నించే ముందు ఈ విషయాలను తమకు తాముగా ప్రశ్నించుకుంటే బాగుండేది. ఇకపోతే తెలంగాణలో కెసిఆర్‌కు ముందు సిఎంలుగా పనిచేసిన వారెవరూ ఎవరు కూడా ఇంత నిరంకుశంగా లేరు. దివంగత ప్రజాయుద్ధనౌక గద్దర్, కోదండరామ్ తదితర తెలంగాణ ఉద్యమకారులను కూడా కెసిఆర్ దూరం పెట్టిన విషయాన్ని జనం చూశారు. ఉమ్మడి ఎపిలో చెన్నారెడ్డి లాంటి నేత కూడా ఇంత నిరంకుశంగా పాలించ లేదు. దివంగత వైఎస్ కూడా ఎప్పుడూ ప్రజల్లో ఉండేవారు. ఇప్పుడు విభజన తరవాత అటు కెసిఆర్, ఇటు జగన్ పాలనా పగ్గాలు చేపట్టాక నిరంకుశంగా వ్యవహరించడంతో పాటు ఎదుటి పార్టీలను, వ్యక్తులను గంజిలో ఈగ తీసినట్లుగా వ్యవహరించారు. రాష్ట్రాలను అప్పులకుప్పగా తయారు చేశారు. అందుకే జనం వారిని కూడా నిరంకుశంగానే దూరం పెట్టారు. ప్రజాసంక్షేమం పేరుతో డబ్బుల పందేరంతో ఖాజానాను ఊడ్చేస్తున్న నాయకులు ఎప్పటికైనా జవాబుదారీగా ఉండాల్సిందే. అధికారంలో ఉన్న వారు నిజంగా మంచి పనులు చేస్తే ప్రజలు వారిని దూరం పెట్టరు. ప్రజలు నానా అవస్థలు పడుతున్నా వాటిపై పట్టింపు లేకుండా పాలన సాగిస్తున్నారు. ఇక బిజెపి విషయానికి వస్తే..అన్ని రాష్ట్రాల్లో పాగా వేయాలన్న సంకల్పం ఉంటే మంచిదే. అందుకు మంచి పనులు చేస్తే చాలు. ప్రజలకు ఉద్యోగ,ఉపాధి కల్పించి, జిఎస్టీ వాయింపులు లేకుండా చేసి, ధరలను అదుపులో పెట్టగలిగితే ప్రజలే నేరుగా వచ్చి ఓటేసి బిజెపిని అక్కున చేర్చుకుం టారు. అలా జరగడం లేదు కనుకనే హిమాచల్, కర్నాటకలో దెబ్బకొట్టారు. ఈ క్రమంలో మోడీ కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి. తమ పాలన అంతా బ్రహ్మాండంగా ఉందన్న అహంకారంలో ప్రధాని మోడీ ఉన్నారు. ఎంతో గొప్ప పాలన అందిస్తున్నామని చాటుకుంటున్నారు. త్వరలోనే రెండు రాష్ట్రాలలో జరుగ బోయే అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కోవాల్సి ఉంది. ఈ ఎన్నికలకు ముందు అయినా బిజెపిని ప్రజలకు చేరువ చేసేలా మోడీ ప్రజలకు చేరువ కావాలి.

# పార్లమెంట్ వద్ద భద్రతా వైఫల్యం



## భద్రతా సిబ్బంద కళ్లుగప్పి గోడదూకిన ఆగంతకుడు

## వెంటనే అప్రమత్తం అయిన పట్టుకున్న సిబ్బంది

**న్యూఢిల్లీ :** పార్లమెంట్‌లోని భద్రతా సిబ్బంది వైఫల్యం మరోసారి బహిర్గతమైంది.ఓ ఆగంతకుడు గోడ దూకి పార్లమెంట్ భవనంలోకి చొరబడ్డాడు. భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై.. అతడిని అదుపులోకి తీసుకుంది. శుక్రవారం ఉదయం ఒక వ్యక్తి రైలు భవనం వైపునున్న చెట్టు ఎక్కి.. కొత్త పార్లమెంట్ భవనంలోని గరుడ గేట్ వద్ద కిందకి దూకి పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించాడు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది చూసి.. అతడిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని పార్లమెంట్ భద్రతా సిబ్బంది కార్యాలయానికి తరలించి.. విచారిస్తున్నారు. పార్లమెంట్ వర్షా కాల సమావేశాలు ముగిసిన ఒక రోజు తర్వాత ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. ఈ సమావేశాలు ఆగస్టు 21వ తేదీన ముగిసిన సంగతి తెలిసిందే. గత ఏడాది సైతం ఈ తరహా ఘటన చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. 20 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి పార్లమెంట్ గోడ దూకి అనెక్స్ భవనం ఆవరణలోకి ప్రవేశించాడు. షార్ట్స్, టీ షర్ట్ ధరించిన ఆ యువకుడిని సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది పట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. అతడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీష్‌గా గుర్తించారు. అతడి వద్ద ఎటువంటి ఆయుధాలు లభ్యం కాలేదు. అయితే అతడి మానసిక పరిస్థితి సరిగ్గా లేదని పోలీసులు తెలిపారు. ఇక రెండేళ్ల క్రితం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న వేళ.. లోక్‌సభలో పబ్లిక్ గ్యాలరీలో కూర్చొన్న ఇద్దరు యువకులు ఆ తర్వాత సభలో దూకి సభ్యులను భయభ్రాంతులకు గురి చేశారు. లోక్‌సభలోని పబ్లిక్ గ్యాలరీ వద్ద కూర్చొన్న ఇద్దరు యువకులు సభలోకి దూకి గందరగోళం సృష్టించారు. రంగుల పొగను వదిలి అందరినీ భయభ్రాంతులకు గురిచేశారు. అదే సమయంలో పార్లమెంట్ వెలుపల కూడా ఇద్దరు వ్యక్తులు ఇదేరకమైన నిరసనను చేపట్టారు. ఈ ఘటన తర్వాత పార్లమెంట్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ఘటన పార్లమెంట్‌లోని భద్రతా వైఫల్యాన్ని బయటపెట్టింది. అనంతరం పార్లమెంట్ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. 2001, డిసెంబర్ 13వ తేదీ పార్లమెంట్‌పై ఉగ్రవాదులు దాడికి యత్నించారు. ఈ అంశంపై చర్చ జరుగుతున్న రోజే.. ఈ ఆగంతకులు సభలోకి ప్రవేశించి గందరగోళం సృష్టించడం గమనార్హం. గతేడాది ఆగస్టులో కూడా ఈతరహా ఉల్లంఘన చోటుచేసుకుంది. ఓ యువకుడు పార్లమెంట్ గోడ దూకి లోపలికి చొరబడేందుకు యత్నించాడు.

## చిన్న పొడమల లో ఇంటెన్సిఫైడ్ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ ఐ ఇసి క్యాంపెయిన్ హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం




**తాడిపత్రి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, అనంతపురము జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ జిల్లా మాస్ ఎడ్యుకేషన్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఇసి క్యాంపెయిన్ మరియు కరపత్రాలు చిన్నపోలమాడ గ్రామంలో లో సచివాలయం లో మరియు గ్రామమం లో హెచ్.ఐ .వి. ఎయిడ్స్ పై అవగాహన నిర్వహించచడం జరిగింది ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి.ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి.ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి.ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలని హెచ్.ఐ.వి.ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, హెచ్.ఐ.వి.ఎయిడ్స్ ఏక్ట్ 2017ఏ ఆర్ టి మందులు, ఏపి ఎస్ ఏ సి ఎస్ యాప్ టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ అవగాహన ఈ కార్యక్రమంలో సచివాలయం పంచాయతీ సెక్రటరీ ఓబుళ రావు, గోవరదన్, లోకేష్, రవి తేజ,ప్రాజెక్టు మేనేజర్ జగన్నత రెడ్డి, విజయలక్ష్మి,ఓ ఆర్ డబ్ల్యూ హామీద,హాజర పాల్గొన్నారు

## తమ్మచెట్ల పల్లి లో జోగివారిపల్లి కాలనీ లో జనసైనికులు జనసేన పల్లెబాట పవనన్న బాట



**మదనపల్లి :**తంబళ్లపల్లి నియోజకవర్గంలోని కురబలకోట మండలం అంగల్లు గ్రామం లోని తుమ్మచెట్ల పల్లి మరియు జోగువారిపల్లి కాలనీ నందు జనసేన పార్టీ శెట్టి రాజేష్ మరియు టీం జనసేన - పల్లెబాటకార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ కురబలకోట మండలం నుండి..శెట్టి రాజేష్,జన్నె అంజి,కాకర్ల సుధీర్, పూల రామచంద్ర, శెట్టి రంగనాథ్, జబీబుల్లా, బండి వినోద్, రుక్కుమన్గథ, బోయపల్లి సురేష్,కోసూరి రెడ్డి శేఖర్,శెట్టి చంద్రశేఖర్, ఉదయ్,పత్తే హరినాథ్ పాల్గొన్నారు. ఈ రెండు పల్లెల్లో ప్రజలు జనసేన టీం కి బ్రహ్మరథం పట్టారు.జనసేన టీం కూడా ప్రజలతో మమేకం ఇయ్యి వాళ్ళ సమస్యలు గురించిచర్చించడంజరిగింది.అధికారులతో మాట్లాడి అన్ని సమస్యలు క్లియర్ చేస్తాము అని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది... జనసేన పార్టీ సిద్ధాంతాలు కి మెచ్చి చాలా మంది పార్టీ లో చేరడం జరిగింది..వాళ్ళకి కండువాలు కప్పి జనసేన పార్టీ లో కి జాయిన్ చేసుకున్నారు...వీళ్ళు చేసిన పల్లె బాట ప్రోగ్రాం వల్లన ప్రజల్లో కూడా ఉత్సాహం వచ్చింది..ప్రజలు వాళ్ళ సమస్యలు విన్నవించుకున్నారు..మా సమస్యలు కూడా పట్టించు కునే వారు ఉన్నారు అని ప్రజలు సంతొషం వ్యక్త చేసారు..

## పుంగనూరుప ఎం సి ఛైర్మెన్ ప్రమాణ స్వీకారానికి తంబళ్ళ పల్లిఇన్చార్జి మరియు కురబలకోట మండల నేతలు హాజరు





**మదనపల్లి :** పుంగనూరు ఏ ఎం సి ఛైర్మెన్ మరియు సింగిల్ విండో ఛైర్మెన్ మరియు డైరెక్టర్స్ ప్రమాణ స్వీకారానికి తంబళ్ల పల్లి నుండి జనసేన పార్టీ ఇన్చార్జి పోతుల సాయినాథ్ మరియు కురబలకోట మండల నేతలు శెట్టి రాజేష్ , కాకర్ల సుధీర్, పూల రామచంద్ర, జాబీబుల్ల, బండి వినోద్, శెట్టి రంగనాథ్, రక్కుమన్గద,కోసూరి రెడ్డి శేఖర్ హాజరు అయ్యారు...ప్రమాణ స్వీకారం తరవాత అక్కడికి వచ్చిన ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ రాం ప్రసాద్ రెడ్డి నీ మరియు హస్తకళల ఛైర్మెన్ పసుపులేటి హరిప్రసాద్ నీ కలిసి సన్మానం చేసి.ప్రస్తుత పరిస్థితుల్లో గురించి చర్చించడం జరిగింది..అదేవిధంగా అందరితో హంద్రీ నీవా కాలువ దగ్గరకు వెళ్లి జలహారతి పాల్గొండం జరిగింది చివరిగా బోయకొండకు గుడికి వెళ్లి పుంగనూరు జనసేన ఇన్చార్జి చిన్న రాయల్ గుడి ఛైర్మెన్ నామినేషన్ లో పాల్గొనడం జరిగింది..

## రంపచోడవరం : నిర్లక్ష్యంగా ఉండే ఉద్యోగాలపై చర్యలు తీసుకుంటాం




**అల్లూరు జిల్లా :** ఆది కర్మ యోగి అభియాన్ వర్క్ షాపు ముగింపు కార్యక్రమం రంపచోడవరం వైటీసీలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఐ టి టి ఏ,పిఓ సింహాచలం మాట్లాడుతూ ఈ పథకం విజయవంతం చేయడానికి ప్రతి ఉద్యోగి సేవా భావంతో పనిచేయాలన్నారు. విలేజ్ విజన్ మ్యాప్ సచివాలయం ఉద్యోగులు, రూపొందించాలని, ఆదేశించారు. నిర్లక్ష్యంగా ఉండే ఉద్యోగులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంపీడీవో విశ్వనాథ్ పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ చేశారు.

## ఆర్డిటి సంస్థ కోసం ఎస్సీ ఎస్టీ పోలి కేక నినాదం



**అనంతపురం.** :ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ విడుదల చేయాలని 22 న ఎన్జీవో హెూమ్ నందు ఎస్సీ ఎస్టీ అఖిల పక్ష కమిటీ పొలికేక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించబడినది. దీనికి సంబంధించి 15 రోజులలోపు రెండు జిల్లా కమిటీ లు, 200 గ్రామాల చొప్పున గ్రామాలలో కరపత్రాలు పంచి ఆర్ డి టి కి నిధుల గురించి కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తేవడానికి 10 వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించాలని, దానికంటే ముందు ముగ్గురు మంత్రులను, ఇద్దరు ఎంపీలను కలిసి వాల్ల టైమ్ ను బట్టి సోమ,మంగళవారాల్లో వారికి వినతి పత్రాలు ఇవ్వాలని, అదేవిధంగా 24 న సత్యసాయి జిల్లాకు సంబంధించి పెనుగొండ లో కూడా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి కమిటీ లు ప్రచారం లోకి వెళ్లి 8/9/25 న ర్యాలీ నిర్వహించాలని మనవి.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్షులు ఎల్లన్న గారు పాల్గొన్న వివిధ ఎస్సీ ఎస్టీ SC/STసంఘాలు, బి సి ఆర్ దాస్, హరి, దాసగనీ కుళ్ళయప్ప, కాంగ్రెస్ శంకర్, ఎమ్మార్పీఎస్ అక్కులప్ప, ఎస్టి చిరంజీవి, రమేష్ నాయక్, చిన్నపెద్దన్న, మడకశిర హనుమంతు వైసిపి రాజగోపాల్ ఎమ్మార్పీఎస్ .కుంటి మద్దిఓబులేసు, సూరి,బడిగిరాజు, రామంజి, శివరమణ,అది,సత్యం,విజయ్,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్షంలో భారత జెండాను రెపరెపలాడిస్తున్న ఇస్రో

**(23 ఆగష్టు "ఇస్రో దినోత్సవం" సందర్భంగా)**

"భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ" లేదా "నేషనల్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్" లేదా "ఇస్రో (ఐఎస్ఆర్ఓ)" అన పేరుతో ఒక ప్రతిష్టాత్మక అంతరిక్ష సంస్థ 1969లో ఏర్పడింది. ఇస్రో ఏర్పడి నేటికి 56 ఏండ్ల విజయవంతమైన అంతరిక్ష యాత్ర జరిగింది. ఐదున్నరా దశాబ్దాలకు పైగా ఇస్రో సాధించిన విజయాలను నెమరు వేసుకోవడంతో పాటు భవిష్యత్తు ప్రయోగాల ప్రణాళికలను తెలుసుకుంటూ ఈ దినోత్సవాలను జరుపుకుంటాం. 1975లో ఇస్రో చేపట్టిన ప్రతిష్టాత్మక "ఆర్యభట్టా" ప్రయోగంగా ద్వారా తొలిసారి భారత ఉపగ్రహం అంతరిక్షంలోకి దూసుకుపోయింది. నాటి ఆర్యభట్టా నుంచి మొదలైన ఇస్రో ప్రయోగ పరంపరలో భాగంగా చంద్రయాన్-3, మంగళ్‌యాన్, ఆదిత్య-ఎల్1 లాంటి పలు ఎన్నో విజయవంతమైన ప్రయోగాలను చేపట్టిన ఇస్రో రానున్న రోజుల్లో మానవ సహిత ఉపగ్రహం ప్రయోగంతో చంద్రుడిపై భారత పాదాలను పెట్టడానికి విశేష కృషి జరుగుతోంది. ఇప్పటి వరకు ఇస్రో చేపట్టిన ప్రధాన ప్రయోగాల్లో మంగళ్‌యాన్, చంద్రయాన్-1 (2008), చంద్రయాన్-2(2019), చంద్రయాన్-3 (2023), ఒకే పిఎస్ఎల్వి-సి37 ప్రయోగంలో 104 ఉపగ్రహాలను కక్షలో చేర్చడం, ఇన్సాట్ వ్యవస్థ అభివృద్ధి, ఆదిత్య-ఎల్1, జిఎస్ఎల్వి లాంటి మరెన్నో మెసైల్స్ ద్వారా ఉపగ్రహాలను నిర్దేశంతో కక్షలోకి చేర్చడంలో సఫలీకృతం కావడం చూసాం.

**ఇస్రో దినోత్సవం-2025 ఇతివృత్తం:** 2025 ఇస్రో దినోత్సవం ఇతివృత్తంగా "సుస్థిర భవితకు అంతరిక్ష ఆవిష్కరణలు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. భారత దేశ అభివృద్ధి మాత్రమే ఏకైక లక్ష్యంగా అప్రతిహత ప్రయాణం చేస్తున్న ఇస్రో ద్వారా ఆధునిక అంతరిక్ష టెక్నాలజీని అన్వేషించి అంతర్జాతీయ అంతరిక్ష సంస్థల సహకార సమన్వయంతో ముందుకు దూసుకుపోతున్నది మనందరికీ గర్వకారణమైన ఇస్రో సంస్థ. ఇస్రో అంతరిక్ష పరిశోధనలతో మానవాళికి అంచనాకు అందనంత ప్రయోజనం కలుగుతోంది. కమ్యూనికేషన్స్, వాతావరణ మార్పులను అంచనా వేయడం, వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడం, టీవీ ప్రసారాలు, స్మార్ట్‌ఫోన్ పునాదులు, ఆన్‌లైన్ అద్భుతాలు, వాతావరణ మార్పులను పసిగట్టడం, టెలీమెడిసిన్, పర్యావరణ పరిరక్షణ, ముందస్తు వాతావరణ వార్తలకు అవకాశం కల్పిస్తూ విపత్తులను ముందస్తు గుర్తించి నష్ట నివారణ చర్యలను చేపట్టడానికి అవకాశం కల్పించడం లాంటి అమూల్య సేవలను అందిస్తున్న ఇస్రో సంస్థను ఎంత కొనియాడినా తక్కువ అవుతుంది. ఇస్రో శాస్త్రజ్ఞులు, వ్యోమగాములు, అంతరిక్ష పరిశోధకుల మేధో శక్తికి హద్దులు లేవు, సాధించని లక్ష్యాలు లేవు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ దినదినం ప్రవర్ధమానంగా ముందడుగు వేస్తున్న ఇస్రో భాద్యులకు శతకోటి వందనాలు. రానున్న రోజుల్లో ఇస్రో మరిన్ని మైలురాళ్లు దాటుతూ సమస్త భారతానికి గర్వకారణంగా నిలుస్తూ, మన జాతీయ జెండాను అంతరిక్షంలో రెపరెపలాడే విధంగా నిలపాలని కోరుకుందాం. ఓటమి ఎరుగని ఇస్రో కలలు సాకారం కావాలని కోరుకుందాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# అంతరిక్ష రంగంలో తనదైన ముద్ర వేసిన భారతం

**(23 ఆగష్టు "జాతీయ అంతరిక్ష దినోత్సవం" సందర్భంగా)**

23 ఆగష్టు 2025 రోజున భారతదేశవ్యాప్తంగా 2వ "జాతీయ అంతరిక్ష దినోత్సవం" లేదా "నేషనల్ స్పేస్ డే" వేడుకలను ఘనంగా నిర్వహిణచుతుంటున్న శుభ సందర్భంగా భారతీయులు అందరూ, ముఖ్యంగా విద్యాలయాల్లో చదువుకుంటున్న విద్యార్థినీవిద్యార్థులు, యువతరం భావించాలి. 23 ఆగష్టు 2023 రోజున భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం అయిన రోజుగా భారత అంతరిక్ష చరిత్రలో లిఖించబడింది. ఆ రోజున విక్రమ్ ల్యాండర్ చంద్రుడి ఉపరితలంపై సురక్షితంగా, సాఫ్ట్ ల్యాండింగ్ కావడం జరిగింది. అంతే కాకుండా ప్రపంచంలోనే తొలిసారి చంద్రుడి దక్షిణ ధృవ ప్రాంతంలో ల్యాండింగ్ కావడం ఒక విశేషంగా చెప్పబడింది. చంద్రమండల దక్షిణ ధ్రువం ప్రాంతంలో ల్యాండ్ అయిన ప్రదేశాన్ని "శివ శక్తి పాయింట్"గా కూడా నామకరణం చేయడం మనకు ఇంకా గుర్తు ఉంది. ఈ విధంగా విజయవంతంగా చంద్రమండలంపై ల్యాండ్ అయిన రోజుకు గుర్తుగా ప్రతి ఏట 23 ఆగష్టున దేశవ్యాప్తంగా "జాతీయ అంతరిక్ష దినోత్సవం జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ముదావహం.

**జాతీయ అంతరిక్ష దినోత్సవం-2025:** జాతీయ అంతరిక్ష దినోత్సవ వేదికగా మన ఇస్రో సాధించిన ఘనకార్యాలను నేటి యువతకు వివరించచడం, భారత అంతరిక్ష టెక్నాలజీలో వస్తున్న పెను ఆఘధునిక మార్పులను ఎక్కువగా పెట్టడం, నేటి యువ తరాన్ని అంతరిక్ష రంగం వైపుకు ఆకర్షించచడం, అంతరిక్ష రంగంలో వస్తున్న టెక్నాలజీ మార్పులను ఆసక్తికరంగా ప్రయోగ పూర్వకంగా వివరించడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడం ఉచితంగా ఉంటుంది. భారతీయ యువతను 'స్టెమ్' కోర్సుల వైపు ఆకర్షించడానికి "స్పేస్ ఆన్ వీల్స్", "స్పేస్ ట్యూటర్స్"లను వినియోగించడం, అంతరిక్ష ఆవిష్కరణ గూర్చి విడమర్చి తెలుపడం, జాతీయ అభివృద్ధితో పాటు సమైక్యతను సాధించడం, విద్యాలయాల్లో అంతరిక్ష అంశాల్లో పలు పోటీలను నిర్వహించడం లాంటివి నిర్వహించాలి.

**జాతీయ అంతరిక్ష దినోత్సవం-2025 ఇతివృత్తం:** 2025 జాతీయ అంతరిక్ష దినోత్సవ ఇతివృత్తంగా "ఆర్యభట్టా నుంచి గగన్‌యాన్ వరకు : పురాతన పరిజ్ఞానం నుంచి అనంత అవకాశాలు" అనబడే అంశాన్ని తీసుకొని వివరించడం కొనసాగుతున్నది. సాంప్రదాయ ఖగోళ శాస్త్రంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేస్తూ ముందుకు సాగడం ముఖ్యమని కూడా అవగాహన కల్పించడం జరుగుతోంది. అంతరిక్ష శాస్త్రం పట్ల యువత దృష్టిని ఆకర్షిస్తూ, వారిని అంతరిక్ష కోర్సుల వైపు మరల్చడం అనే ప్రధాన ఉద్దేశంతో పలు కార్యక్రమాలను పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించడం నేటి అవసరంగా భావించాలి. ఇస్రో శాస్త్రవేత్తలతో ముఖాముఖి, ప్లానిటోరియం సందర్శనం, శాస్త్రజ్ఞులతో ప్రసంగాలు, అంతరిక్ష అంశాల్లో పోటీలు, శుభాంశ్ శుక్లా లాంటి వ్యోమగాములతో ప్రసంగాలు లాంటివని ఏర్పాటు చేయడం వల్ల మంచి ఆశించిన ఫలితాలు సిద్ధిస్తాయని నమ్మాలి.మన ప్రతిష్టాత్మక ఇస్రో విభాగం మన జాతి గౌరవవేతనం చిహ్నంగా ప్రస్తుతించాలి. భారత అంతరిక్ష పరిశోధనలతో మానవాళికి ఎనలేని ప్రయోజనాలు ఒనగూరుతాయని తెలుసుకోవాలి. కమ్యూనికేషన్స్, వాతావరణ మార్పులు, విపత్తుల ముందస్తు అంచనాలు, టెలివిజన్ ప్రసారాలు, వ్యవసాయరంగ ప్రయోజనాలు, విపత్తు నివారణ చర్యలకు ఉపక్రమించడం, దేశ ఆర్థికాభివృద్ధి, జీవన ప్రమాణాలు పెరగడం, స్మార్ట్‌ఫోన్,/ఆన్‌లైన్ లాంటి అనువర్తనాలను కలిగిస్తున్న ఇస్రో సేవలకు కృతజ్ఞతలు తెలియజేద్దాం, అంతరిక్ష శాస్త్రవేత్తలకు సలాం కొడదాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# ప్రపంచ బానిసత్వ కేంద్రంగా భారత్ నిలుస్తున్నదా !

**(23 ఆగష్టు "అంతర్జాతీయ బానిసత్వ వ్యాపార స్మరణ, బానిసత్వ నిర్మూలన దినం" సందర్భంగా)**

మనిషిని మనిషిగా చూడడగలగడం మానవత్వం. మనిషిని జంతువు కన్న హీనంగా చూడడం రాక్షసత్వం. బానిసత్వ దురాచారం నేటికీ విశ్వాన్ని కుదిపేస్తున్నది. సాంకేతికతతో పాటు కాలానుగుణంగా బానిసత్వ రూపాలు మారుతున్నాయి. ప్రపంచ దేశాలు బానిసత్వాన్ని రద్దు చేసినప్పటికీ, ఈ రాక్షస దురాచారం కొనసాగుతూనే ఉన్నది. చట్టాల్లో లొసుగులు వెతికి పేదల శ్రమను దోపిడీ చేస్తున్న యాజమాన్యాల వికృత క్రీడ నిరాటకంగా సాగుతోంది. పేదల బతుకులు చీకట్లోనే గాల్లో కలుస్తున్నాయి. వారి జీవితాలను డిజిటల్ వెలుగులు తాకడం లేదు. నేడు వెట్టిచీకిరీ కొంత వరకు తగ్గినా, ఇటుక బట్టీల్లో మాడుతున్న బానిస బాలలు ఎందరో. కడు పేదరికమే వారికి శాపంగా మారుతున్నది. యాజమాన్యాలకు పేదరికం ఓ వికృత అవకాశంగా కనిపిస్తున్నది.

**అంతర్జాతీయ బానిసత్వ స్మరణ, నిర్మూలన దినం-2025:** శారీరక మానసిక స్వేచ్ఛకు దూరంగా యజమాని బెదిరింపులకు భయపడి గొడ్డు కన్న హీనంగా చారికీ చేస్తూ, అర్థాకలితో గడుపుతూ, పిల్లల్ని సహితం చారికీ దురాచార విషవలయంలోకి దించుతూ, పశువుల కన్న హీనంగా బతుకులు గడపడాన్ని బానిసత్వం లేదా వెట్టిచాకిరీ అని ప్రపంచ బానిసత్వ సూచిక నిర్వచిస్తున్నది. ఒకరి శ్రమ ఫలితాన్ని నిర్దాక్షిణ్యంగా మరొకరు అనుభవించడమే బానిసత్వం. ఇలాంటి హేయమైన బానిసత్వ దురాచారాన్ని నిర్మూలింం, భానిస నరక కూపంలో మగ్గుతున్న పేదలను బయటకు లాగడం, బానిసత్వ చట్టాలను కచ్చితంగా అమలు చేయడం లాంటి అంశాలను చర్చించడానికి 1998 నుంచి ప్రతి ఏట 23 ఆగష్టు రోజున "అంతర్జాతీయ బానిసత్వ స్మరణ, నిర్మూలన దినం" పాటించనట ఆనవాయితీగా మారింది. 2025 అంతర్జాతీయ బానిసత్వ స్మరణ, నిర్మూలన దినం ఇతివృత్తంగా "గతాన్ని గుర్తించడం : వర్తమానాన్ని సవరించడం :భవిష్యత్తులో గౌరవం, న్యాయాలను అందించడం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. 23 ఆగష్టు 1791 రోజున హైతీ నగరంలో జరిగిన బానిసత్వ వ్యతిరేక నిరసనకు గుర్తుగా ఈ దినం పాటించుటకు ఐరాస తీర్మానించడం హర్షదాయకం.

**భారత్‌లో బానిసత్వ దురాచారం:** ప్రపంచవ్యాప్తంగా 4.58 కోట్ల పేదలు బానిసలుగా బతుకులు ఈడుస్తున్నారు. వీరిలో అధిక శాతం, అనగా 1.80 కోట్ల మంది బానిసలు భారతంలోనే ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికి తోడుగా భారత్‌లో దాదాపు 27 కోట్ల ప్రజలు పేదరికం కోరల్లో చిక్కి ఆకలి కేకలతో కాలం గడుపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 25 మిలియన్ల నిర్బంధ కార్మికులు, 16 మిలియన్ల గృహ చాకిరీ చేస్తున్న ప్రజలు, 4.8 మిలియన్ల లైంగిక దోపిడీదారులు, 15 మిలియన్ల బలవంతపు పెళ్ళిళ్ళు చేసుకన్న వారు ఉన్నట్లు అంచనా. అవిద్య, నిరక్షరాస్యత, అధిక జనాభా, పేదరికం లాంటి సవాళ్లు ఎదుర్కొంటున్న భారత్ నేడు ప్రపంచ బానిసత్వ కేంద్రంగా నిలవడం విచారకరం. సాంప్రదాయ బానిసత్వం తగ్గినప్పటికీ, ఆధునిక భానిసత్వ రూపాలు రెచ్చి పోతున్నాయి. ఇటుక బట్టీల్లో బాల్యం పొగసూరడం, గనుల్లో వెట్టిచాకిరీ వెర్రితలలు వేయడం, బలవంతపు వివాహాలు లేదా వ్యభిచార చీకటి క్రీడలు, మందు గుండు సామాగ్రి పరిశ్రమలు, దీపావళి బాణాసంచా తయారీ కేంద్రాలు, కొన్ని దేశాల్లో సాయుధ దళాల్లో కూడా బాలల్ని చేర్చుకోవడం, క్వారీలు, మిల్లులు, పట్టు పరిశ్రమ, అగ్గి పెట్టెల తయారీ, మానవ అక్రమ రవాణా, అప్పులతో జీవితాలను తాకట్టు పెట్టడం, భవన నిర్మాణ రంగం, మత్స్య పరిశ్రమ, ఇంట్లో అంట్లు తోమడం/బట్టలు ఉతకడం /గృహాన్ని శుభ్రం చేయడం/కాళ్లు పట్టడం/లైంగిక వేధింపులను గురి చేయడం, చిన్నారులను భిక్షాటన ఊబిలోకి దించడం, వ్యవసాయం లేదా వ్యవసాయ అనుబంధ రంగాలు లాంటివని మహిళలను లేదా బాలలను బానిసత్వ ఊబిలోకి నెట్టడం ఆధునిక బానిసత్వ రూపాలుగా తెర ముందటనే నడుస్తున్నాయి.

**ఆధునిక బానిసత్వ రూపాలు- వివిధ కారణాలు:** బాల, అసంఘటిత కార్మికులుగా వెట్టిచాకిరీ వికృత క్రీడ కొనసాగడం బాధాకరం. ప్రపంచ బానిసల్లో దాదాపు 76 శాతం వరకు భారత్‌తో పాటు 10 పేదరిక దేశాల్లోనే ఉన్నట్లు తేల్చారు. ప్రపంచ స్థాయిలో అధిక బానిసలు ఉన్న దేశాల్లో ప్రథమ స్థానం, జానాభా-బానిసల నిష్పత్తిలో 4న స్థానంలో భారత్ ఉన్నది. ఆర్థిక అసమానతలు, పేదరికం, అవిద్య, జనాభా విస్ఫోటనం, నిరుద్యోగం లాంటివి బానిసత్వ దురాచారానికి ఆజ్యం పోస్తున్నాయి. వీటికి తోడుగా పిల్లల్ని కిడ్నాప్ చేయడం, పిల్లలను విక్రయించడం, కుల వ్యవస్థ లొసుగులు, రుణభారం, బాలికలను అక్రమ రవాణా చేసి వ్యభిచార వృత్తిలోకి తోయడం, ఉపాధి వలసలు, టచట్టం లొసుగులు కూడా బానిసత్వం కొనసాగడానికి కారణాలుగా నిలుస్తున్నాయి. యాజమాన్యాల శ్రమ దోపిడీ దురాలోచనలు, వ్యవస్థీకృత లోపాలు, ప్రభుత్వ వ్యవస్థలో చిత్తశుద్ధి లోపాలు, చట్టాల్లో బొక్కలు లెక్కించడం, చట్టాల పట్ల అవగాహనలేమి లాంటివి బానిసత్వాన్ని పెంచి పోషిస్తున్నాయి.పేదలకు ఆర్థిక గొడుగులు పట్టడం, చట్టాల అమలులో కఠినత్వం ప్రదర్శించడం, చట్టాల పట్ల బాధితులకు అవగాహన కల్పించడం, కనీస వేతన చట్టాలను అమలు చేయడం, వెట్టినా రుణాలను రద్దు చేయడం, వెట్టి విముక్తులకు ఆసరాగా నిలవడం, బాలలకు విద్య అందించడం, వైద్య సౌకర్యాలను కల్పించడం లాంటివి నిరంతరం కొనసాగాలి. అర్హులైన నిరు పేదలకు కూడు, గూడు, గుడ్డ లాంటి కనీస అవసరాలను తీర్చడం ప్రభుత్వాల కర్తవ్యం. మనిషిని మనిషిగా చూడగలిగే సమసమాజ స్థాపన జరగాలని, మానవత్వ కత్తితో బానిసత్వ చీడపీడలను నరికేద్దాం. బానిసత్వం లేని భారతాన్ని నిర్మించుకుందాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# యువతరాన్ని డ్రగ్స్ నుంచి కాపాడండి

**ఏలూరు జిల్లా :** బాబు జగజ్జీవన్ రావు విగ్రహానికి వినతి పత్రం అందిస్తున్న డివైఎఫ్ఐ బృందం




జంగారెడ్డిగూడెం, ఆగస్టు 22:- జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని, యువతరాన్ని కాపాడాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి సూర్యకిరణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు జంగారెడ్డిగూడెం బాబు జగజీవన్ రావ్ విగ్రహానికి డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది.
ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జి సూర్యకిరణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న డ్రగ్స్ మాఫియాను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. యువతరం డ్రగ్స్ కు బానిసలు అవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం డ్రగ్స్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే డ్రగ్స్ కు ఎడిట్ అయ్యి యువతరం వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని దీనిపై ప్రభుత్వం అధికార యంత్రాంగం చర్యలు చేపట్టడంతో పాటు అవగాహన కల్పించాలని కోరారు. నేడు డ్రగ్స్ కారణం వల్ల యువకులు అనేక సమస్యలు తెచ్చుకుంటున్నారని అలాగే కుటుంబ కలహాలు గొడవలకు లోనయ్యి తమ జీవితాలను రోడ్డుపాలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతాలలో డ్రగ్స్ పెరగడంతో కుటుంబ గొడవలు అనేక గ పెరగడం, అవి హత్యలకు దారి తీసే విధంగా ఉండడం చాలా బాధాకరమన్నారు. నేడు పత్రికా ప్రకటనలో చూస్తున్నామని తెలిపారు.యువత ఉధృతంగా డ్రగ్స్ లోనవుతున్న యువకులని సక్రమంగా సరిదిద్దె విదంగా డివైఎఫ్ ఐ కృషి చేస్తుంది అన్నారు. డ్రగ్స్అరికట్టేందుకు అధికార యంత్రాంగంతో పాటు తల్లిదండ్రులు వారి పిల్లల నడవడిక వాళ్ల లోన్ అవుతున్న దురలవాటులను అరికట్టే విధంగా చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో, జిల్లా కమిటీ సభ్యులు ఉదయ్, పి పోతురాజు, డి నాగరాజు, వీర్రాజు, వెంకట సుబ్బారావు, సీతారాములు బి నాని ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# AP: ఈనెల 25 నుంచి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**అల్లూరు జిల్లా :**ఏపీ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన స్మార్ట్ రేషన్ కార్డుల ప్రింటింగ్ కార్యాలయం నుంచి మండలాలకు చేరాయి. ఈనెల 25 నుంచి కార్డులు పంపిణీ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. 31,వరకు రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది లక్షల మందికి రేషన్ కార్డులు అందజేయనున్నారు. దీనిపై కార్డుదారు ఫోటో, కుటుంబ సభ్యుల వివరాలు ఉంటాయి. కొత్తగా స్మార్ట్ ఈ- పోస్ మెషిన్లను అందుబాటులో తీసుకురానున్నారు

# మెగాస్టార్ 157 వ టైటిల్ ఇదే.......

**అల్లూరి జిల్లా :** ఆగస్టు 22 మెగాస్టార్ చిరంజీవి బర్త్డే సందర్భంగా అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న, మెగాస్టార్ 157వ చిత్రం నుంచి అప్డేట్ వచ్చింది. ఈ చిత్ర టైటిల్ రివిల్ చేస్తూ గ్రిప్స్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. ఈ మూవీ పేరు "మన శంకర్ వరప్రసాద్ గారు" అనే టైటిల్ని ఫిక్స్ చేశారు. గ్రిప్స్ బాసు లుక్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. కాగా ఈ సినిమా వచ్చే సంక్రాంతికి రిలీజ్ కానుంది. ఈ చిత్రం ఆయన పేరు మీద టైటిల్ పెట్టడం బాగుందని ఫ్యాన్స్ ఆనందపడటం జరుగుతుందన్నారు.




# చింతలపూడి సబ్ జైలు పరిశీలించిన జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ మధుబాబు



**ఏలూరు జిల్లా:**చింతలపూడి మండల న్యాయ సేవ కమిటీ చైర్మన్ కం జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ మధు బాబు గారు శుక్రవారం కరగరాన్ని పర్యవేక్షించి నింది తుల కేసు వివరాలు వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు మంచినీటి సౌకర్యాలు అనారోగ్యంగా ఉన్నవారికి అందించే వైద్య సదుపాయాలు తదితర విషయాలు ముద్దాయిలను అడిగి తెలుసుకున్నారు ఉచిత న్యాయ సలహాలు జైలు ముద్దాయిలకు అందించిన సహాయంపై ఆరా తీశారు అందరూ బాధ్యతగా పనిచేయాలని ఈ సందర్భంగా అన్నారు వంటశాల స్టోర్ రూము లను తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో ఉపకారాగారా పర్యవేక్షణాధికారి కృపానందం గారు జైలు సిబ్బంది ప్యానల్ లాయర్ జి విజయ రావు పి ఎల్ వి బి నాగార్జునసాగర్ పాల్గొన్నారు

# పొట్ట దగ్గరి కొవ్వుతో ఇబ్బందులు పడుతున్నారా..? అయితే ఈ చిట్కాలను పాటించండి..!



పొట్ట దగ్గరి కొవ్వు అనేది ప్రస్తుతం చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. చాలా మంది సన్నగానే ఉంటారు. కానీ పొట్ట దగ్గర కొవ్వు మాత్రం అధికంగా ఉంటుంది. దీనికి అనేక కారణాలు ఉంటాయి. జన్యువుల ప్రభావం, థైరాయిడ్ సమస్య ఉండడం, ఒకే దగ్గర ఎక్కువ సమయం పాటు కూర్చుని చేయకపోవడం, శారీరక శ్రమ చేయకపోవడం, జంక్ ఫుడ్ ను అధికంగా తినడం, మాంసాహారాన్ని అధికంగా తినడం, మద్యం అధికంగా సేవించడం వంటి పలు కారణాల వల్ల చాలా మందికి పొట్ట దగ్గర కొవ్వు పేరుకుపోతుంది. దీన్ని తగ్గించుకునేందుకు నానా తంటాలు పడుతుంటారు. అయితే ఇప్పుడు చెప్పబోయే కొన్ని చిట్కాలను పాటిస్తూ ఆహారంలో మార్పులు చేసుకుంటే పొట్ట దగ్గరి కొవ్వును చాలా సులభంగా కరిగించుకోవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.ఫైబర్ ఆహారాలు..ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తింటుంటే కొవ్వు సులభంగా కరిగిపోతుంది. ఫైబర్ వల్ల ఆహారాన్ని తక్కువగా తింటారు. కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీంతో ఆహారం తక్కువగా లోపలికి చేరుతుంది. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఫైబర్ ఎక్కువగా ఆకుకూరలు, తాజా పండ్లు, నట్స్, విత్తనాలు, పప్పు దినుసులు వంటి వాటిల్లో లభిస్తుంది. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే పొట్ట దగ్గరి కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. రోజుకు 2 కప్పుల గ్రీన్ టీని చక్కెర లేకుండా తాగాలి. తేనె కూడా అందులో కలపకూడదు. గ్రీన్ టీలో ఈజీసీజీ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది మెటబాలిజంను పెంచుతుంది. క్యాలరీలు త్వరగా ఖర్చయ్యేలా చేస్తుంది. దీంతో కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. గ్రీన్ టీని రోజుకు 2 కప్పులకు మించి తాగకూడదు.నట్స్, విత్తనాలు..బాదంపప్పులు, వాల్ నట్స్, చియా విత్తనాలు, అవిసె గింజలను ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో పాలీ అన్‌శాచురేటెడ్, మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. అందువల్ల ఆయా గింజలు లేదా విత్తనాలను రోజూ నీటిలో నానబెట్టి తింటుంటే ఆకలి నియంత్రణలో ఉంటుంది. అధికంగా ఆహారం తినకుండా చూసుకోవచ్చు. దీంతో పొట్ట దగ్గరి కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. ఓట్స్‌ను రోజు వారి ఆహారంలో భాగం చేసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. వీటిల్లో ఉండే ఫైబర్ వల్ల పొట్ట దగ్గరి కొవ్వు సులభంగా కరిగిపోతుంది. అలాగే యాపిల్ పండ్లను కూడా రోజూ తినాలి. మొలకలు, క్యారెట్లను ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా బరువును తగ్గిచుకోవచ్చు. నడుము సన్నగా నాజూగ్గా తయారవుతుంది.బ్రౌన్ రైస్..మీరు రోజూ తినే తెల్ల అన్నానికి బదులుగా బ్రౌన్ రైస్‌ను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఇది ఫైబర్‌ను అందిస్తుంది. దీని వల్ల కాస్త తిన్నా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆహారం తక్కువగా తింటారు. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అలాగే పసుపు నీళ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తాగుతున్నా కూడా ఫలితం ఉంటుంది. పసుపులో ఉండే కర్‌క్యుమిన్ బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. భోజనానికి ముందు 1 టీస్పూన్ అల్లం రసాన్ని సేవిస్తుండాలి. మిరియాలను ఆహారంలో భాగం చేసుకోవాలి. మిరియాల పొడిని తేనెతో కలిపి రోజుకు 2 పూటలా తింటున్నా ఫలితం ఉంటుంది. ఈ చిట్కాలను పాటించడంతోపాటు ఒత్తిడిని తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. ఒత్తిడి వల్ల కూడా ఆహారం అధికంగా తింటారు. ఇది బరువు పెంచేలా చేస్తుంది. కనుక ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. అలాగే రోజుకు కనీసం 30 నిమిషాల పాటు అయినా వాకింగ్ చేస్తుండాలి. దీని వల్ల పొట్ట దగ్గరి కొవ్వు కరిగిపోతుంది. అధిక బరువు తగ్గుతారు.

# తోపు చేసిన పాపానికి ప్రజలు ఐదేళ్ల పాటు నరకం చూశారు 3నెలల్లో అనంతపురం - తగరకుంట రోడ్డు పనులు పూర్తి చేస్తాం పరిటాల సునీత

**అనంతపురం :** అనంతపురం తగరకుంట రోడ్లు గత ఐదు సంవత్సరాలుగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చేసిన పాపానికి చాలా అధ్వానంగా తయారయ్యాయని రోడ్డు పనుల పరిశీలనలో ఎమ్మెల్యే సునీత ఆదేశాలతో పనులు వేగవంతంచేశారు అధికారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూతాను తోపుగా చెప్పుకునే మాజీ ఎమ్మెల్యే నిర్వాకంతో ఐదేళ్లుగా అనంతపురం తగరకుంట మార్గంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని 3నెలల్లో రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తి చేసి దీనికి విముక్తి కలిగిస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం నుంచి తగరకుంట మార్గంలో జరుగుతున్న రోడ్డు పనులను భోగినేపల్లి సమీపంలో ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతపురం నుంచి తగరకుంట రోడ్డులో బి.యాలేరు గ్రామ సమీపంలో 14.2 కిలోమీటర్లు నుంచి 39కిలోమీటర్లు వరకు రోడ్డు పూర్తిగా



దెబ్బతింది. సుమారు 25కిలోమీటర్లు రోడ్డు నిర్మాణానికి 2021లో ప్రారంభించి 2023లో పూర్తి చేసేవిధంగా పనులు చేపట్టాల్సి ఉంది. కానీ అప్పటి ఎమ్మెల్యే తోపు ప్రకాష్ రెడ్డితో పాటు ఆయన సోదరులు కమీషన్ల కోసం కాంట్రాక్టర్లను బెదిరించడంతో వారు పనులు చేయలేదు. దీంతో గత ఐదేళ్ల ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాత్రి వేళల్లో ప్రమాదాలు కూడా జరిగాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే సునీత ఈనెల 20వ తేదిలోగా పనులు ప్రారంభించాలని అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ నేపథ్యంలో 2 రోజుల క్రితం పనులు ప్రారంభమయ్యాయి.శుక్రవారం ఈ పనులను ఎమ్మెల్యే సునీత అధికారులతో కలసి పరిశీలించారు. రోడ్డు నిర్మాణం నాణ్యతగా ఉండాలని. అలాగే త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్లలో తోపు సోదరుల నిర్వాకానికి ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారన్నారు. ఈ మార్గంలో వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి ఉండేదన్నారు. ఇక్కడే కాకుండా ఇంకా చాలా చోట్ల కమీషన్ల కోసం పనులు అడ్డుకున్నారన్నారు. మూడు నెలల్లో ఈ పనులు పూర్తి చేస్తామని.ఇక నుంచి ప్రజలకు ఇబ్బందులు ఉండవని ఆమె తెలిపారు

# కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ అత్యవసరం ఎమ్మెల్యే అమిలినేని

**అనంతపురం :** మున్సిపాలిటీ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడటం కోసమే పని చేస్తున్నామని మాస్టర్ ప్లాన్ ఒక్క సారి అమలు అయితే 20 ఏళ్ళు మార్చడానికి కుదరదని గతంలో వైసీపీ నాయకులు అరాచక పాలనతో ఎక్కడ పడితే అక్కడ భూములు ఆక్రమించుకున్నారని ఎమ్మెల్యే అమిలినేని దుయ్యబట్టారు గత ఐదేళ్లలో వైసీపీ నాయకులు అరాచక పాలనతో కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో ఎక్కడపడితే అక్కడ భూములను కబ్జాలు, ఆక్రమణలు చేయడమే కాకుండా ఒక్కో స్థలాన్ని ఇద్దరికీ, ముగ్గురికి అమ్ముకున్నారని అలాంటి వారిని దూరంగా పెట్టాల్సిన బాధ్యత మనందరిపైన ఉంటుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అభివృద్ధి 2047ను దృష్టిలో ఉంచుకుని మాస్టర్ ప్లాన్ పై సలహాలు, సూచనలు తెలుసుకునేందుకు నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొని మాట్లాడుతూ కబ్జాలు, ఆక్రమణలు చేసే వారిపై దృష్టిలో పెట్టుకుని వారిని అడ్డుకోవాలనిపట్టణ అభివృద్ధికి ఎవరు ఎలాంటి సూచనలు అయిన చేయవచ్చని, కళ్యాణదుర్గం పట్టణంలో క్రీడా మైదానం కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి



నిధులు తీసుకువచ్చి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని, 184 కోట్లతో పట్టణానికి శాశ్వత తాగునీటి పరిష్కారం చేస్తామని, పట్టణంలో ఇంటర్నల్ రహదారులతో పాటు ప్రధాన రహదారులు, ఔటర్ రింగ్ రోడ్డులు ఏర్పాటు అవసరముందని, 2047 దృష్టిలో పెట్టుకుని పట్టణ ప్రణాళికలు తయారు చేస్తుస్తున్నామని, 2012లో మున్సిపాలిటీగా మారిన అప్పటి పంచాయతీ రోడ్డులే నేటికీ వాటినే వినియోగిస్తున్నామని, వైసీపీ నాయకులు ఐదేళ్లు పట్టించుకోకుండా ఎన్నికల ముందు సీసీ రోడ్లు అడ్డదిడ్డంగా వేసి వదిలేశారని, వరదలు వచ్చినప్పుడు సంబంధిత అధికారులను పిలిచి మాట్లాడితే డ్రైనేజీ వేయాల్సిందని కానీ అక్రమణలు కారణంగా వేయలేదని చెప్పారన్నారు, వ్యాపారస్థులను పిలిచి మాట్లాడితే స్వచ్ఛందంగా ఒప్పుకుని నేడు డ్రైనేజి పనులు ముగింపు దశకు వచ్చాయన్నారు..అనేక రోడ్లు లేవు ఇదే విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్ళామని.పురపాలక సంఘం మాస్టర్ ప్లాన్ పై ఎలాంటి అపోహలు ఉండకూడదని అందరిని పిలిచి వారి అభిప్రాయాలు తీసుకున్నారన్నారు.శ్రీరామిరెడ్డి కార్మికులకు రెండేళ్ల జీతాలు మా ప్రభుత్వం వచ్చాక 25 కోట్లు అందించాం..కేవలం వైసీపీ కాంట్రాక్టర్ కార్మికులను రెచ్చగొట్టి రెండు నెలలు ధర్నాలు చేయించారు.ఇక ముందు అలాంటి ఇబ్బంది లేకుండా 182 కోట్లతో ఇంటింటికి కుళాయి వేయించి ప్రతి రోజు నీళ్లు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేకంగా కేటాయించారు.ముందు చూపుతో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరో 20 ఏళ్ల పాటు కొనసాగేలా చూడాల్సిన బాధ్యత అందరిదన్నారు..

# రైతులకు ఈ క్రాప్ ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ వచ్చేలా చూడండి బండారు శ్రావణి కి కుందు శ్రీనివాసరెడ్డి వినతి పత్రం

**అనంతపురం :**బీజేపీ శింగనమల నియోజ కవర్గం భారతీయ జనతా పార్టీ సింగనమల అసెంబ్లీ, అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో శింగనమల నియోజకవర్గం ఎంఎల్ఏ బండారు శ్రావణి శ్రీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.సింగనమల నియోజకవర్గంలో వర్షాబా పరిస్థితిల వలన ఖరీఫ్ పంట కొంతమంది రైతులు వేశారు .కొంతమంది రైతులు పంట వేయలేదు.వేసిన రైతులకు ఈక్రాఫ్ బుకింగ్ చేస్తున్నారు. ఈ క్రాఫ్ బుకింగ్ చేసిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ మరియు ఇన్సూరెన్సు వచ్చేలా కృషి చేయాలని మరియు పంట వేయని రైతులు, ఇప్పుడు వర్షాలు పడ్డాయి కావున, ఆ రైతులకు ఎరువులు, మందులు, విత్తనాలు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని, అధికారులకు సూచించాలని మరియు నార్పల మండలంలో ఒక పి హెచ్ సి(ప్రైమర్ హెల్త్



కేర్) సెంటర్ మాత్రమే ఉన్నది. నార్పల మండలంలో దాదాపు 50 వేల జనాభా ఉంటుంది.కావున ఈ జనాభాను దృష్టిలో ఉంచుకొని, ఇంకొక PHC సెంటర్ ని ఏర్పాటు చేయాలని మరియు పుట్లూరు మండల కేంద్రంలో హై స్కూల్, మోడల్ స్కూల్, గాంధీ కస్తూర్బా స్కూళ్లలో కనీసం 1000 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు వారిలో 200 మంది పైగా పల్లెకు పోయేవారు ఉన్నారు. కావున బస్సు నిలిపే స్థలంలో బస్సు సెంటర్ చాలా చిన్నదిగా ఉన్నది. అక్కడ ఒక బస్టాండ్ గాని, ఒక బస్ షెల్టర్ గాని నిర్మించాలని సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి భారతీయ జనతా పార్టీ నాయకులు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లోమడ రాము,ముప్పగొని స్వరూప్, రామ్ శేఖర్ రెడ్డిమరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాన్య మహిళల్ని నమ్మి బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయి ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషి ఫలితమే పరిటాల సునీత

**అనంతపురం :**స్త్రీ నిధి రుణాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమాట్లాడుతూ కనగాన పల్లి మండలంలో 513మందికి 4.46కోట్ల రుణాలు అందజే శారు రుణం తీసుకున్న ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు సామాన్య మహిళలను నమ్మి బ్యాంకులు కోట్ల రూపాయలు నిధులు ఇస్తున్నాయంటే.అది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన కృషి ఫలితమేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండల కేంద్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆమె స్త్రీ నిధి రుణాలు అందజేశారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు మహిళలు ఘన స్వాగతం పలికారు. ఒక పండుగ వాతావరణంలో ఈ రుణాల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏతో పాటు వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కనగానపల్లి మండలంలోని 513మంది స్వయం సహాయ సంఘాల సభ్యులకు రూ.4.46కోట్ల రుణాలకు సంబంధించిన మెగా చెక్కును ఎమ్మెల్యే సునీత మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళను.తమ కాళ్ల మీద తాము నిలబడటమే







కాకుండా కుటుంబాల్ని పోషించే స్థాయికి తీసుకొచ్చింది ముఖ్యమంత్రి చంద్రబాబేనన్నారు. ఆ రోజు ఆయన డ్వాక్రా సంఘాలను తీసుకుని రాకపోతే.మహిళల పరిస్థితి వేరేలా ఉండేదన్నారు.ఈ రోజు మహిళలు స్వయంగా వ్యాపారంతో పాటు ఇతర వాటిలో రాణిస్తున్నారన్నారని ఎవరికైనా బ్యాంకులు రుణాలు ఇవ్వాలంటే అంత తొందరగా నమ్మరని.కానీ డ్వాక్రా సంఘాలకు ఏమాత్రం ఆలోచించకుండా కోట్ల రూపాయలు రుణాలు ఇస్తున్నారన్నారు. ప్రస్తుతం రుణం తీసుకున్న ప్రతి మహిళ దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతే కాకుండా క్రమం తప్పకుండా చెల్లించాలన్నారు. గ్రూపులు ఎక్కడా.ఢీ ఫాల్ట్.లోపడకుండాచూసుకోవాలన్నారుఇప్పుడు 4.46కోట్ల రుణాలు తీసుకున్నారని.ఇది 20కోట్లకు చేరేలా మహిళలు రాణించాలన్నారు. మహిళల కోసం ఈ ప్రభుత్వం ఎన్నో చేస్తోందని.ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా తల్లికి వందనం, ఉచితంగా గ్యాస్ సిలిండర్లు వంటివి అందిస్తున్నామన్నారు. తాజాగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కూడా కల్పించారన్నారు. దీనిపై ప్రతి మహిళ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. త్వరలోనే ఆడబిడ్డ నిధి పథకం కూడా అమలవుతుందని.ఇందుకు సంబంధించిన సర్వే కూడా జరుగుతోందన్నారు. అలాగే 50ఏళ్లకే పింఛన్ ఇచ్చే పథకం కూడా అమలు చేస్తారని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. అనంతరం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో వివిధ సమస్యల పరిష్కారంపై అధికారులు నాయకులతో సమావేశమయ్యారు.

# పిల్లలకు మానసిక శారీరక దృఢత్వం చాలా అవసరం అంటున్న TDP నాయకులు రాజా గౌడ్



**ఆదోని డివిజన్ ప్రతినిధి:**హొళగుంద మండలం గజ్జెహల్లి గ్రామ లో అంబేద్కర్ యువత అద్వర్యంలో TDP నాయకులు శ్రీ రాజాగౌడ్ మరియూ గ్రామ సర్పంచ్ తనయుడు గిరిమల్ల మండల కన్వినర్ డాక్టర్ తిప్పయ్య ,నబీరసూల్ ,పూజారి రామలింగ ,సీనియర్ నాయకులు డిసి బజ్జన్న,డీలర్ పంపా నాగిరెడ్డి, కె యాత్రిస్వామి,స్కూల్ చైర్మన్ శేషప్ప ,mrps గ్రామ అధ్యక్షులు పైగేరి రంగప్ప, పైగేరి పర్సప్ప,గంటేల బసిలింగ ,పైగేరి నాగప్ప యేసప్ప,సుగురు మౌనేష్ ,బాదినెహాలు రామలింగ, ఉమేష్, శంకరయ్య శెట్టి సహకారం తో school పిల్లల కోసం గ్రామ ప్రజల మరియు గ్రామ పెద్దలు సమక్షం లో భారీగ ఏర్పాటు చేసుకున్న క్రికెట్ నెట్ ను దళిత యువకులు గనంగా ప్రారంభోత్సవం చేసారు.ఈ కార్యక్రమంలో దళిత యువకులు మాట్లాడుతు ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామంలో ఉన్నా స్కూల్ లో 700కు పైగా పిల్లలు చదువుతున్నారు. కాని వాళ్ళు ఆటలు ఆడుకోవడనికీ ఎటువంటీ play ground లెధు.అందువల్ల పిల్లలు ఆటలకు చాల దూరమవుతున్నారు కబట్టి క్రికెట్ నెట్ ఏర్పాటు చేసి పిల్లలాను మొబైల్ ఫోన్ నుండీ , చెడు వేషనాలు, శరీరక ,మానసిక ఇబ్బందుల నుండి దురామవుతరనే ఉద్దేశ్యంతో ఈ క్రికెట్ నెట్ ఏర్పాటు చేసామని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ముక్య అతిధులుగా స్కూల్ హెడ్ మాస్టర్ నరసింహ రెడ్డి, శ్రావణి, ఉపాద్యయులు మహేష్, మద్దిలేటి స్వామి సార్ మండలం కన్వినర్ డాక్టర్ తిప్పయ్య సర్పంచ్ గిరిమల్ల , పూజారి రామలింగ , నబీరసూల్, డిసి బజ్జన్న డీలర్ పంపా, సచివాలయం సిబ్బంది,మరియు mspమండల నాయకులు పెద్ద కెంచప్ప mrps నాయకులు పి రంగప్ప ,బి నాగప్ప బి ఆంజనేయులు ,పెద్దలింగప్ప, ఈరన్న, రంగప్ప,,దేవా, దానప్ప గంటేల రామలింగ , సుంకప్ప , మల్లిమూర్తి జి కెంచప్ప,మరియు దళిత యువకులు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమం లో పాలుగొన్నారు.

# ఈ మసాలా దినుసులతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు!

మన నిత్యజీవితంలో ఉపయోగించే మసాలా దినుసులు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి అనే విషయం ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా తెలుసుకోవాలి. మసాలా దినుసులను మనం వివిధ రకాల వంటకాలలో సువాసనను, రుచిని పెంచడానికి ఉపయోగిస్తూ ఉంటాం. అయితే అటువంటి మసాలా దినుసు లు మనకు కావాల్సిన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు దాగున్నాయి .అవి మన శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తున్నాయి. వాటి గురించి ప్రస్తుతం తెలుసుకుందాం.

**లవంగాలు :** లవంగాలలో యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి. లవంగాలు వంటల రుచిని పెంచడమే కాకుండా జలుబు, దగ్గు, పంటి నొప్పి వంటి సమస్యలకు ఎంతో బాగా పని చేస్తాయి. లవంగాలను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల మన జీర్ణక్రియ, అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గు తాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను లవంగాలు నివారిస్తాయి.



**యాలుకలు :** వివిధ వంటకాలలో ఉపయోగించే యాలకులు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగి స్తాయి. యాలుకలను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల అధిక రక్తపోటు నియంత్రించబడుతుంది. డిప్రెషన్‌ను తగ్గించడానికి యాలుకలు ఎంతో ఉపయోగపడతాయి. యాలకులు జీర్ణక్రియను మెరుగుపరిచి జీర్ణ సంబంధిత సమస్యలకు పరిష్కారంగా ఉంటాయి.ఒత్తిడిని, ఆందోళనను తగ్గించడంలో యాలుకలు ఎంత బాగా ఉపయోగపడతాయి.

**దాల్చిన చెక్క :** దాల్చిన చెక్క మనకు ఆరోగ్యాన్ని ఇవ్వడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని, మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది.జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.అధిక రక్తపోటును తగ్గిస్తుంది.డయాబెటిస్ తగ్గించడానికి కూడా ఎంతగానో దోహదం చేస్తుంది. దాల్చిన చెక్క లో మన చర్మానికి ఆరోగ్యాన్నిచ్చే గుణాలు కూడా ఉన్నాయి మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి.

**బిర్యానీ ఆకు :** బిర్యానీ ఆకు మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. ఇది యూరినరీ ట్రాక్ ఇన్ఫె క్షన్ లను నివారిస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని కూడా బిర్యానీ ఆకు మెరుగుపరుస్తుంది. డయాబెటిస్‌ను ఒత్తిడిని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. కడుపునొప్పి, తలనొప్పి, జలుబు వంటి వాటికి ఎంతో బాగా ఉపయోగపడుతుంది. బిర్యానీఆకులో మన శరీరానికి కావాల్సిన ఎన్నో పోషకాలు ఉంటాయి.

# కొబ్బరి నీరులో పోషక విలువలు

కొబ్బరి నీరు ఆరోగ్యానికి ఎంతో మంచిదని అందరికీ తెలిసిందే. ఇది సహజంగా ఎలక్ట్రోలైట్లు, విటమిన్లు, ఖనిజ లవణాలతో సమృద్ధిగా ఉంటుంది. అయితే, మూత్రపిండాల (కిడ్నీ) సమస్యలతో బాధపడుతున్న వారు కొబ్బరి నీరు తాగడం మంచిదా అనే ప్రశ్న చలా మందిలో ఉంది. అయితే ఇది వారి ఆరోగ్య పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది.

**కొబ్బరి నీరులో పోషక విలువలు:** కొబ్బరి నీరు సహజంగా పొటాషియం, సోడియం, మెగ్నీషియం, కాల్షియం,ఇతర ఖనిజ లవణాలను కలిగి ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేయ డంలో సహాయపడుతుంది. కొబ్బరి నీరులో తక్కువ శాతం చక్కెర, కొవ్వు ఉంటాయి,అందువల్ల ఇది ఆరోగ్యకరమైన పానీయంగా పరిగణించబడుతుంది.

**మూత్రపిండాల సమస్యలు :** కొబ్బరి నీరు శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో సహాయపడుతుంది, ఇది మూత్రపిండాల్లో కణికలు ఏర్పడకుండా ఉండటానికి ఉపయోగపడుతుంది. ఇందులో నెచురల్ సిట్రేట్ (Citrate) ఉండడం వల్ల, రాళ్లు ఏర్పడే అవకాశాన్ని తగ్గిస్తుంది. ముఖ్యంగా కాల్షియం ఆక్సలేట్ రాళ్లు ఉన్నవారు కొబ్బరి నీరు త్రాగడం వల్ల ప్రయోజనం పొందే అవకాశం ఉంటుంది. అయితే మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే, పొటాషియం శరీరంలో పేరుకుని, ప్రమాదకరమైన స్థాయికి చేరుకోవచ్చు. కొబ్బరి నీరులో పొటాషియం అధికంగా ఉండడం వల్ల, కొంతమంది కిడ్నీ రోగులకు ఇది మేలు కాకపోవచ్చు.హైపర్‌కలేమియా ఉన్న వారు కొబ్బరి నీరు తాగేటప్పుడు వైద్యుడి సలహా తీసుకోవడం మంచిది.

**క్రానిక్ కిడ్నీ డిసీజ్ :** దీర్ఘకాలిక మూత్రపిండ సమస్యలతో బాధపడేవారు ద్రవ పానీయాల (Fluid Intake) పరిమాణాన్ని నియంత్రించాలి. కొబ్బరి నీరులోని ఎలక్ట్రోలైట్లు, ముఖ్యంగా పొటాషియం అధిక స్థాయిలో ఉండడం వల్ల, CKD ఉన్నవారికి ప్రతికూల ప్రభావం కలిగించే అవకాశం ఉంది. కాబట్టి, దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధితో ఉన్నవారు కొబ్బరి నీరు త్రాగేముందు వైద్యుని సంప్రదించడం మంచిది. కొబ్బరి నీరు రక్తపోటును కొంతవరకు నియంత్రించడం లో సహాయపడుతుంది. కానీ, అధిక సోడియం లెవల్స్ ఉన్నవారు, లేదా సోడియం పరిమిత ఆహారం తీసుకోవాల్సిన అవసరం ఉన్నవారు, కొబ్బరి నీరు త్రాగేముందు జాగ్రత్తగా ఉండాలి.

**ఎవరికి తాగొచ్చు? ఎవరికి తాగకూడదు?** చిన్నపాటి మూత్రపిండ రాళ్లు ఉన్నవారు. సాధారణ మూత్రపిండ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలనుకునేవారు. తక్కువ పొటాషియం స్థాయితో ఉన్నవారు కొబ్బరి నీరు తాగొచ్చు. అయితే హైపర్‌కలేమియా (అధికపొటాషియం) ఉన్న వారు . క్రానిక్ కిడ్నీ డిసీజ్ (CKD) ఉన్నవా రు. అధిక సోడియం నియంత్రణ అవసరమైన వారు కొబ్బరి నీరు తీసుకోకపోవడమే మంచిది. మూత్రపిండాల సమస్య ఉన్నవారు కొబ్బరి నీరు త్రాగేముందు వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకోవాలి. కొబ్బరి నీరు ఆరోగ్యకంమైనదైనా, అది కొన్ని మూత్రపిండ సమస్యలలో ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉంది కాబట్టి, మీకు కిడ్నీ సంబంధిత ఆరోగ్య సమస్యలు ఉంటే, ముందుగా వైద్య నిపుణుల సలహా తీసుకుని, అవసరమైన మార్గదర్శకత్వాన్ని పాటించడం ఉత్తమం.



# చల్లచల్లగా.. ఆరోగ్యంగా!







మండే ఎండకాలం మొదలైంది. వేడి వాతావరణంలో శరీరాన్ని చల్లగా ఉంచడానికి చాలామంది కూల్ డ్రింక్స్‌ను ఆశ్రయిస్తుంటారు. రసాయ నాలు, ప్రిజర్వేటివ్స్, గ్యాస్ కలిసిన వీటిని తాగితే.. ఆరోగ్యం దెబ్బతింటుంది. కాబట్టి, ఈ సమ్మర్‌లో వాటి జోలికి వెళ్లకుండా.. ఇంట్లో లభించే పదార్థాలతోనే ఆరోగ్యకరమైన పానీయాలు చేసుకోండి. ఇవి.. ఎండల నుంచి రక్షణను ఇవ్వడమే కాదు, ఆరోగ్యానికి మంచి చేస్తాయి. ఒంట్లో వేడిని తగ్గించి.. శరీరానికి కొత్త శక్తిని అందిస్తాయి.

**పైనాపిల్ - నిమ్మరసం :** వేసవి వేడితో అలసటకు గురయ్యే వారికి.. పైనాపిల్ – నిమ్మరసం డ్రింక్ ఎంతో మేలుచేస్తుంది. నాలుగు నుంచి ఐదు పైనాపిల్ ముక్కలను నిమ్మరసంతో కలిపి బ్లెండ్ చేసుకోవాలి. దీనికి కొద్దిగా చల్లని నీటిని జోడించి తాగితే.. శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. తీపి కోసం కొద్దిగా తేనెను కలుపుకోవచ్చు.

**అల్లం-నిమ్మకాయ :** లీటర్ నీటిలో ఒక నిమ్మకాయను పూర్తిగా పిండండి. అంగుళం అల్లం ముక్క, పుదీనా ఆకులను మెత్తగా దంచి నీటిలో బాగా కలపండి. ఈ మిశ్రమానికి చిటికెడు నల్ల మిరియాల పొడి కలిపి తాగితే.. జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. నానబెట్టిన చియా విత్తనాలను కూడా జోడిస్తే.. ఒంటికి చలువ చేస్తుంది.

**నిమ్మకాయ-పుదీనా :** ఒక లీటర్ నీటిని తీసుకొని.. ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం, నాలుగైదు పుదీనా ఆకులు వేయాలి. దీనికి కొద్ది గా ఉప్పు, తేనె జోడించి తాగితే.. శరీరానికి తక్షణ చల్లదనం లభిస్తుంది. చల్లచల్లగా తాగాలనుకుంటే.. ఐస్ క్యూబ్స్‌తో కలిపి కూడా తాగవచ్చు. నిమ్మకాయలో లభించే విటమిన్ సి శరీరా న్ని హైడ్రేట్ చేయడంతోపాటు పుదీనా ఆకులు జీర్ణ వ్యవస్థకు మేలుచేస్తాయి.

**జీలకర్ర - నిమ్మకాయ :** లీటర్ నీటిలో రెండు టేబుల్ స్పూన్ల జీలకర్ర వేసి.. స్టవ్ మీదపెట్టి బాగా మరగనివ్వండి. ఆ తర్వాత నీటిని వడగట్టి.. అందులో ఒక నిమ్మకాయ రసాన్ని పిండి.. కాసేపు ఫ్రిజ్‌లో పెట్టేయండి. ఈ నీటిని చల్ల చల్లగా తాగితే.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీనికి దాల్చినచెక్క పొడి, తేనె కలిపితే మరిన్ని ప్రయోజనాలు అందుతాయి. ఈ డ్రింక్.... శరీరంలో వేడిని తగ్గించడం తోపాటు జీర్ణక్రియనూ మెరుగుపరుస్తుంది.

# అంతరిక్ష పరిశోధనలను మలుపు తిప్పేలా- మార్స్‌పై.. !!



Mars: అంతరిక్ష పరిశోధనల్లో సరికొత్త ఆవిష్కరణకు తెర తీసింది చైనా. అంగారక గ్రహంపై నీటి జాడను గుర్తించింది. ఒకప్పుడు లోతైన సముద్రాలు, సువిశాల ఇసుక తిన్నెలు ఉండేవనే నిర్ధారణకు వచ్చింది. ఈ మేరకు నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రొసీడింగ్స్‌లో ఓ జర్నల్‌ను ప్రచురించింది.

**చైనా రోవర్..**

మార్స్ పై పరిశోధనలను నిర్వహించడానికి ఝురాంగ్ అనే రోవర్‌ను పంపించింది చైనా. 2021లో ఇది అక్కడ ల్యాండ్ అయింది. అప్పటి నుంచీ రీసెర్చ్ కొనసాగిస్తోంది. తాజాగా నీటి జాడలను గుర్తించింది. ఒకప్పుడు అంగారక గ్రహం ఇప్పుడు ఉన్నట్టుగా ఉండేది కాదని తేల్చి చెప్పింది. సముద్రాలు ఉండేవ నడానికి అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించింది.

**3.5 నుంచి 4 బిలియన్ సంవత్సాల కిందట..**

నాలుగు బిలియన్ సంవత్సరాల కిందట అచ్చంగా భూమిని పోలి ఉండే రాతి పొరలు, ఇసుక తిన్నెలు, సముద్రాలు ఉండేవని, డెల్టా ప్రాంతాల తరహా వాతావరణం అంగారక గ్రహంపై గుర్తించామని పెన్సిల్వేనియా స్టేట్ యూనివర్శిటీ జియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ బెంజమిన్ కార్డెనాస్ తెలిపారు. మార్స్‌పై గాలి దాని వల్ల సంభవించే అలలు, ఇసుక తిన్నెలకు కొరత ఉండేది కాదని చెప్పారు.

**పరిశోధనలా సాగించిన వైనం..**

తియాన్వెన్ 1 మిషన్‌లో భాగంగా మార్స్‌పై ఉటోపియా ప్లానీటియా ఏరియాలో ల్యాండ్ అయిన ఝురాంగ్ రోవర్.. ఉపరితలం నుంచి 260 అడుగుల అంటే దాదాపుగా 80 మీటర్ల మేర స్కాన్ చేసింది. దీనికి సంబంధించిన సమగ్ర డేటాను గ్రౌండ్ స్టేషన్‌కు పంపించింది. భూమిపై తీరప్రాంతా ల్లో మాత్రమే కనిపించే ఖనిజాలు, ఇసుక, మం దంగా-వాలుగాఉండే పొరలు బయటపడ్డాయి.

**అలలు, ఆటుపోట్లు ఉంటేనే..**

అలలు, ఆటుపోట్లు ఉంటేనే అలాంటి పొరలు, దానికి సంబంధించిన నిర్మాణాలు ఏర్పడతాయని బెంజమిన్ కార్డెనాస్ విశ్లేషించారు. భూమిపై తొలి జీవం వృద్ధి చెందినప్పుడు ఎలాంటి వాతావరణం ఉండేదో.. అలాంటి వాతావరణం 3.5–4 బిలియన్ సంవత్సరాల కిందట మార్స్ పై ఉండేదని అన్నారు.

**సూక్ష్మజీవుల ఉనికి..**

అప్పట్లో సూక్ష్మజీవుల ఉనికి, అవి దీర్ఘకాలం పాటు జీవించి ఉండటానికి గల అనుకూల వాతావరణ పరిస్థితులను ఒకప్పుడు మార్స్‌పై ఉండేవనడానికి బలమైన సాక్ష్యాలు వెలుగులోకి వచ్చినట్టయిందని కార్డినెస్ చెప్పారు. మార్స్–ఒకప్పుడు నివాసయోగ్యంగా ఉండేదనే విషయాన్నీ కొట్టిపారేయలేమని చెప్పారు.

**అన్ని ఆధారాలు..**

భూమిపై తీర ప్రాంతాల్లో ఏ తరహాలో గాలుల తీవ్రత ఉంటుందో అలాంటి వాతావరణమే మార్స్‌పై ఉండేదని, బలమైన గాలులు వీచినప్పుడే అలలు ఉవ్వెత్తున ఎగుస్తాయని, ఇసుక తిన్నెలు ఏర్పడతాయని బర్కిలీలోని కాలిఫోర్నియా యూనివర్శిటీ ఎర్త్ అండ్ ప్లానెటరీ సైన్స్ ప్రొఫెసర్ మైఖేల్ మాంగా తెలిపారు.

**నదులు సైతం..**

మార్స్‌పై కొన్ని సంవత్సరాల పాటు మంచు రహిత సముద్రం ఉండేదని, విభిన్నమైన అవశేషాలు కొట్టుకువచ్చాయనడానికి ఆధారాలు లభించాయని మైఖేల్ మాంగా చెప్పారు. నదులు విస్తారంగా ప్రవహించినప్పుడే ఇలాంటి వేర్వేరు ఖనిజాలు, ఇతర అవశేషాలు లభించగలవని పేర్కొన్నారు.

# ఈ ఫుడ్స్ తిన్నారో 20లో వాళ్లకి 60 ఏళ్ల వృద్ధాప్య లక్షణాలు.. జాగ్రత్త మరి!



కొంతమందికి చిన్న వయస్సే ఉన్నా చూడడానికి పెద్దవారిలా కనిపిస్తారు. ఈ వృద్ధాప్య లక్షణాలకు అనేక కారణాలు ఉన్నాయి. వాటిల్లో మనం తీసుకునే ఆహారాలు కూడా ఉన్నాయి. కొన్ని ఆహారాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల వృద్ధాప్య ప్రక్రియ వేగవంతం అవుతుంది. యవ్వనంగా కనిపించకుండా చేస్తాయి. ఈ ఆహారాలు శరీరంలో మంటను పెంచడం, కణాలను దెబ్బతీయడం , వృద్ధాప్య సంబంధిత వ్యాధులకు దారితీయడం వంటి అనేక విధాలుగా పనిచేస్తాయి. వృద్ధాప్య లక్షణాలను పెంచే కొన్ని ముఖ్యమైన ఆహారాల గురించి ఇక్కడ తెలుసుకుందాం..

**చక్కెరలు అధికంగా ఉండే ఆహారాలు,పానీయాలు :** చక్కెరలు ఎక్కువగా ఉండే ఆహారాలు, ముఖ్యంగా ప్రాసెస్ చేసిన ఆహారాలు , పానీయాలు వృద్ధాప్యానికి ప్రధాన కారణం. చక్కెరలు శరీరంలో గ్లైకేషన్ అనే ప్రక్రియను ప్రేరేపిస్తాయి. ఈ ప్రక్రియలో చక్కెరలు ప్రోటీన్లతో కలిసిపోయి ఏజీఈలు (అడ్వాన్స్‌డ్ గ్లైకేషన్ ఎండ్ ప్రొడక్ట్స్) ఏర్పడటానికి కారణమవుతాయి. ఈ ఏజీఈలు చర్మం యొక్క స్థితిస్థాపకతను తగ్గించి, ముడతలు, చర్మం వదులుగా మారడానికి దారితీస్తాయి. అంతేకాకుండా, చక్కెరలు అధికంగా ఉండే ఆహారాలు శరీరంలో మంటను పెంచుతాయి, ఇది వృద్ధాప్య సంకేతాలను మరింత తీవ్రతరం చేస్తుంది. ఉదాహరణకు, సోడాలు, జ్యూస్‌లు, స్వీట్లు, కేకులు, కుకీలు , ప్రాసెస్ చేసిన స్నాక్స్ వంటివి వృద్ధాప్య లక్షణాలను పెంచుతాయి.

**ప్రాసెస్ చేసిన ఆహారాలు:** ప్రాసెస్ చేసిన ఆహారాలలో సాధారణంగా అధిక మొత్తంలో ఉప్పు, చక్కెర, అనారోగ్యకరమైన కొవ్వులు , రసాయన సంకలనాలు ఉంటాయి. ఈ ఆహారాలు శరీరంలో మంటను పెంచుతాయి. కణాల నష్టానికి కారణమవుతాయి. ఇవి చర్మం యొక్క ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి, ముడతలు , ఇతర వృద్ధాప్య సంకేతాలను పెంచుతాయి. ప్రాసెస్ చేసిన మాంసాలు, రెడీ-టు-ఈట్ మీల్స్, చిప్స్, ఫాస్ట్ ఫుడ్ వంటివి వృద్ధాప్య లక్షణాలను వేగవంతం చేసే ఆహారాలలో ముఖ్యమైనవి.

**వేయించిన ఆహారాలు:** వేయించిన ఆహారాలలో ట్రాన్స్ ఫ్యాట్స్, అధిక మొత్తంలో సంతృప్త కొవ్వులు ఉంటాయి. ఈ కొవ్వులు శరీరంలో మంటను పెంచుతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడానికి కారణమవుతాయి. వేయించిన ఆహారాలు ఫ్రీ రాడికల్స్‌ను కూడా ఉత్పత్తి చేస్తాయి, ఇవి కణాలను దెబ్బతీసి వృద్ధాప్య ప్రక్రియను వేగవంతం చేస్తాయి. ఫ్రైడ్ చికెన్, ఫ్రెంచ్ ఫ్రైస్, డోనట్స్, ఇతర డీప్ ఫ్రైడ్ స్నాక్స్ వంటివి వృద్ధాప్య లక్షణాలను పెంచే ఆహారాలకు ఉదాహరణలు.

**అధికంగా ఆల్కహాల్:** అధికంగా ఆల్కహాల్ తీసుకోవడం వల్ల శరీరం డీహైడ్రేషన్‌కు గురవుతుంది, ఇది చర్మాన్ని పొడిగా , ముడతలుగా చేస్తుంది. ఆల్కహాల్ కాలేయానికి కూడా హానికరం, ఇది శరీరంలోని విష పదార్థాలను తొలగించే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. ఇది చర్మం , శరీర ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.

**శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు:** తెల్ల బియ్యం, మైదా పిండితో చేసిన ఆహారాలు , తెల్ల బ్రెడ్ వంటి శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచుతాయి. ఇది గ్లైకేషన్ ప్రక్రియను ప్రేరేపిస్తుంది, వృద్ధాప్య లక్షణాలను పెంచుతుంది. వీటి బదులుగా, తృణధాన్యాలు , సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలు.

**ట్రాన్స్ ఫ్యాట్స్:** ట్రాన్స్ ఫ్యాట్స్ ప్రాసెస్ చేసిన ఆహారాలు, వేయించిన ఆహారాలు, కొన్ని రకాల మార్గారిన్‌లలో కనిపిస్తాయి. ఇవి శరీరంలో మంటను పెంచుతాయి , గుండె జబ్బులు , ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి ఇవి చర్మం యొక్క స్థితిస్థాప కతను కూడా తగ్గిస్తాయి, ముడతలు, వృద్ధాప్య సంకేతాలను పెంచుతాయి. వృద్ధాప్య సంకేతాలను తగ్గించడానికి, ఆరోగ్యకరమైన యవ్వన రూపాన్ని పొందడానికి, ఈ ఆహారాలను వీలైనంత వరకు తగ్గించడం లేదా పూర్తిగా నివారించడం చాలా ముఖ్యం.

# జామపండుతో ఆరోగ్య అద్భుతాలు అన్నీ ఇన్నీ కావు!

**జామ పండులో ఫుల్ పోషకాలు :** జామ పండులో విటమిన్ సి, విటమిన్ ఏ, విటమిన్ కే, కేలరీలు, పొటాషియం, కార్బోహైడ్రేడ్లు, డైటరీ ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో తక్కువ క్యాలరీలు, ఫైబర్ అధిక ంగా ఉంటుంది. ఈ కారణంగా వీటిని ప్రతి రోజు తింటే మంచిదని ఆరోగ్య నిపుణులు చెబు తన్నారు. జామ పండు తినడం వల్ల మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.

**జామపండుతో రక్తపోటుకు చెక్ :** జామపండులో ఉండే పొటాషియం, సోడియం కారణంగా ఇది అధిక రక్తపోటును తగ్గించడానికి ఉపయోగపడుతుంది. జామ పండు గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. జామపండు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ ను పెంచేందుకు సహాయపడుతుంది. జామపండులో తక్కువ క్యాలరీలు ఉండడం వల్ల ఇది బరువు తగ్గడానికి ఎంతగానో దోహదం చేస్తుంది

**కంటి ఆరోగ్యాన్ని కాపాడే జామపండు :** జామ పండులో ఉండే ఫోలేట్ మన పునరుత్పత్తి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పీరియడ్స్ సమయంలో మహిళలకు వచ్చే నొప్పిని తగ్గిస్తుంది.జామపండు దృష్టిని మెరుగుపరుస్తు ంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న జామపండును రోజుకు ఒకటి తింటే ఎంతో మంచిది. దీనివల్ల మనకు ప్రయోజనమే కానీ నష్టం లేదు.

**మెదడు పనితీరుకు, చర్మ ఆరోగ్యానికి జామపండు జామపండు నరాలకు పట్టుత్వాన్ని ఇస్తుంది :** మెదడు చురుగ్గా పనిచేసేలా చేస్తుంది. జామ పండులో విటమిన్ కే, విటమిన్ బి త్రీ పుష్కలంగా ఉండడం వల్ల ఇది మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. జామ పండులో లైకోపీన్, కెరోటిన్, విటమిన్ ఏ, విటమిన్ సి పుష్కలంగా ఉండడం వల్ల ఇది మన చర్మ సంరక్షణకు ఎంతగానో దోహదం చేస్తుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి ముడతలు తగ్గించడానికి ఉపయోగపడుతుంది.



# ఇంజినీరింగ్ ఫీజుల మోత!




రాష్ట్రంలో ఇంజినీరింగ్ ఫీజుల మోత మోగనున్నది. భారీగా ఫీజుల పెంపునకు రంగం సిద్ధమైంది. ట్యూషన్ ఫీజుల పెంపునకు తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ(టీఏఎఫ ఆర్సీ) చేపట్టిన కసరత్తు చివరిదశకు చేరింది. ఇప్పటికే కాలేజీల నుంచి ప్రతిపాదనలు స్వీకరించిన టీఏఎఫ్ఆర్సీ మంగళవారం నుంచి కాలేజీల వారీగా విచారణ చేపట్టనున్నది.

రాష్ట్రంలో ఇంజినీరింగ్ ఫీజుల మోత మోగనున్నది. భారీ గా ఫీజుల పెంపునకు రంగం సిద్ధమైంది. ట్యూ షన్ ఫీజుల పెంపునకు తెలంగాణ అడ్మిషన్ అం డ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ(టీఏఎఫ్ఆర్సీ) చేపట్టిన కసరత్తు చివరిదశకు చేరింది. ఇప్పటికే కాలేజీల నుంచి ప్రతిపాదనలు స్వీకరించిన టీఏఎఫ్ ఆర్సీ మంగళవారం నుంచి కాలేజీల వారీగా విచారణ చేపట్టనున్నది. మాసబ్‌ట్యాంక్‌లోని కార్యాలయంలో రోజుకు 19–20 కాలేజీల ఫీజులపై విచారించనున్నది. సాధారణంగా ఇంజినీరింగ్ కోర్సుల ట్యూషన్ ఫీజులను మూడేండ్లకోసారి పెంచుతున్నారు. చివరగా 2022–23లో పెంచగా.. 2024–25 విద్యాసంవత్సరంతో గడువు ముగిసింది. 2025–28 బ్లాక్ పీరియడ్‌కు ఫీజులు పెంచేందుకు టీఏఎఫ్ఆర్సీ ప్రతిపాదనలు స్వీకరించగా, రాష్ట్రంలోని 163 కాలేజీలు ఫీజుల సవరణకు దరఖాస్తు చేసుకోగా, 19 కాలేజీలు చేసుకోలేదు.నేడు 19 కాలేజీలపై విచారణ..ఫీజుల సవరణపై టీఏఎఫ్ఆర్సీ మంగళవారం19కాలేజీలను విచారించనున్నది. వీటిలో అనురాగ్, అరోరా, అవంతి, బీవీ రాజు, ఏవీఎన్, బాలాజీ, మహావీర్, అబ్దుల్ కలాం, ఏస్, ఐజా, అన్నమాచార్య, అనుబోస్, అర్జున్ తదితర కాలేజీలు ఉన్నాయి. ఈ నెల 27న, మార్చి 1, 4, 5, 7, 8, 10 తేదీల్లో రోజుకు కొన్ని కాలేజీల చొప్పున విచారించనున్నారు. కాలేజీలు సమర్పించిన ఆదాయం, ఖర్చుల ఆధారంగా ఆడిటర్లు కాలేజీలను విచారిస్తారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మటన్, చికెన్ తిన్న తర్వాత వీటిని తీసుకుంటున్నారా? జాగ్రత్త!



చాలామంది ఎక్కువగా నాన్‌వెజ్ ను ఇష్టపడుతూ ఉంటారు. తరచూ మటన్, చికెన్ తింటూ ఉంటారు. చాలా మందికి ముక్క లేనిదే ముద్ద దిగదు. రకరకాల వంటకాలను చేసి నాన్ వెజ్ ను ఇష్టంగా తినేవారు మాంసాహారం తిన్న తర్వాత కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

**మాంసాహారం తిన్నాక ఏ ఆహారాలను అసలు తీసుకోకూడదు?** మటన్, చికెన్ తిన్న తర్వాత ఎటువంటి ఆహారాలను అసలు తీసుకోకూడదు ? తీసుకుంటే ఎటువంటి సమస్యలు వస్తాయి? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చికెన్ లేదా మటన్ తిన్న తర్వాత పొరపాటున కూడా తేనెను తీసుకోకూడదు. మటన్, చికెన్ శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది. ఇదే సమయంలో తేనె కూడా ఉష్ణోగ్రతను మరింత పెంచుతుంది. దీని కారణంగా చర్మ సమస్యలు, రక్తపోటు పెంగడం వంటి సమస్యలు వస్తాయి. అందువల్ల తేనెను అవాయిడ్ చేయండి.

**టీ తాగడం :** చాలామంది నాన్ వెజ్ ఆహారం తిన్న తర్వాత టీ తాగుతారు. మటన్ తిన్న వెంటనే టీ తాగడం ఆరోగ్యానికి చాలా హాని చేస్తుంది. టీలో టానిన్స్ అనే పదార్థం మాంసాహారంలోని ప్రోటీన్ లతో కలిసి జీవక్రియను అడ్డుకుంటుంది. దీంతో అజీర్ణం, గుండెల్లో మంట, ఎసిడిటీ వంటి సమస్యలు వస్తాయి. కనుక నాన్ వెజ్ ఆహారం తిన్న తర్వాత టీ కి దూరంగా ఉండాలి.

**పాలు తాగడం :** చాలామంది నాన్ వెజ్ తిన్న తర్వాత తెలియక పాలు తాగుతారు. అయితే నాన్ వెజ్ తిన్న తర్వాత పాలు తాగడం మంచిది కాదు. ఈ రెండు భిన్న లక్షణాలు జీర్ణక్రియలో ఇబ్బందులు కలిగించే అవకాశం ఉంటుంది. నాన్ వెజ్ తిన్న తర్వాత పాలు తాగడం వల్ల కొంతమంది గ్యాస్ట్రిక్ సమస్యలను ఎదుర్కొంటారు.

**నాన్ వెజ్ తిన్నాక ఆహారాల విషయంలో జాగ్రత్త :** అందుకే పొరపాటున కూడా నాన్వెజ్ తిన్న తర్వాత తీసుకునే ఆహార పదార్థాలు ఎంపిక విషయంలో నిర్లక్ష్యం వహించకూడదు ఒకవేళ నిర్లక్ష్యంగా ఏది పడితే అది తింటే ఏది పడితే అది తాగితే కచ్చితంగా అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

# ఏ బ్లడ్ గ్రూప్ వారికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఎక్కువ?



బ్రెయిన్ స్ట్రోక్, దీనినే మెదడు పోటు అని కూడా అంటారు, ఇది మెదడుకు రక్తం సరఫరా చేసే నాళాలలో ఆటంకం ఏర్పడినప్పుడు సంభవిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా మరణాలకు , వైకల్యాలకు ఇది ఒక ప్రధాన కారణం. బ్రెయిన్ స్ట్రోక్ రావడానికి అనేక కారణాలు ఉన్నాయి, అందులో అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, ధూమపానం, ఊబకాయం వంటివి ముఖ్యమైనవి. అయితే, ఇటీవల జరిగిన పరిశోధనల్లో, ఒక వ్యక్తి యొక్క బ్లడ్ గ్రూప్ కూడా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదాన్ని ప్రభావితం చేస్తుందని కనుగొన్నారు.

**పరిశోధనలు ఏం చెబుతున్నాయి?:** అమెరికన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ జర్నల్ అయిన 'న్యూరాలజీ'లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, A బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి 60 సంవత్సరాల కంటే ముందే బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తేలింది. ఈ అధ్యయనంలో, ప్రపంచవ్యాప్తంగా 17,000 మంది స్ట్రోక్ రోగులు , 6,00,000 మంది ఆరోగ్యకరమైన వ్యక్తుల డేటాను విశ్లేషించారు. ఈ విశ్లేషణలో, A' బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి ఇతరులతో పోలిస్తే 16% ఎక్కువ ప్రమాదం ఉందని కనుగొన్నారు. అదే సమయంలో, O' బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి స్ట్రోక్ వచ్చే ప్రమాదం తక్కువగా ఉందని గుర్తించారు.

**ఎందుకు 'ఈ' బ్లడ్ గ్రూప్‌కు ఎక్కువ ప్రమాదం?:** »A' బ్లడ్ గ్రూప్ ఉన్నవారిలో రక్తం గడ్డకట్టే అవకాశం ఎక్కువగా ఉంటుందని పరిశోధకులు భావిస్తున్నారు. రక్తం గడ్డకట్టడం అనేది స్ట్రోక్‌కు దారితీసే ప్రధాన కారణాలలో ఒకటి. అయితే, దీనికి ఖచ్చితమైన కారణాలు ఇంకా పూర్తిగా అర్థం కాలేదు. మరిన్ని పరిశోధనలు జరగాల్సి ఉంది. అయితే ఇతర అంశాలు కూడా పరిగణలోకి తీసుకుంటే 60 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిలో ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. పురుషులతో పోలిస్తే మహిళల్లో ఈ ప్రభావం కొంచెం ఎక్కువగా ఉండవచ్చు. అధిక రక్తపోటు, మధుమేహం వం టి ఇతర ప్రమాద కారకాలు ఉన్నవారిలో బ్లడ్ గ్రూప్ ప్రభావం మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. »A' బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం కొంచెం ఎక్కు వగా ఉన్నప్పటికీ, ఇది ఒక చిన్న ప్రమాద కారకం మాత్రమే అని గుర్తుంచుకోవాలి. బ్లడ్ గ్రూప్ ఏమైనప్పటికీ, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం, రక్తపోటు , కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం, ధూమ పానం మానేయడం , క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా స్ట్రోక్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చు.

# అధిక బరువు తగ్గాలని చూస్తున్నారా..?

## అయితే ఈ పండ్లను మీ డైట్‌లో చేర్చుకోండి..!



అధిక బరువును తగ్గించుకునేందుకు చాలా మంది అనేక రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. సరైన సమయానికి ఆహారం తినడం, వ్యాయామం చేయడం, వేళకు నిద్రపోవడం, సరైన డైట్‌ను పాటించడం వంటివి చేస్తుంటారు. అయితే బరువును తగ్గించడంలో మనం తినే ఆహారం ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా మనం తినే ఆహారంలో భాగంగా పలు రకాల పండ్లను తీసుకోవాల్సి ఉంటుంది. ఇవి పోషకాలను అందించడమే కాదు మన శరీరానికి శక్తి వచ్చేలా చేస్తాయి. అలాగే అధిక బరువును తగ్గిస్తాయి. మీరు గనక బరువు తగ్గించుకోవాలనుకునే ప్రణాళికలో ఉంటే కచ్చితంగా ఈ పండ్లను డైట్‌లో చేర్చుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ పండ్ల వల్ల బరువును త్వరగా తగ్గించుకునేందుకు వీలుంటుందని అంటున్నారు.

**యాపిల్, బెర్రీలు..**

యాపిల్ పండ్లు ప్రపంచ వ్యాప్తంగా చాలా మందికి ఫేవరెట్ పండ్లుగా ఉన్నాయి. ఈ పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఫైబర్, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ పండ్లలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ కూడా చాలా తక్కువే. అందువల్ల యాపిల్ పండ్లను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప్ బెర్రీలను ఆహారంలో భాగం చేసుకుంటే బరువును త్వరగా తగ్గించుకోవచ్చు. ఈ పండ్లలో యాంటీ ఒబెసిటీ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తింటే శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ బీపీ, కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. శరీరంలోని కొవ్వు కరిగేలా చేస్తాయి.

**నారింజ, పుచ్చకాయలు..**

నారింజ పండ్లలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అధిక బరువును త్వరగా తగ్గించుకోవచ్చు. నారింజ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఇది మెటబాలిజం పెరిగేందుకు దోహదం చేస్తుంది. తరచూ నారింజ పండ్లను తింటుంటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. అధిక బరువు తగ్గుతారు. పుచ్చకాయలు, ఖర్బూజాల్లో నీటి శాతం అధికంగా ఉంటుంది. క్యాలరీలు కూడా వీటిల్లో తక్కువగానే ఉంటాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లను తినడం వల్ల ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో బరువు తగ్గడం సులభతరం అవుతుంది.

**దానిమ్మ, బొప్పాయి..**

దానిమ్మ పండ్లలో పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ సి, జింక్ అధికంగా ఉంటాయి. ఇవి అధిక బరువు తగ్గేందుకు ఎంతో సహాయం చేస్తాయి. దానిమ్మ పండ్లలో ఆంథో సయనిన్స్, టానిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గేందుకు ఉపయోగపడతాయి. దానిమ్మ పండ్లను రోజూ తింటుంటే బరువును తేలిగ్గా తగ్గించుకోవచ్చు. అధిక బరువు తగ్గేందుకు బొప్పాయి పండు కూడా మేలు చేస్తుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం బొప్పాయి పండ్లలో ఉండే పపైన్ అనే ఎంజైమ్ శరీర మెటబాలిజంను పెంచుతుంది. దీంతో మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఫలితంగా శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చూసుకోవచ్చు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఇలా పలు రకాల పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే దీంతో అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు.

# మీకు గుల్కండ్ గురించి తెలుసా..?దీన్ని రోజూ తింటే.. ఎన్నో లాభాలు..!

మనకు ఆరోగ్యాన్ని అందించే ఆహారాలు మన చుట్టూనే ఎన్నో ఉన్నాయి. కానీ అలాంటి ఆహారాల గురించి చాలా మందికి తెలియదు. వాటి గురించి మనం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాంటి ఆహారాల్లో గుల్కండ్ కూడా ఒకటి.ఎ మనకు ఆరోగ్యాన్ని అందించే ఆహారాలు మన చుట్టూనే ఎన్నో ఉన్నాయి. కానీ అలాంటి ఆహారాల గురించి చాలా మందికి తెలియదు. వాటి గురించి మనం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాంటి ఆహారాల్లో గుల్కండ్ కూడా ఒకటి. చాలా మందికి దీని గురించి తెలియదు. కానీ స్వీట్ పాన్ తినేవారికి మాత్రం తెలుస్తుంది. ఎందుకంటే స్వీట్ పాన్‌లో గుల్కండ్‌ను కూడా వేస్తారు. ఇది ఎంతో తియ్యగా, అద్భుతమైన రుచిని కలిగి ఉంటుంది. వాస్తవానికి మనకు గుల్కండ్ నేరుగా తినేందుకు కూడా లభిస్తుంది. కానీ దీని గురించి చాలా మందికి తెలియకపోవడం వల్ల దీన్ని ఎవరూ తినడం లేదు. ఇది చాలా అద్భుతమైన ఆహారమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**వేడి తగ్గుతుంది..**

గులాబీ పువ్వుల రెక్కలతో గుల్కండ్‌ను తయారు చేస్తారు. దీనికి శరీరాన్ని చల్లబరిచే గుణం ఉంటుంది. కనుక దీన్ని వేసవిలో ఎక్కువగా తింటుంటారు. ఇక చాలా చోట్ల లస్సీ, ఫాలూదా వంటి పానీయాల తయారీలోనూ కొందరు గుల్కండ్‌ను వాడుతుంటారు. ఈ క్రమంలోనే గుల్కండ్‌ను తింటుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. గుల్కండ్‌ను కేవలం ఒక టీస్పూన్ మోతాదులోనే తినాల్సి ఉంటుంది. దీనికి శరీరాన్ని చల్లబరిచే గుణం ఉంటుంది. కనుక ఎండలో తిరిగి వచ్చిన వారు వేడి చేయకూడదు అనుకుంటే ఒక టీస్పూన్ గుల్కండ్‌ను తినాలి. వేసవి తాపం నుంచి తట్టుకునేందుకు,వేడిని తగ్గించుకునేందుకు కూడా దీన్ని తినవచ్చు. ఇది ఎంతో రుచిగా ఉంటుంది.

**జీర్ణ వ్యవస్థకు..**

గుల్కండ్ లో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్ వల్ల కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. గుల్కండ్‌ను తింటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా శరీరం పోరాడుతుంది. మన జీర్ణ వ్యవస్థకు గుల్కండ్ ఎంతో మేలు చేస్తుంది. ఇది ప్రోబయోటిక్ ఆహారాల జాబితా కిందకు వస్తుంది. అందువల్ల దీన్ని తింటే జీర్ణక్రియ మెరుగు పడడంతోపాటు జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. దీంతో అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం నుంచి ఉపశమనం పొందవచ్చు. జీర్ణాశయం, పేగులు ఆరోగ్యంగా ఉంటాయి.

# దంతాలు పసుపు రంగులోకి మారాయా?

## ఇలా చేస్తే ముత్యాల్లా మెరిసిపోవడం పక్కా!



మన దంతాలు ప్రకృతి సమయంలో తెల్లగా ఉండేలా రూపొందబడ్డాయి. అయితే, క్రమంగా ఆహారపు అలవాట్లు, జీవనశైలి, మరియు కొన్ని ఆరోగ్య సమస్యల వల్ల పసుపు లేదా బూడిద రంగు మరకలు ఏర్పడతాయి. ముఖ్యంగా, కాఫీ, టీ, పొగ త్రాగడం, మరియు ఖనిజలవణాల అధిక ప్రమాణం గల నీటిని సేవించడం వల్ల ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. ముత్యాల్లా మెరిసే తెల్లటి దంతాలు.. క్రమేనా పసుపు రంగులోకి మారడం ఆందోళన కలిగిస్తుంది. ఇతరులతో మాట్లాడేటప్పుడు ఇబ్బందికరంగా ఉంటుంది. అయితే, ఇంట్లోనే కొంత శ్రద్ధ వహించడం ద్వారా మన దంతాలను తిరిగి తెల్లబడేలా చేసుకోవచ్చు.

**1. బేకింగ్ సోడా -** నిమ్మరసం బేకింగ్ సోడా (Baking Soda ) ఒక సహజమైన శుభ్రపరిచే పదార్థం. ఇది దంతాలపై ఏర్పడిన మరకలను తొలగించడంలో సహాయపడుతుంది. కొద్దిగా బేకింగ్ సోడాలో కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి పేస్ట్ తయారు చేసుకోండి. దాన్ని బ్రష్ సహాయంతో దంతాలకు అప్లై చేసి 1-2 నిమిషాల పాటు మర్దన చేయండి. ఆపై గోరువెచ్చని నీటితో కళ్లుక్కోండి. వారానికి 2 సార్లు మాత్రమే ఈ పద్ధతిని పాటించాలి, ఎందుకంటే ఎక్కువగా చేస్తే దంతాల ఎమల్షన్ నష్టం చెందే ప్రమాదం ఉంది.

**2. కొబ్బరి నూనెతో కూలింగ్ (Oil Pulling) :** కొబ్బరి నూనె దంతాలను శుభ్రపరచడంతో పాటు బ్యాక్టీరియాను తొలగించడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఒక టీస్పూన్ కొబ్బరి నూనెను నోటిలో తీసుకుని 10-15 నిమిషాల పాటు తిప్పాలి. ఆ తర్వాత ఉమ్మి వేసి, గోరువెచ్చని నీటితో నోటిని శుభ్రం చేసుకోవాలి. ఇది ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో చేస్తే మంచి ఫలితాలు కనిపిస్తాయి.

**3. ఆపిల్ సిడర్ వెనిగర్ :** ఆపిల్ సిడర్ వెనిగర్ (Apple Cider Vinegar) లో సహజమైన యాసిడ్‌లు ఉండటంతో, ఇది దంతాలపై ఉన్న మరకలను క్రమంగా తొలగించడంలో సహాయపడుతుంది. ఒక గ్లాసు నీటిలో 1 స్పూన్ ఆపిల్ సిడర్ వెనిగర్ కలిపి, దాంతో గార్గిల్ చేయాలి. వారానికి 2-3 సార్లు మాత్రమే ఉపయోగించాలి, ఎందుకంటే ఎక్కువగా చేస్తే దంతాల పల్లాలను ప్రభావితం చేయవచ్చు. ఆహారం తిన్న వెంటనే, ముఖ్యంగా టీ లేదా కాఫీ తీసుకున్న తర్వాత గోరువెచ్చని నీటితో పుక్కిలించడం వల్ల మరకలు ఏర్పడే అవకాశం తగ్గుతుంది

**4. స్ట్రాబెర్రీ - బేకింగ్ సోడా మిశ్రమం :** స్ట్రాబెర్రీలోని మాలిక్ యాసిడ్ (Malic Acid) దంతాలపై ఏర్పడిన మరకలను తొలగించడంలో సహాయపడుతుంది. రెండు స్ట్రాబెర్రీలను మెత్తగా మెదపి, అందులో అర టీస్పూన్ బేకింగ్ సోడా కలిపి పేస్ట్ తయారు చేయాలి. ఈ మిశ్రమాన్ని బ్రష్‌తో దంతాలకు అప్లై చేసి, 2-3 నిమిషాలు మర్దన చేయాలి. వారానికి ఒకసారి మాత్రమే ఈ విధానాన్ని ఉపయోగించాలి.

**5. తేనె - కర్పూరం :** తేనెకు సహజమైన యాంటీబాక్టీరియల్ గుణాలు ఉన్నాయి, ఇది దంతాలను ఆరోగ్యంగా ఉండేలా చేయడంలో సహాయపడుతుంది. తేనెలో చిటికెడు కర్పూరం కలిపి దంతాలకు అప్లై చేసి 2 నిమిషాల తర్వాత కడుక్కోవాలి. ఇది దంతాలపై ఏర్పడే బ్యాక్టీరియాను తగ్గించడంలో సహాయపడుతుంది.అంతే కాకుండా ఉదయం లేవగానే మరియు రాత్రి పడుకునే ముందు తప్పనిసరిగా బ్రష్ చేయాలి. ఫ్లోరైడ్ ఉన్న మంచి టూత్‌పేస్ట్ ఉపయోగించాలి. బ్రష్ చేయడం తర్వాత మౌత్ వాష్ ఉపయోగించడం మరింత మంచిది. దంతాలపై పసుపు మరకలు తొలగించడానికి ఇంట్లోనే కొన్ని సులభమైన, సహజమైన మార్గాలు అనుసరించడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చు. అయితే, దీర్ఘకాలిక మరకలు, లేదా తీవ్రమైన సమస్యలు ఉంటే, నిపుణులైన డెంటిస్ట్‌ను సంప్రదించడం మంచిది.

# వెల్లుల్లి పొట్టును పడేయకండి.. దాంతో కలిగే లాభాలు తెలిస్తే ఇకపై పడేయరు..!



వెల్లుల్లిని మనం తరచూ అనేక వంటకాల్లో ఉపయోగిస్తుంటాం. దీని వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లిని తింటే నోరంతా దుర్వాసన వస్తుందనే కారణంతో కొందరు దీన్ని దూరం పెడతారు.వెల్లుల్లిని మనం తరచూ అనేక వంటకాల్లో ఉపయోగిస్తుంటాం. దీని వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లిని తింటే నోరంతా దుర్వాసన వస్తుందనే కారణంతో కొందరు దీన్ని దూరం పెడతారు. కానీ వెల్లుల్లి మనకు అందించే ఆరోగ్య ప్రయోజనాలు బోలెడు. వెల్లుల్లిని రోజూ పచ్చిగా తింటే మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది. వెల్లుల్లిని తినడం వల్ల షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులో ఉంటాయి. బీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇంకా ఎన్నో లాభాలు ఉంటాయి. అయితే కేవలం వెల్లుల్లి మాత్రమే కాదు, దాని పొట్టు కూడా మనకు ఎంతో మేలు చేస్తుంది. దీంతో పలు అనారోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చు. వెల్లుల్లి పొట్టు మనకు ఏవిధంగా ఉపయోగపడుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**చర్మ సంరక్షణకు..**

చర్మ సమస్యలతో బాధపడుతున్న వారికి వెల్లుల్లి పొట్టు చక్కని ఔషధంలా పనిచేస్తుంది. వెల్లుల్లి పొట్టును నీళ్లతో కలిపి పేస్ట్‌లా చేసి దాన్ని రాస్తుంటే చర్మంపై ఉండే వాపులు, దురదలు తగ్గుతాయి. అలాగే గాయాలు, పుండ్లు కూడా త్వరగా మానుతాయి. వెల్లుల్లి పొట్టులో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి చర్మాన్ని సంరక్షిస్తాయి. చర్మ సమస్యలు తగ్గేలా చేస్తాయి. వెల్లుల్లి పొట్టును నేరుగా తినాల్సిన పనిలేదు .ఈ పొట్టును మీరు వండే సూప్‌లు లేదా కూరల్లో వేస్తే చాలు, వాటి ల్లో ఉండే సారం కూరల్లోకి దిగుతుంది. సూప్‌ల తయారీలో కూడా వెల్లుల్లి పొట్టును వేయవచ్చు. దీని వల్ల ఆ పొట్టులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు సూప్‌లో కలుస్తాయి. దీంతో వెల్లుల్లి పొటులో ఉండే పోషకాలు మన శరీరానికి అందుతాయి.

**హార్ట్ ఎటాక్ రాదు..**

వెల్లుల్లి పొట్టును నీటిలో వేసి మరిగించి దాంతో డికాషన్ తయారు చేయవచ్చు. ఈ డికాషన్‌ను రాత్రి నిద్రకు ముందు తాగాలి. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభించి నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. వెల్లుల్లి పొట్టులో విటమిన్లు ఎ, సి, ఇ అధికంగా ఉంటాయి. అలాగే ఈ పొట్టులో ఫ్లేవనాయిడ్స్, క్వర్సెటిన్ అనే సమ్మేళనాలు కూడా అధికంగానే ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. దీంతో రక్త నాళాలలో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా హార్ట్‌ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. రాత్రి పూట చాలా మందికి నిద్రలో ఉండగా కాలి పిక్కలు, కండరాలు పట్టుకుపోతుంటాయి. ఈ సమస్య నుంచి బయట పడేందుకు వెల్లుల్లి పొట్టు ఎంతగానో పనిచేస్తుంది. వెల్లుల్లి పొట్టు వేసి మరిగించిన నీళ్లను రాత్రి నిద్రకు ముందు తాగుతుండాలి. దీంతో ఈ సమస్య నుంచి విముక్తి పొందవచ్చు.

**ఇమ్యూనిటీ పవర్‌కు..**

గుండె ఆరోగ్యానికి కూడా వెల్లుల్లి పొట్టు ఎంతో మేలు చేస్తుంది. వెల్లుల్లి పొట్టులో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి బీపీని క్రమబద్ధీకరిస్తాయి. దీంతో రక్త సరఫరా నియంత్రణలో ఉంటుంది. గుండె జబ్బులు రాకుండా రక్షించుకోవచ్చు. వెల్లుల్లి పొట్టులో సల్ఫర్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీని వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. శరీరం రోగాలు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. వెల్లుల్లి పొట్టును నేరుగా తినలేని వారు దాన్ని పొడిగా చేసి అన్నంలో మొదటి ముద్దలోనూ కలిపి తినవచ్చు. ఇలా వెల్లుల్లి పొట్టును తీసుకుంటుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ధనియాల నీటితో బరువుకు చెక్... ఆరోగ్య అద్భుతాలు ఎన్నో!

మన ఆరోగ్యానికి దోహదం చేసే ఎన్నో దినుసులు మన ఇంట్లోనే ఉంటాయి. అయితే వాటిని ఎలా ఉపయోగించాలి? అనేది ప్రతి ఒక్కరు తెలుసుకొని ఉంటే మన ఇంట్లో ఉండే దినుసులతోనే మన ఆరోగ్యాన్ని మనం పొందవచ్చు. వంటింట్లో ఉండే అనేక దినుసులు జీలకర్ర, ధనియాలు, మెంతులు ఇలా ప్రతి ఒక్కటి మనకు విశేషమైన ఆరోగ్యాన్ని ఇస్తాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.



**ధనియాల నీటితో ఆరోగ్యం :** ప్రస్తుతం మనం ఈరోజు ధనియాలు మనకు ఆరోగ్యానికి ఏ విధంగా దోహదం చేస్తాయి? ధనియాల నీళ్లతో మనం ఏ విధంగా ఆరోగ్యంగా ఉండవచ్చు ? అనేది తెలుసుకుందాం. రాత్రంతా ధనియాల గింజలను నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగితే బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ధనియాల నీటిలో విటమిన్ ఏ, విటమిన్ ఈ, విటమిన్ సి విటమిన్ కే పుష్కలంగా ఉంటాయి.

**ఆరోగ్య సమస్యలతో పాటు చర్మ సమస్యలకు పరిష్కారం :** ధనియాల నీటిని తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలతో పాటు చర్మసమస్యలు కూడా తగ్గుతాయి. చర్మం ఆరోగ్యంగా కాంతివంతంగా మారుతుంది మన రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుంది. వైరల్ ఇన్ఫెక్షన్ల బారి నుండి ధనియాల నీరు మనలను కాపాడుతుంది. ధనియాల నీరు ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఇది మన జీర్ణ క్రియను మెరుగుపరుస్తుంది.ప్రతిరోజు ఉదయం ఖాళీ కడుపుతో ధనియాల నీటిని తాగడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు తప్పక వస్తాయి.

**ధనియాల నీటితో డయాబెటిస్ కి చెక్ :** శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను ధనియాల నీరు తగ్గిస్తుంది. ముఖ్యంగా ధనియాల నీరు మన మెటబాలిజంను మెరుగుపరుస్తుంది.ఊబకాయంతో బాధపడే వారిలో బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది. డయాబెటిస్ తో బాధపడేవారు ప్రతి రోజూ ధనియాల నీరు తాగితే డయాబెటిస్ నుంచి రక్షణ కలుగుతుంది. ధనియాల నీటితో జుట్టు బలోపేతం అవుతుంది. చర్మ ఆరోగ్యాన్ని ధనియాల నీరు మెరుగు పరుస్తుంది.

**హైబీపీకి, థైరాయిడ్ కి బెస్ట్ :** నరాలలో పేరుకుపోయిన కొవ్వు అడ్డంకులను తొలగించడంతో పాటు, అధిక రక్తపోటు సమస్యను తగ్గించడానికి ధనియాల నీరు ఉపయోగపడుతుంది. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న ధనియాల నీటిని ప్రతిరోజు ఉదయం క్రమం తప్పకుండా తీసుకుంటే థైరాయిడ్ సమస్యకు కూడా పరిష్కారం లభిస్తుంది. ఎవరైతే క్రమం తప్పకుండా దీనిని చేస్తారో తప్పక ఫలితం ఉంటుంది.

# వన్డే జట్టు కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్ బీసీసీఐ కార్యదర్శి రియాక్షన్ ఇదే




స్టార్ బ్యాట్స్‌మెన్ శ్రేయాస్ అయ్యర్‌కు టీమిండియా వన్డే కెప్టెన్ బాధ్యతలను బీసీసీఐ అప్పగించనుందని వార్తలు వచ్చాయి. రోహిత్ శర్మ వారసుడిగా అయ్యర్ వన్డే సారథ్య బాధ్యతలు స్వీకరిస్తాడని జోరుగా ప్రచారం జరిగింది. అయితే, ఈ ఊహాగానాలన్నింటికి బీసీసీఐ చెక్ పెట్టింది. వన్డే కెప్టెన్‌గా అయ్యర్‌ను నియమించే విషయంలో ఎలాంటి చర్చలు జరుగలేదని బోర్డు స్పష్టం చేసింది. 2027 వన్డే ప్రపంచకప్ నేపథ్యంలో టీమిండియాను సిద్ధం చేయాలని.. ఈ క్రమంలోనే కొత్త కెప్టెన్‌ను తీసుకువచ్చే ఆలోచనలో ఉందని.. కెప్టెన్ రేసులో శ్రేయాస్ అయ్యర్ ముందంజలో ఉన్నాడని పలు నివేదికలో పేర్కొన్నాయి. వాస్తవానికి ఆసియా కప్‌కు ఎంపిక చేసిన జట్టుల్లోనే అయ్యర్‌కు ఓటు దక్కలేదు కానీ.. వన్డే కెప్టెన్ బాధ్యతలు ఇవ్వనున్నట్లుగా తెగ ప్రచారం జరిగింది. ఈ వార్తలపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. ప్రస్తుతం బోర్డు వద్ద అలాంటి ప్రణాళిక ఏదీ లేదన్నారు. అయ్యర్ కెప్టెన్సీపై మీడియాలో వస్తున్న ఊహాగానాలు కేవలం పుకానేనని.. ఇందులో ఎలాంటి నిజం లేదన్నారు. వాస్తవానికి ఆసియా కప్‌కు ఎంపిక చేసిన జట్టులో అయ్యర్‌కు చోటు కల్పించకపోవడంపై పెద్ద ఎత్తున చర్చ సాగింది. బీసీసీఐ నిర్ణయంపై మాజీ ఆటగాళ్లతో పాటు క్రికెట్ నిపుణులు తప్పుపట్టారు. స్థిరంగా ఆడుతూ వస్తున్న ఆటగాడిని ఎందుకు కీలకమైన టోర్నీకి ఎంపిక చేయలేదని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో సైతం అభిమానులు తమ అసంతృప్తిని వెళ్లగక్కారు. కనీసం రిజర్వ్ ఆటగాళ్ల జాబితాలోనే అయ్యర్ పేరును చేర్చకపోవడంపై ధ్వజమెత్తారు. అయితే, బెంచ్‌పై కూర్చోబెట్టాల్సి వస్తే.. అతని ఆత్మవిశ్వాసంపూ ప్రతికూల ప్రభావం చూపుతుందని బీసీసీఐ భావించిందని సమాచారం. జట్టును ప్రకటించిన సమయంలో చీఫ్ సెలెక్టర్ అజీత్ అగార్కర్ అయ్యర్‌కు చోటు కల్పించకపోవడంపై మాట్లాడారు. ఈ విషయంలో అయ్యర్‌ది ఏం తప్పులేదని.. తమది కూడా ఎలాంటి తప్పులేదరన్నారు. జట్టులో కేవలం 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపిక చేయగలమని.. ప్రస్తుతం అవకాశాల కోసం నిరీక్షించాల్సిందేనని స్పష్టం చేశాడు. వాస్తవానికి అయ్యర్ చాంపియన్స్ ట్రోఫీలో అద్భుతంగా రాణించాడు. ఐదు మ్యాచుల్లో 243 పరుగులు చేశాడు. అలాగే, ఐపీఎల్‌లోనూ పరుగుల వరద పారించాడు. 17 మ్యాచ్‌ల్లో 604 పరుగులు చేశాడు. 50.33 సగటు, 175.07 స్ట్రయిక్ రేట్‌తో పరుగులు చేశాడు. ఇందులో ఆరు హాఫ్ సెంచరీలు ఉండగా.. టాప్ స్కోర్ 97 నాటౌట్. టీ20 ప్రపంచకప్ గెలిచినప్పటి నుంచి అయ్యర్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. గత 26 టీ20 మ్యాచ్‌లలో 949 పరుగులు చేశాడు.

## అస్మదీయుడికి అందలం తన క్లబ్ ఆఫీస్‌బేరర్‌కు సీఈవో పదవి




హెచ్‌సీఏ తాత్కాలిక అధ్యక్షుడు దల్జీత్‌సింగ్ లీలలుహైదరాబాద్ క్రికెట్ అసోసియేషన (హెచ్‌సీఏ)లో ఉల్లంఘనల పర్వం కొనసాగుతూనే ఉన్నది. ఇప్పటికే ఫోర్జరీ కేసులో పలువురు ఆఫీస్ బేరర్లు జైలు శిక్ష అనుభవిస్తుండగా, తాత్కాలిక అధ్యక్షుడిగా గద్దెనెక్కిన దల్జీత్‌సింగ్ నిబంధనలను ఉల్లంఘిస్తూనే ఉన్నాడు. అసోసియేషన్ రూల్స్‌కు విరుద్ధంగా వార్షిక సర్వసభ్య సమావేశం(ఏజీఎమ్) నిర్వహణ, 57 క్లబ్‌లపై మళ్లీ నిషేధంతో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న దల్జీత్‌సింగ్ మరో నిర్వాకానికి తెరతీశాడు. హెచ్‌సీఏ వ్యవహారాల పర్యవేక్షణకు హైకోర్టు ఏకసభ్య కమిటీ నియమించినా..తాను మాత్రం అడ్డదారుల్లో అస్మదీయులను అందలం ఎక్కిస్తున్నాడు. ఓవైపు సీఈవో పదవి కోసం ఇంటర్వ్యూలు జరుగుతుండగా, ఇది వరకు తన కుటుంబానికి చెందిన క్లబ్‌లో ఆఫీస్ బేరర్‌గా పనిచేసిన ఇంతియాజ్‌ఖాన్‌ను తాత్కాలిక సీఈవోగా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చాడు. అయితే ఇంతియాజ్‌కు సుదీర్ఘ అనుభవం ఉందని పేర్కొన్న దల్జీత్.. తన క్లబ్‌లో ఆఫీస్ బేరర్ అన్న విషయాన్ని బయటకు పొక్కనీయలేదు. హెచ్‌సీఏ రూల్స్‌కు ఇది విరుద్ధం : శ్రీధర్హెచ్‌సీఏ తాత్కాలిక సీఈవో నియామకం పూర్తిగా అసోసియేషన్ రూల్స్‌కు విరుద్ధమని మాజీ కార్యవర్గ సభ్యుడు చిట్టి శ్రీధర్ పేర్కొన్నాడు. దల్జీత్‌సింగ్‌కు చెందిన అమీర్‌పేట, ఖల్సా క్రికెట్ క్లబ్‌లలో సంయుక్త కార్యదర్శిగా పనిచేసిన ఇంతియాజ్‌ఖాన్‌ను సీఈవో చేసి పరస్పర విరుద్ధ ప్రయోజనాలకు పాల్పడ్డాడు.

# పాక్‌తో భారత్ ఆడుతుందా క్రీడా మంత్రిత్వ శాఖ క్లారిటీ




ఆసియా కప్ 2025) దగ్గర పడుతోంది. ఈ క్రమంలో ఇండియా, పాకిస్తాన్‌మ్యాచుల గురించి పెద్ద చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే భారత్ పాకిస్తాన్‌తో ఆడాలా వద్దా అనే విషయంలో క్రీడా మంత్రిత్వ శాఖ కీలక ప్రకటన చేసింది. ఆ సందేహాలన్నింటికీ ఫుల్‌స్టాప్ పెట్టింది. ద్వైపాక్షిక మ్యాచ్‌లకు నోభారత్, పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక క్రీడా ఈవెంట్‌లు జరగవు. అంటే, భారత జట్టు పాకిస్తాన్‌లో ఆడేందుకు వెళ్లదు, అలాగే పాకిస్తాన్ జట్టు ఇండియాలో ఆడేందుకు రాదు. ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు. ఇది కేవలం క్రికెట్‌కు మాత్రమే కాదు, ఇతర క్రీడలకు కూడా వర్తిస్తుంది. కానీ, ఇంటర్నేషనల్ లేదా మల్టీనేషనల్ ఈవెంట్‌ల విషయంలో ఫ్లెక్సిబిలిటీ ఉంటుందని క్రీడా మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇంటర్నేషనల్ ఈవెంట్‌లలో గ్రీన్ సిగ్నల్ ఇంటర్నేషనల్ టోర్నమెంట్‌లలో భారత్, పాకిస్తాన్ జట్లు ఆడేందుకు అవకాశం ఉంది. అంటే రాబోయే ఆసియా కప్‌లో భారత జట్టు పాకిస్తాన్‌తో ఆడుతుంది. అయితే,కప్‌లో కూడా పాకిస్తాన్ మహిళల జట్టు తమ ఈ మ్యాచ్‌లు భారత్‌లో లేదా పాకిస్తాన్‌లో కాకుండా, న్యూట్రల్ వేదికల్లో జరుగుతాయి. అందుకే, ఈ సారి ఆసియా కప్‌ను ఇండియా హోస్ట్ చేస్తున్నా, అన్ని మ్యాచ్‌లూ యూఏఈలో జరగనున్నాయి. అలాగే, ఈ ఏడాది పాకిస్తాన్ హోస్ట్ చేసిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు తన మ్యాచ్‌లన్నీ దుబాయ్‌లో ఆడింది. వరల్డ్ కప్‌లోనూ అదే ఫార్ములావచ్చే ఏడాది భారత్‌లో జరగబోయే మహిళల వరల్డ్ కప్‌లో కూడా పాకిస్తాన్ మహిళల జట్టు తమ మ్యాచ్‌లన్నీ శ్రీలంకలో ఆడనుంది. అలాగే, 2026 టీ20 వరల్డ్ కప్‌లో ఇండియా వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ కూడా శ్రీలంకలోనే జరుగుతుంది. ఇండియా హోస్ట్‌గా ఉన్నప్పటికీ. ఈ న్యూట్రల్ వేదికల ఫార్ములాతో రెండు జట్లూ తమ అభిమానులకు హై వోల్టేజ్ మ్యాచ్‌లను అందించనున్నాయి. వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ గురించి కూడా..ఇటీవల వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ గురించి కూడా చర్చ జరిగింది. ఈ టోర్నమెంట్‌లో ఇర్ఫాన్ పఠాన్, యూసఫ్ పఠాన్, శిఖర్ ధవన్, యువరాజ్ సింగ్ వంటి ఆటగాళ్లు ఇండియా ఛాంపియన్స్ ఆడారు. వీళ్లు పాకిస్తాన్ జట్టుతో రెండు సార్లు, అందులో ఫైనల్ కూడా ఆడకుండా నిరాకరించారు. కానీ, ఈ టోర్నమెంట్ ఏ అధికారిక క్రికెట్ బోర్డ్ ఆధ్వర్యంలో జరగలేదు. అంతర్జాతీయ స్థాయి కూడా కాదు. కాబట్టి ఈ నిర్ణయం అధికారిక క్రికెట్‌కు సంబంధం లేదు.

## సలీమా సారథ్యంలో ఆసియా టోర్నీకి భారత జట్టు

**న్యూఢిల్లీ:** హంగ్జౌ(చైనా) వేదికగా సెప్టెంబర్ 5 నుంచి 14వ తేదీ వరకు జరిగే ఆసియా కప్ టోర్నీ కోసం భారత మహిళల హాకీ జట్టును ప్రకటించారు. గురువారం సమావేశమైన హాకీ ఇండియా(హెచ్ఐ) సెలెక్షన్ కమిటీ స్టార్ మిడ్‌ఫీల్డర్ సలీమా టెటె సారథ్యంలో 20 మందితో కూడిన టీమ్‌ను ఎంపిక చేసింది. పూల్-బిలో భారత్‌తో పాటు జపాన్, థాయ్‌లాండ్, సింగపూర్ ఉన్నాయి. తమ తొలి మ్యాచ్‌లో సెప్టెంబర్ 5న థాయ్‌లాండ్‌తో టీమ్ఇండియా తలపడుతుంది.ఆ తర్వాత జపాన్, సింగపూర్‌తో ఆడుతుంది. ఆసియా కప్ టోర్నీకి జట్టు ఎంపికపై చీఫ్ కోచ్ హరేంద్రసింగ్ సంతోషం వ్యక్తం చేశారు. అనుభజ్ఞులు, యువ ప్లేయర్లతో జట్టు సమతూకంగా కనిపిస్తున్నదని అన్నారు. ఆసియా తమ తొలి మ్యాచ్‌లో సెప్టెంబర్ 5న థాయ్‌లాండటోర్నీ మిడ్‌ఫీల్డర్ సలీమా టెటె సారథ్యంలో కోసం అన్ని విధాలుగా సిద్ధమయ్యామని పేర్కొన్నారు. ఆసియా కప్ టైటిల్ గెలిచిన జట్టు వచ్చే ఏడాది జరిగే హాకీ ప్రపంచకప్ టోర్నీకి నేరుగా అర్హత సాధిస్తుంది.

# త్వరలో భారత్‌లో ఓపెన్ ఏఐ తొలి ఆఫీస్ ఉద్యోగ నియామకాలు చేపట్టిన సంస్థ.




చాట్‌జీపీటీ మాతృసంస్థ ఓపెన్‌ఏఐ భారత్‌లో తన కార్యకలాపాలను విస్తరించడంపై ప్రత్యేకంగా దృష్టిపెట్టింది. ఇందులో భాగంగానే ఇటీవలే 'చాట్‌జీపీటీ గో' పేరుతో సరికొత్త, చవకైన సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. కేవలం రూ.399కే ఈ ప్లాన్‌ను అందుబాటులోకి తెచ్చింది. భారత్‌లో ఓపెన్ ఏఐ టూల్స్‌కు మంచి డిమాండ్ దృష్ట్యా భారత వినియోగదారులకు చవకైన సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను తెచ్చింది. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌లో తన తొలి ఆఫీస్‌ను ఓపెన్ చేసేందుకు సిద్ధమైనట్లు తెలిసింద ఈ ఏడాది చివరికల్లా దేశరాజధాని న్యూ ఢిల్లీ లో కార్యాలయం ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భారత్‌లో చాట్ జీపీటీ వినియోగం గణనీయంగా పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే ఉద్యోగ నియామకాలు కూడా చేపట్టినట్లు తెలిపాయి. ఈ మేరకు కంపెనీ వర్గాలను ఊటంకిస్తూ ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ నివేదించింది. మరోవైపు భారత్‌లో ఏఐకి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ఓపెన్ ఏఐ సీఈవో సామ్ ఆల్ట్‌మాన్‌అన్నారు. భారత్‌లో తొలి ఆఫీస్‌ను ప్రారంభించి స్థానిక టీమ్‌ను ఏర్పాటు చేయడం, ఆ మిషన్‌కు కట్టుబడి భారత్‌లో కృత్రిమ మేధను మరింత అందుబాటులోకి తెస్తామన్న నిబద్ధతకు ఇది తొలి మొట్టు అని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.

# ప్రీ ఐపీఓ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్




కంపెనీల పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ) ప్రక్రియల్లో అనధికారిక లేదా అనియంత్రిత (గ్రే మార్కెట్) కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రీ-ఐపీఓ షేర్ ట్రేడింగ్ కోసం నియంత్రిత ప్లాట్‌ఫామ్‌ను ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నట్లు సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే సంకేతాలిచ్చారు. ఫిక్కీ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఐపీఓ షేర్ల కేటాయింపు, లిస్టింగ్‌కు మధ్య మూడు రోజుల సమయంలో నియంత్రిత వాతావరణంలో కంపెనీ షేర్లలో ట్రేడింగ్ నెరిపేందుకు ఈ కొత్త ప్లాట్‌ఫామ్ వీలు కల్పించనుంది. ప్రస్తుతం ఈ మూడు రోజుల సమయంలో జరిగే గ్రే మార్కెట్ లావాదేవీలను కొత్త వేదిక భర్తీ చేయనుం ది."ఏదైనా కంపెనీ స్టాక్ మార్కెట్లో షేర్లను నమోదు చేసే ముందు వెల్లడించిన సమాచారం ఆ కంపెనీలో పెట్టుబడులపై నిర్ణయం తీసుకునేందుకు సరిపోదు. క్యాపిటల్ మార్కెట్‌ను మరింత విస్తృతం చేయడంతోపాటు ఇన్వెస్టర్ల ప్రయోజనాలను రక్షించేందుకు ప్రీ- ఐపీఓ షేర్ ట్రేడింగ్‌కు నియంత్రిత వేదికను పైలట్ పద్ధతిన ప్రవేశపెట్టాలనుకుంటున్నాం. ప్రీ-ఐపీఓ కంపెనీలు నిర్దేశిత సమాచారం వెల్లడించడం ద్వారా ఈ ప్లాట్‌ఫామ్‌లో షేర్ల ట్రేడింగ్ అవకాశాన్ని ఎంచుకోవచ్చ"ని పాండే అన్నారు. ఈ ప్లాట్‌ఫామ్ అందుబాటులోకి వస్తే అనియంత్రిత వేదికలపై అన్ లిస్టెడ్ షేర్ల ట్రేడింగ్‌కు అడ్డుకట్ట పడనుందన్నారు. ప్రస్తుతం ఏదైనా కంపెనీ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ గడువు ముగిసిన తర్వాత స్టాక్ ఎక్స్చేంజీల్లో షేర్ల నమోదుకు కనీసం 3 రోజులు పడుతుంది. ఈ సమయంలో గ్రే మార్కెట్‌లో ఆ కంపెనీ షేర్ల అనధికారిక ట్రేడింగ్ జరుగుతోంది. ఇందులో నష్ట అవకాశాలున్నప్పటికీ, ఇన్వెస్టర్లు ప్రీ-లిస్టింగ్ షేర్లను చేజిక్కించుకునేందుకు ఎగబడుతున్న నేపథ్యంలో సెబీ ఇందుకోసం నియంత్రిత వేదికను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది. ఈక్విటీ డెరివేటివ్‌ల గడువు పెంపుఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ అండ్ ఓ) ట్రేడింగ్‌లో చిన్న మదుపరుల పాత్రను తగ్గించేందుకు సెబీ మరో చర్య చేపట్టబోతోంది. హెడ్జింగ్ అవసరాలకు, దీర్ఘకాలిక పెట్టుబడుల రక్షణకు మాత్రమే ఉపయోగపడేలా ఈక్విటీ డెరివేటివ్ కాంట్రాక్టుల కాలపరిమితిని క్రమపద్ధతిలో పెంచాలనుకుంటున్నట్లు సెబీ చైర్మన్ పాండే ఫిక్కీ సదస్సులో తెలిపారు. "దీర్ఘకాలిక సాధనాల ద్వారా డెరివేటివ్‌ల నాణ్యతను పెంచుతూనే క్యాష్ ఈక్విటీ మార్కెట్‌ను మరింత విస్తృతం చేసేందుకు సెబీ మార్గాలను అన్వేషిస్తోంది. డెరివేటివ్ సాధనాల గడువు పెంపుపై మార్కెట్ సంబంధిత వర్గాలతో సంప్రదింపులు జరపనున్న"ట్లు పాండే చెప్పారు.

# కస్టమర్లకు షాకిచ్చిన ఎయిర్‌టెల్ ఇక అందరు ఇష్టపడే ఆ పాపులర్ ప్లాన్ నిలిపివేత




దేశ టెలికాం రంగంలో పెద్ద మార్పులు నిరంతరం కనిపిస్తున్నాయి. మొదట జియో తన ప్రారంభ ప్రణాళికను మార్చింది. ఇప్పుడు ఎయిర్‌టెల్ కూడా అదే మార్గాన్ని అనుసరించి తన ప్రసిద్ధ రూ. 249 ప్రీపెయిడ్ ప్యాక్‌ను నిలిపివేసింది. ఈ చర్య కారణంగా లక్షలాది మంది వినియోగదారులపై ప్రభావం పడనుంది. 249 ప్యాక్ ఎందుకు ప్రత్యేకమైనది?: తక్కువ ధరకు సరైన డేటా బ్యాలెన్స్, కాలింగ్ కోరుకునే వినియోగదారు లలో ఈ ఎయిర్‌టెల్ ప్యాక్ బాగా ప్రాచుర్యం పొందింది. దీనిలో కస్టమర్‌లు 1%+దీ% హై-స్పీడ్ డేటా, అపరిమిత కాలింగ్, ప్రతిరోజూ 100 %వామీ%లను పొందారు. దీని చెల్లుబాటు 24 రోజులు. దీనితో పాటు వినియోగదారులు స్పామ్ కాల్ అలర్ట్, ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్, హెలోట్యూన్స్‌లకు ఉచిత యాక్సెస్ వంటి అదనపు ఫీచర్లను కూడా పొందారు. 249 ప్యాక్ ఎందుకు ప్రత్యేకమైనది?: తక్కువ ధరకు సరైన డేటా బ్యాలెన్స్, కాలింగ్ కోరుకునే వినియోగదారు లలో ఈ ఎయిర్‌టెల్ ప్యాక్ బాగా ప్రాచుర్యం పొందింది. దీనిలో కస్టమర్‌లు 1%+దీ% హై-స్పీడ్ డేటా, అపరిమిత కాలింగ్, ప్రతిరోజూ 100 %వామీ%లను పొందారు. దీని చెల్లుబాటు 24 రోజులు. దీనితో పాటు వినియోగదారులు స్పామ్ కాల్ అలర్ట్, ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్, హెలోట్యూన్స్‌లకు ఉచిత యాక్సెస్ వంటి అదనపు ఫీచర్లను కూడా పొందారు. ఇప్పుడు మీకు 299 రూపాయల కొత్త ఆప్షన్: కంపెనీ ఈ ప్యాక్‌ను తన వెబ్‌సైట్, ఎయిర్‌టెల్ థాంక్స్ యాప్ నుండి తొలగించింది. ఇప్పుడు దాని స్థానంలో చౌకైన రోజువారీ డేటా ప్లాన్ రూ. 299 నుండి ప్రారంభమవుతుంది. ఈ ప్యాక్ రోజుకు 1%+దీ% డేటా, అపరిమిత కాలింగ్, 100 %వామీ% లను కూడా అందిస్తుంది. కానీ దీని చెల్లుబాటు 28 రోజులు. అంటే మీరు రూ. 249 కంటే రూ. 50 ఎక్కువ ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే కస్టమర్లకు 4 రోజుల అదనపు చెల్లుబాటు కూడా లభిస్తుంది. ఇప్పుడు మీకు 299 రూపాయల కొత్త ఆప్షన్: కంపెనీ ఈ ప్యాక్‌ను తన వెబ్‌సైట్, ఎయిర్‌టెల్ థాంక్స్ యాప్ నుండి తొలగించింది. ఇప్పుడు దాని స్థానంలో చౌకైన రోజువారీ డేటా ప్లాన్ రూ. 299 నుండి ప్రారంభమవుతుంది. ఈ ప్యాక్ రోజుకు 1 డేటా, అపరిమిత కాలింగ్, 100 %వామీ% లను కూడా అందిస్తుంది. కానీ దీని చెల్లుబాటు 28 రోజులు. అంటే మీరు రూ. 249 కంటే రూ. 50 ఎక్కువ ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే కస్టమర్లకు 4 రోజుల అదనపు చెల్లుబాటు కూడా లభిస్తుంది. జియో కూడా అలాంటి చర్యనే తీసుకుంది: ఎయిర్‌టెల్ మాత్రమే కాదు, జియో కూడా ఇటీవల తన రూ. 249 ప్యాక్‌ను నిలిపివేసింది. జియో ఈ ప్యాక్ కూడా రోజుకు 1%+దీ% డేటాను, 28 రోజుల చెల్లుబాటును అందించేది. ఇప్పుడు జియోలోని చౌకైన ప్యాక్ కూడా రూ. 299 నుండి ప్రారంభమవుతుంది. జియో కూడా అలాంటి చర్యనే తీసుకుంది: ఎయిర్‌టెల్ మాత్రమే కాదు, జియో కూడా ఇటీవల తన రూ. 249 ప్యాక్‌ను నిలిపివేసింది. జియో ఈ ప్యాక్ కూడా రోజుకు 1%+దీ% డేటాను, 28 రోజుల చెల్లుబాటును అందించేది. ఇప్పుడు జియోలోని చౌకైన ప్యాక్ కూడా రూ. 299 నుండి ప్రారంభమవు తుంది. ఇప్పటికీ రూ. 249 ప్యాక్‌ను అందిస్తోంది: ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ప్రస్తుతం రూ. 249 ప్యాక్‌ను అందిస్తున్న ఏకైక కంపెనీ వోడాఫోన్ ఐడియా మాత్రమే. ఈ ప్యాక్ రోజుకు 1 డేటా, అపరిమిత కాలింగ్, 100 లను అందిస్తుంది. అటువంటి పరిస్థితిలో తక్కువ బడ్జెట్ కస్టమర్లకు ప్రస్తుతం మాత్రమే మిగిలి ఉన్న ఏకైక ఎంపిక. %ఎఱ% ఇప్పటికీ రూ. 249 ప్యాక్‌ను అందిస్తోంది: ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ప్రస్తుతం రూ. 249 ప్యాక్‌ను అందిస్తున్న ఏకైక కంపెనీ వోడాఫోన్ ఐడియా మాత్రమే. ఈ ప్యాక్ రోజుకు 1%డేటా, అపరిమిత కాలింగ్, 100 లను అందిస్తుంది. అటువంటి పరిస్థితిలో తక్కువ బడ్జెట్ కస్టమర్లకు ప్రస్తుతం మాత్రమే మిగిలి ఉన్న ఏకైక ఎంపిక.

# బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.



భారతీయులకు బంగారం కేవలం పెట్టుబడి సాధనంగానే కాకుండా సాంస్కృతిక పరమైన ప్రాముఖ్యత కూడా ఉంది. అందుకే బంగారం ధరలపై నిత్యం ఓ కన్నేసి ఉంచాలి. ధరల హెచ్చుతగ్గులను బట్టి వేగంగా నిర్ణయం తీసుకునేబంగారం అవకాశం ఉంటుంది .సాంస్కృతిక పరమైన ప్రాముఖ్యత ఇక కొన్ని రోజులుగా దేశంలో బంగారం ధరలు తగ్గుతున్న విషయం తెలిసిందే. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ప్రస్తుతం దేశంలో 10 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర బంగారం స్వల్పంగా తగ్గి రూ. 1,00,760కు చేరు కుంది. బంగారం 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ92,310గా ఉంది. కిలో వెండి ధర రూ. 1,16,100గా ఉంది. 10 గ్రాముల ప్లాటినం ధర రూ. 37,330

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తమ్ముడు నీ ప్రతీ మాట నా హృదయాన్ని తాకింది



మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే సందర్భంగా అభిమానులతో పాటు సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులు బర్త్‌డే శుభాకాంక్షలు తెలియ జేస్తున్నారు. అయితే చిరంజీవి సోదరుడు పవన్ కళ్యాణ్ ముందు రోజే చాలా ఎమోషనల్‌గా తన అన్నయ్యకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలో చిరంజీవి చాలా సంతోషిస్తూ..తమ్ముడికి ప్రేమతో ఎమోషనల్ నోట్ విడుదల చేశారు. జన సైన్యాధ్యక్షుడికి విజయోస్తు! తమ్ముడు కల్యాణ్‌ప్రేమతో పంపిన పుట్టిన రోజు శుభాకాంక్షలు అందాయి.ప్రతీ మాట.. ప్రతీ అక్షరం నా హృదయాన్ని తాకింది. అన్నయ్యగా నన్ను చూసి నువ్వెంత గర్విస్తున్నావో.. ఓ తమ్ముడిగా నీ విజయాల్ని, నీ పోరాటాన్ని నేను అంతగా ఆస్వాదిస్తున్నాను. నీ కార్యదీక్షత, పట్టుదల చూసి ప్రతీ క్షణం గర్వపడుతూనే ఉన్నా. నిన్ను నమ్మినవాళ్లకు ఏదో చేయాలన్న తపనే నీకు ఎప్పటికప్పుడు కొత్త శక్తిని ఇస్తుంది. ఈ రోజు నీ వెనుక కోట్లాదిమంది జనసైనికులు ఉన్నారు. ఆ సైన్యాన్ని ఓ రాజువై నడిపించు. వాళ్ల ఆశలకు, కలలకు కొత్త శక్తినివ్వు. అభిమానుల ఆశీర్వాదం, ప్రేమ నీకు మెండుగా లభిస్తూనే ఉండాలి. ఓ అన్నయ్యగా నా ఆశీర్వచనాలు ఎప్పుడూ నీతోనే ఉంటాయి. నీ ప్రతీ అడుగులోనూ విజయం నిన్ను వరించాలని ఆ భగవంతుడ్ని కోరుకొంటున్నాను అని చిరు పోస్ట్ పెట్టారు.ఇక చిరంజీవి బర్త్ డే సందర్భంగా సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన పేరు మీద పలు సేవా కార్యాక్రమాలు నిర్వహిస్తున్నారు. మరోవైను చిత్ర నిర్మాతలు మెగాస్టార్ అభిమానుల కోసం పలు సర్‌ప్రైజ్‌లు ప్లాన్ చేస్తున్నారు. చిరంజీవి- అనీల్ రావిపూడి మూవీ టైటిల్ మరి కొద్ది నిమిషాలలో రివీల్ చేయనున్నారు. అలానే చిరు-బాబీ కాంబోలో రూపొందనున్న ప్రాజెక్ట్ అప్‌డేట్ సాయంత్రం ఇవ్వనున్నారు. ఈ రోజు అంతా కూడా మెగా మానియాలోసినీప్రియులుముద్దవ్వడం ఖాయం.

# మెగా 157 గ్లింప్స్ విక్టరీ టచ్‌తో అదరగొట్టేశారుగా

మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు 2025 పుట్టినరోజు (ఆగస్ట్ 22) మరపురాని వేడుకగా మారబోతోంది. ఫ్యాన్స్ ఆశించినట్లుగానే క్రేజీ అప్‌డేట్స్ వరుసబెట్టి వచ్చేస్తున్నాయి. మెగా అభిమానులు మాత్రమే కాదు, సినీ ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిరంజీవి అనిల్ రావిపూడి సినిమా టైటిల్, గ్లింప్స ఎట్టకేలకి విడుదలైంది.చిరంజీవి -అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా టైటిల్‌ను అధికారికంగా ఖరారు చేశారు. "మన శంకర వరప్రసాద్ గారు అనే టైటిల్ కొద్ది రోజులుగా ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతుండగా, అదే టైటిల్‌ని అఫీషియల్‌గా ప్రకటించారు. ఈ టైటిల్‌ను విక్టరీ వెంకటేష్ వాయిస్ ఓవర్‌తో అందించడం స్పెషల్ హైలైట్.చిరంజీవి, వెంకటేష్ మధ్య మంచి స్నేహబంధం ఉండటంతో, ఈ ప్రాజెక్ట్‌లో వెంకీ కీలక పాత్రలో కనిపించనున్నారు. గ్లింప్స్ లో చిరంజీవి సూట్ ధరించి సిగరెట్ తాగుకుంటూ అలా వస్తుండడం చూసి ఫ్యాన్స్ ఆనందం అంతా ఇంతా కాదు. చివరిలో గుర్రం పట్టుకొని నడుచుకుంటూ వచ్చే షాట్ కూడా అదిరిపోయింది. ఇక మన శంకర వర ప్రసాద్ గారు పండక్కి వస్తున్నారు అంటూ వెంకీ చెప్పడం మరో హైలైట్ అయింది. ఈ సినిమా




2026 సంక్రాంతికి థియేటర్లలోకి రాబోతోంది. గతంలో అనిల్ వెంకటేష్ కాంబినేషన్‌లో వచ్చిన ఎఫ్2, ఎఫ్3 వంటి హిట్ కామెడీ ఎంటర్‌టైనర్లు సంక్రాంతికి రిలీజై ఘన విజయం సాధించిన నేపథ్యం చూస్తే, ఈసారి కూడా అదే మ్యాజిక్ రిపీట్ కావొచ్చన్న అంచనాలు బలపడుతున్నాయి.చిరంజీవి నటిస్తున్న ఫ్యాంటసీ డ్రామా 'విశ్వంభర' నుంచి గ్లింప్స్ ఇప్పటికే రిలీజ్ కాగా, ఇది అలరించింది. ఈ చిత్రం 2026 వేసవిలో థియేటర్లలోకి వచ్చే అవకాశముంది. ఇక ఈ రోజు సాయంత్రం చిరంజీవి %-% బాబీ కొల్లి కాంబోలో మరో కొత్త సినిమా అనౌన్స్‌మెంట్ ఉంటుంది. 'వాల్తేరు వీరయ్య' తరహాలోనే మాస్ మజా ఉన్న సినిమా ఉండబోతుందని సమాచారం. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించనుంది.

# హానెస్ట్‌గా తీసిన సినిమాలు అరుదుగా వస్తాయి.

పరదా చాలా కొత్త కథ. తెలుగు సినిమాలోనే కాదు.. ఇండియన్ సినిమాలోనూ ఇది అరుదైన కథ. డైరెక్టర్ ఈ కథ చెప్పినప్పుడు ఒక ఛాలెంజ్‌గా అనిపించింది. ప్రీమియర్స్ చూసిన చాలామంది నేను కళ్లతోనే కాదు, బాడీ లాంగ్వేజ్, వాయిస్‌తో కూడా యాక్ట్ చేయగలనని అంటుంటే చెప్పలేనంత ఆనందమేసింది.' అని అనుపమ పరమేశ్వరన్ అన్నారు ఆమె ప్రధాన పాత్రలో రూపొందిన చిత్రం 'పరదా'. ప్రవీణ్ కాండ్రేగుల దర్శకుడు. శ్రీనివాసులు పి.వి, శ్రీధర్ మక్కువ, విజయ్ డొంకాడ నిర్మాతలు.(శుక్రవారం) ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం అనుపమ విలేకరులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. 'ఒక యాక్టర్‌కి ఇలాంటి హానెస్ట్‌గా తీసిన సినిమాలు అరుదుగా దొరుకుతాయి. నేను ఎంతో కనెక్టయిన కథ ఇది.ఒక అమ్మాయి మాత్రమే దాన్ని అర్థం చేసుకోగలదు. సెలబ్రేట్ చేసుకునే సినిమాలతో పాటు ఇలా ఆలోచింపజేసే సినిమాలు కూడా రావాలి. మేము నిజాయితీగా ఓ ప్రయత్నం చేశాం. ఆడియన్స్ యాక్సెప్ట్ చేస్తారని నమ్మకంతో ఉన్నాం.' అని అనుపమ ఆశాభావం వెలిబుచ్చారు. 'పరదా' ఒక బోల్డ్ అటెంప్ట్ అనీ, ఈ సినిమా చూస్తున్నప్పుడు ఒక్క సెకండ్ ఆలోచించగలిగినా అది నేను సక్సెస్‌గా భావిస్తానని అనుపమ చెప్పారు. 'దర్శన, సంగీతలతో కలిసి నటించడం ఓ గొప్ప ఎక్స్‌పీరియన్స్. గోపీసుందర్ సంగీతం ఈ సినిమాకు ప్రధాన బలం. తప్పకుండా అందరికీ నచ్చే 'పరదా". అని అనుపమ పరమేశ్వరన్





# రామ్ ఎనర్జిటిక్ అవతారం

హీరో రామ్ పోతినేని నటిస్తున్న మాస్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. మహేష్‌బాబు.పి దర్శకుడు. ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించిందని మేకర్స్ చెబుతున్నారు. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్‌ని గురువారం అధికారికంగా మేకర్స్ తెలియజేశారు. నవంబర్ 28న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది.ఈ సందర్భంగా విడుదల చేసిన రిలీజ్‌డేట్ పోస్టర్‌లో రామ్ ట్కస్టైలిష్‌గా ఎనర్జిటిక్ అవతారంలో కనిపిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో కన్నడ అగ్రనటుడు ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు. రావురమేశ్, మురళీశర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేశ్, ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: సిద్ధార్థ్ నుని, సంగీతం: వివేక్ అండ్ మెర్విన్, సమర్పణ: గుల్షన్ కుమార్, భూషణ్‌కుమార్, టి.సిరీస్ ఫిల్మ్స్




# కొత్తపల్లిలో ఒకప్పుడు సినిమా స్ట్రీమింగ్

కేరాఫ్ కంచరపాలెం ఇప్పటికీ అడియన్స్ మదిలో నిలిచిన సూపర్ హిట్ చిత్రం. ఈ సినిమాతోపాటు ఉమామహేశ్వర ఉగ్రరూపశ్య వంటి విభిన్న కంటెంట్ చిత్రాలను నిర్మించి జనాలకు దగ్గరయ్యారు నిర్మాత డాక్టర్ ప్రవీణ. ఇక ఇప్పుడు నిర్మాతగా కాకుండా దర్శకురాలిగా మారి చేసిన కొత్త సినిమా కొత్తపల్లిలో ఒకప్పుడు.ఓటీటీలోకి వచ్చేసిన క్రేజీ మూవీ.. కొత్తపల్లిలో ఒకప్పుడు సినిమా స్ట్రీమింగ్ ఎక్కడంటే..చిన్న సినిమాగా వచ్చి మంచి విజయాలను అందుకున్నవి చాలానే ఉన్నాయి. వాటిలో కొత్తపల్లిలో ఒకప్పుడు అనే సినిమా ఒకటి. విలేజ్ రస్టిక్ డ్రామాగా వచ్చిన ఈ సినిమా జులై 18న విడుదలైంది. ఈ చిత్రానికి ప్రవీణ పరుచూరి దర్శకత్వం వహించారు. ఆమె గతంలో కేరాఫ్ కంచరపాలెం, ఉమామహేశ్వర ఉగ్రరూపస్య వంటి చిత్రాల నిర్మాతగా, నటిగా పేరు తెచ్చుకున్నారు. ఈ సినిమాను రానా దగ్గుబాటి సమర్పించారు, గోపాలకృష్ణ పరుచూరి, ప్రవీణ పరుచూరి నిర్మించారు. థియేటర్స్ లో విడుదలైన ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక ఈ సినిమాను ఓటీటీలో చూడటానికి ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.6 ఏళ్ల వయసు లోనే ఎంట్రీ.. అవకాశాలు లేక ఆత్మహత్య చేసుకోవాలనుకుంది.. ఇప్పుడు ఆమె టాప్ సింగర్ ఇక ఈ సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ఇప్పటికే ఎన్నో సూపర్ హిట్ సినిమాలు అందించిన ఆహా. ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ సినిమా ఆహాలోకి వచ్చేసింది. ఇప్పుడు ఈ సినిమా ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహాలోకి అందుబాటులోకి గోపాలకృష్ణ పరుచూరి, ప్రవీణ పరుచూరి వచ్చేసింది. ఆగస్టు 22న ఆహాలో కొత్తపల్లిలో ఒకప్పుడు సినిమా స్ట్రీమింగ్ అవుతుంది.కథ విషయానికొస్తే.. 1997లో విశాఖ జిల్లాలోని కొత్తపల్లి అనే చిన్న గ్రామంలో కథ జరుగుతుంది. అప్పన్న (రవీంద్ర విజయ్) అనే వడ్డీ వ్యాపారి గ్రామస్థులను అధిక వడ్డీలతో ఇబ్బంది పెడుతుంటాడు. రామకృష్ణ (మనోజ్ చంద్ర) అనే యువకుడు అప్పన్న దగ్గర పనిచేస్తూ, రికార్డింగ్ డాన్స్ ద్వారా డబ్బు సంపాదించాలని ప్రయత్నిస్తాడు. అతను రెడ్డి గారి (బెనర్జీ) మనవరాలితో ప్రేమలో ఉంటాడు, కానీ ఆమెతో డాన్స్ ఆడించేందుకు ఆదిలక్ష్మి (ఉషా బోనెల) అనే యువతితో పరిచయం పెంచుకుంటాడు. ఒక సంఘటనలో రామకృష్ణ, ఆదిలక్ష్మిలకు ఊరి పెద్ద రెడ్డి గారు పెళ్లి చేయమని తీర్పు చెబుతాడు. అప్పన్న ఆకస్మిక మరణం, గ్రామస్థులు అతన్ని దేవుడిగా కొలవడం, రెడ్డి గారి ప్రతిష్ఠకు సంబంధించిన నిర్ణయాలు కథలో మలుపులు తెస్తాయి. ఆతర్వాత ఏం జరిగింది అనేది సినిమాలో చూడాలి.




# చర్చలు ఫలించాయి షూటింగులు షురూ

టాలీవుడ్‌లో 18 రోజులుగా షూటింగులు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఫిల్మ్ ఛాంబర్, నిర్మాతలు, ఫెడరేషన్ మధ్య జరుగుతున్న వివాదానికి తెర పడింది. గురువారం జరిగిన చర్చలు సఫలం అయ్యాయి. దాంతో శుక్రవారం నుంచి షూటింగ్‌లు పునః ప్రారంభం కానున్నాయి. దాదాపు 18 రోజుల తర్వాత టాలీవుడ్‌లో షూటింగ్‌ల సందడి మొదలుకానుంది. ప్రభుత్వ జోక్యం, నిర్మాతలు, ఛాంబర్, లేబర్ కమిషనర్ మధ్యవర్తిత్వంతో చర్చలు ఫలించాయి. శుక్రవారం నుంచి షూటింగ్‌లు యధావిదిగా జరుగుతాయి. దాదాపు 18 రోజులుగా సినీ కార్మికుల వేతనాలు 30 శాతం పెంచాలంటూ డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఎన్నో చర్చలు జరిగినా పరిష్కారం మాత్రం శూన్యం. ఇప్పుడా సమస్యలన్నీ ఓ కొలిక్కి వచ్చాయి. సమ్మె ముగింపు తర్వాత కార్మిక భవనంలో ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ 'ఫెడరేషన్ నాయకులు, నిర్మాతలు అర్థం చేసుకొని ముందుకు వచ్చారు. నిర్మాతలు కూడా కార్మికులకు కావలసిన వాటి కోసం ముందుకు వచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరగా పరిష్కారం తీసుకురమ్మని కోరారు. ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి సీఎం గారికి ధన్యవాదాలు. ప్రొడ్యూసర్స్, ఫిల్మ్ ఫెడరేషన్ అర్థం చేసుకున్నదుకు కృతజ్ఞతలు. లేబర్ కమిషనర్ గంగాధర్ చర్చలు సఫలం అయ్యేలా చేశారు. హైదరాబాద్ ను ఫిల్మ్ హబ్ గా చెయ్యాలని సీఎం గారి ప్లాన్ .. ఆదిశగా ఫిల్మ్ ఇండస్ట్రీ ముందుకు వెళ్తుంది.' అని దిల్ రాజు చెప్పారు. లేబర్ కమిషనర్ గంగాధర్ మాట్లాడుతూ '30 శాతం హైక్ అనేది జరుగుతుంది. ఇరువైపులా పలు డిమాండ్స్ ఉన్నాయి. మూడు నాలుగు కండిషన్స్ మీద సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. 22.5 శాతం మొత్తంగా వేతనాల పెంపు (వేతనాల రేషియోను బట్టి మారుతుంది). కార్మికుల విషయంలో నిర్మాతలు నాలుగు షరతులు పెట్టారు. నేడు ఇరు పక్షాల మధ్య ఒప్పందం కుదిరింది. 22.5 శాతం వేతన పెంపునకు అంగీకరించారు. రూ.2 వేలలోపు వేతనాలు ఉన్న వారికి తొలి ఏడాది 15 శాతం, రెండో ఏడాది 2.5 శాతం, మూడో ఏడాది 5 శాతం, రూ.2 వేల నుంచి రూ.5 వేలు ఉన్నవారికి తొలి ఏడాది 7.5 శాతం, రెండో ఏడాది 5 శాతం, మూడో ఏడాది 5 శాతం పెంచనున్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఒక కమిటీ వేస్తున్నాం. మిగతా చిన్న చిన్న సమస్యల కోసం ఈ కమిటీ. నెల రోజుల్లో కమిటీ నివేదిక ఇస్తుంది. స్ట్రైక్ లేదు ఇక రేపటి షూటింగ్స్‌కంటిన్యూ అవుతాయి' అని తెలిపారు




# బన్నీ- అట్లీ ప్రాజెక్ట్‌పై క్రేజీ అప్డేట్ తమిళ స్టార్ క్రేజీ పాత్రలో



పాన్ ఇండియా లెవల్‌లో భారీ అంచనాలతో రూపొందుతోన్న అల్లు అర్జున్- అట్లీ కాంబినేషన్ మూవీ పై రోజుకో ఆసక్తికర సమా చారం బయటకి వస్తోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మరో క్రేజీ అప్డేట్ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. హాలీవుడ్ స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రంలో తమిళ్ నటుడు విజయ్ సేతుపతి కీలక పాత్రలో కనిపించనున్నాడు అని సమాచారం. పుష్ప 2 తరువాత అల్లు అర్జున్ కెరీర్‌లోనే అతి పెద్ద ప్రాజెక్ట్‌గా నిలవనున్న ఈ సినిమా హాలీవుడ్ సినిమాలకు పనిచేసిన సాంకేతిక నిపుణులతో రూపొందుతోంది. టైమ్ ట్రావెల్, వారియర్ కాన్సెప్ట్‌ల ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమాకు రూ. 800 కోట్ల బడ్జెట్ కేటాయించినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

# రెండు గంటల సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ మూవీ.

2018లో విడుదలై ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకున్న సినిమా ఇది. ఆకట్టుకునే కథనంతో అందరినీ ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా క్లైమాక్స్ మాత్రం అందరి అంచనాలను తలకిందులు చేసింది. ఇంతకీ ఈ సినిమా ఏంటో తెలుసా.. ? ఇది ఒక సైన్స్ ఫిక్షన్ చిత్రం అవెంజర్స్: ఇన్ఫినిటీ వార్. బాక్సాఫీస్ వద్ద అతిపెద్ద విజయాన్ని సాధించిన సినిమా. మార్వెల్ స్టూడియోస్ నిర్మించిన ఈ చిత్రానికి ఆంథోనీ, జో రస్సో దర్శకత్వం వహించారు. మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్‌లోని హీరోలను థానోస్‌ను ఎదుర్కోవడానికి ఒకచోట చేర్చింది. ప్రపంచవ్యాప్తంగా 2.05 బిలియన్లకు పైగా వసూలు చేయడం ద్వారా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకంగా కనిపించింది. 2018లో అత్యధిక వసూళ్లు చేసిన చిత్రంగా, ఆ సమయంలో అన్ని కాలాలలో నాల్గవ అత్యధిక వసూళ్లు చేసిన చిత్రంగా నిలిచింది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861